సాక్షి 24|7

సూర్యాపేట

శనివారం 6-1-2018

మూగరోదన!

- గాలిలో దీపంలా పశువైద్యం
- వేధిస్తున్న సిబ్బంది కొరత
- జిల్లాలో 84 పోస్టులు ఖాళీ
- అరకొరగా మందుల సరఫరా
- ఇబ్బందులు పడుతున్న రైతులు

-నాగారం(తుంగతుర్తి)



- వివరాలు 16లో

స్వచ్ఛత కోసం..

'స్వచ్ఛసర్వేక్షణ్' కార్యాచరణ ప్రారంభం



- జాతీయస్థాయి అవార్డు కోసం పోటీ పడుతున్న మున్సిపాలిటీలు
- మూడునెలల పాటు చేపట్టనున్న పారిశుద్ధ్య చర్యలు
- 'సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్' యంత్రాంగం కసరత్తు
- కార్యక్రమాల పర్యవేక్షణకు కొత్త యాప్ రూపకల్పన




కోదాడ పట్టణంలో చెత్త సేకరణకు సిద్ధమైన పారిశుద్ధ్య కార్మికులు

కోదాడఅర్బన్ : కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీకి జిల్లాలోని సూర్యాపేట, కోదాడ మున్సిపాలిటీలతోపాటు హుజూర్‌నగర్ నగరపంచాయతీ సిద్ధమవుతున్నాయి. ఈ నెల 4వ తేదీ నుంచి మార్చి 31వ తేదీ వరకు చేపట్టే స్వచ్ఛసర్వేక్షణ్‌లో భాగంగా ఆయా పట్టణాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు వాటి అమలుపై ప్రజల భాగస్వామ్యంపై అవగాహన కల్పిస్తారు. జాతీయస్థాయిలో అందించే స్వచ్ఛతా పురస్కారాలకు ఎంపికయ్యేందుకు ఆయా మున్సిపాలిటీల అధికా రులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని కార్యక్రమాలను రూపొందిస్తున్నారు.

అంశాల వారీగా మార్కులు..

ఈ పోటీకి సంబంధించి ఆయా పట్టణాలలో చేపట్టే పారిశుద్ధ్య కార్యక్రమాలకు అంశాల వారీగా మార్కులు కేటాయించనున్నారు. ఈ స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సంబంధించిన, కేంద్రబృందాలు

- మిగతా 2లో ▶



భువనగిరిలో బాడీబిల్డింగ్ పోటీలు

- ప్రారంభించిన సినీనటుడు సుమన్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- హాజరైన 140 మంది బాడీబిల్డర్స్

భువనగిరి పట్టణంలో శుక్రవారం రాత్రి మిస్టర్ తెలంగాణ బాడీ బిల్డింగ్ పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఈ పోటీల్లో పది ఉమ్మడి జిల్లాల నుంచి 140 మంది బిల్డర్స్ పాల్గొన్నారు.

- వివరాలు 11లో



మహాశివరాత్రికి ఏర్పాట్లు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సురేంద్రమోహన్

మేళ్లచెరువులోని శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాల సందర్భంగా నిర్వహించే మహాశివరాత్రి జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సురేంద్రమోహన్ ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

- మేళ్లచెరువు (హుజూర్‌నగర్) - 16లో

సహకార కసరత్తు

- సహకార ఎన్నికలకు సమాయత్తం
- ఎన్నికల సంస్థను ఏర్పాటు చేసిన ప్రభుత్వం
- ఈ నెల18తో ముగియనున్న పీఏసీఎస్‌ల పాలకవర్గం
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 111 పీఏసీఎస్‌లు
- గ్రామాల్లో మొదలు కానున్న సందడి

సాక్షిప్రతినిధి, నల్లగొండ : సహకార ఎన్నికలకు ప్రభుత్వం సమాయత్తమవుతోంది. ఈ ఎన్నికలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఎన్నికల సంస్థను ఏర్పాటు చేయడంతో ఉమ్మడి జిల్లాలో కూడా సహకార బరికి సై అంటున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 111 పీఏసీఎస్‌లు ఉన్నాయి. వీటి పాలకవర్గాల గడువు ఈనెల 18నతో ముగియనుంది. ఇక డీసీసీబీ పాలకవర్గం గడువు వచ్చేనెల 18తో పూర్తి కానుంది. ఉమ్మడి జిల్లాలో 111 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు (పీఏసీఎస్) ఉన్నాయి. జిల్లాల విభజనతో నల్లగొండ జిల్లాలోకి 43,

- మిగతా 2లో ▶



వైభవంగా లక్ష పుష్పార్చన

- 200మందికిపైగా మహిళలు హాజరు
- కొనసాగిన ప్రత్యేక అభిషేకాలు
- సందడిగా మారిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం




స్వామివారికి పుష్పార్చన చేస్తున్న మహిళలు, యువతులు, పూజలు నిర్వహిస్తున్న పూజారులు

భానుపురి (సూర్యాపేట) : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సూర్యాపేట జిల్లాకేంద్రంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం వైభవంగా లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో భూదేవిశ్రీదేవి సమేత శ్రీనివాసుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ లక్ష పుష్పార్చనలో పట్టణంలోని సుమారు 200 మంది మహిళలు పాల్గొని ప్రత్యేక అభిషేకాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు మహిళలతో ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయల కమిటీ చైర్‌పర్సన్ వనజ, ధర్మకర్తలు గజ్జెల రవీందర్, మాధవరావు, వెంకటేశ్వర్లు, రాంబాబు, అర్చకులు సంకర్షణాచార్యులు, శ్రీహరిచార్యులు పాల్గొన్నారు.




ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఎన్నికల హామీలు అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న పద్మ

మఠంపల్లి (హుజూర్‌నగర్) : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొప్పని పద్మ అన్నారు. శుక్రవారం మండలంలోని రఘునాథపాలెంలో జరిగిన టీమాస్ ఫోరం వర్క్‌షాప్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. అధికారంలోకి వచ్చేందుకు టీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక రకాల హామీలిచ్చి వాటిని అమలు చేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందన్నారు. సామాజిక న్యాయం కోసం అన్నివర్గాల ప్రజలను ఐక్యం చేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు టీమాస్ ఫోరం కృషి చేస్తుందన్నారు. ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి ప్రజలందరితో కలిసి ఐక్య పోరాటాలకు సమాయత్తమవుతుందన్నారు. ఈ సమావేశంలో టీ మాస్ ఫోరం సభ్యులు ఎస్‌డీ.రన్‌మియా, జక్కిరెడ్డి సైదిరెడ్డి, బాబు, నన్నెసా, సురేష్, వెంకటస్వామి, ఫాతిమా, లక్ష్మి, ధనలక్ష్మి, సిలారుద్దీన్, ఖాసింబీ, కోటయ్య, ఎస్‌కే.అమీన్, శంకరయ్య, సుభానీ, అలీబాబా, జయప్ప పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలం



ధాన్యాన్ని పరిశీలిస్తున్న నాయకులు

మఠంపల్లి (హుజూర్‌నగర్) : రైతులు సాగు చేసిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ కిసాన్ కమిటీ జిల్లా అధ్యక్షుడు మర్ల శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని చౌటపల్లిలో జరిగిన కిసాన్ కమిటీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంటలను వ్యాపారులకు విక్రయించే క్రమంలో పలువురు తూకాలలో మోసాలు చేస్తున్నారన్నారు. ఆయకట్టులో ధాన్యం కొనుగోళ్లలో ప్రతి బస్తాకు తరుగు పేరుతో మిల్లర్లు, వ్యాపారులు పాల్పడుతున్న దోపిడీని అరికట్టాలన్నారు. అనంతరం పలువురు రైతుల నివాసాలలో గల ధాన్యం నిల్వలను పరిశీలించారు. ఈ సమావేశంలో చిలకల శ్రీనివాసరెడ్డి, శాగంరెడ్డి గోపాల్‌రెడ్డి, వీరంరెడ్డి వెంకటరెడ్డి, గాయం రాంచంద్రారెడ్డి, మోదాల లింగయ్య, అయితగాని చిన శంభయ్య, కారింగుల వీరయ్య, తోట కోటయ్య పాల్గొన్నారు.

‘సహకార’ కసరత్తు

మొదటి పేజీ తరువాయి

సూర్యాపేటకు 47, యాదాద్రి భువనగిరి 21 సొసైటీలు వచ్చాయి. అన్నింటికి పాలకవర్గాలు ఉండగా, రామన్నపేట పీఏ సీఎస్ ఒక్కటి రద్దు అయింది. పీఏసీఎస్‌లల్లో సభ్యులుగా ఉన్న రైతులు ఈ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకుంటారు. గ్రామాల పీఏసీఎస్‌ల డైరెక్టర్లను రైతులు (సభ్యులు), డైరెక్టర్లు చైర్మన్లను ఎన్నుకుంటారు. పీఏసీఎస్‌లు, చేనేత, గొర్రెలు సహకార సంఘాలు అన్నీ కలిపి ఏ, బీ కేటగిరిలుగా ఉంటాయి. డీసీసీబీకి మొత్తం 20మంది డైరెక్టర్లు ఉంటే 16మంది డైరెక్టర్లను పీఏసీఎస్‌ల నుంచి, చేనేత సహకార సంఘాలనుంచి 2, గొర్రెల సహకార సంఘాలనుంచి 2 ఎన్నుకుంటారు. డీసీసీబీకి ఎన్నుకున్న డైరెక్టర్లు చైర్మన్‌ను ఎన్నుకోవడంతో సహకార ఎన్నికల కార్యక్రమం సమాప్తం అవుతుంది. ఈ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం రాష్ట్రస్థాయిలోనే సహకార శాఖ ఆధ్వర్యంలో ఎన్నికల సంస్థను ఏర్పాటు చేసింది. ఈ సంస్థ పర్యవేక్షణలో ఇక జిల్లాల్లో సహకార ఎన్నికలు జరగనున్నాయి. మార్చి లేదా ఏప్రిల్‌లో ఈ ఎన్నికల నిర్వాహణకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. 2013 జనవరిలో పీఏసీఎస్ పాలకవర్గాలు ఏర్పడగా ఈ నెల 18తో ముగియనుంది. వచ్చే నెల 18నతో డీసీసీబీ పాలకవర్గం గడువు కూడా తీరనుంది.

ఈ ఎన్నికలపై నిఘా..

రాష్ట్రస్థాయిలో సహకార ఎన్నికలకు సంస్థ ఏర్పాటు కావడంతో వీటిపై ఇక నిఘా పెరగనుంది. పీఏసీఎస్‌ల పరిధిలో డైరెక్టర్లుగా పోటీచేసే అభ్యర్థులు, జిల్లాస్థాయిలో డీసీసీబీకి పోటీ చేసే డైరెక్టర్లు పెట్టే ఖర్చు ఇక రికార్డు చేస్తారు. ఖర్చును సొసైటీలు ఈ ఎన్నికల సంఘం వద్ద డిపాజిట్ చేయాలి. డైరెక్టర్లు, చైర్మన్ల అర్హతలు, ఓటర్ల జాబితా అన్నీ జిల్లా స్థాయిలో ఉండే అధికారులతో కలిసి ఈ ఎన్నికల సంఘం పర్యవేక్షించనుంది. సంబంధిత జిల్లా అధికారులు జిల్లాలో చేపట్టబోయే ఎన్నికలకు సంబంధించి మొత్తం జాబితాను పాలకవర్గాల గడువు ముగియగానే ఈ సంస్థకు పంపనున్నారు. ఉమ్మడి జిల్లాతో ఉన్న డీసీసీబీ పాలకవర్గం వచ్చే ఎన్నికలు ఏ జిల్లాకు .. ఆ జిల్లా జరిగే అవకాశాలున్నాయి. దీనిపై ఎలాంటి స్పష్టత లేకున్నా సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో మాత్రం డీసీఓ కార్యాలయాలు ఏర్పడ్డాయి. కేంద్ర బ్యాంకుగా నల్లగొండలో ఉన్న డీసీసీబీ ఉంది. అయితే పాలక వర్గాల గడువు ముగియగానే ప్రభుత్వం దీనిపై స్పష్టత ఇవ్వనుంది.

పీఏసీఎస్‌లనుంచే నువ్వా ..నేనా..

గ్రామస్థాయిలోని పీఏసీఎస్‌లల్లో ఈ ఎన్నికల్లో డైరెక్టర్ల బరిలో ఉండే అభ్యర్థులు నువ్వా ..నేనా అన్నట్లుగా తలపడతారు. చైర్మన్ గిరికి కూడా ఇదే స్థాయిలో పోటీ ఉంటుంది. ఇక డీసీసీబీకి వచ్చేసరికి ఇందులో డైరెక్టర్ పదవితోపాటు చైర్మన్ స్థానానికి భారీగానే బరిలో ఉన్న వారు ఖర్చు పెడతారు. ఈసారి ఎన్నికల్లో అధికార టీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు పోటీపోటీగా తల పడనున్నాయి. గ్రామాల్లో ఉండే ఆయా పార్టీల రైతులనుంచి జిల్లాస్థాయి డీసీసీబీ చైర్మన్ వరకు ఈ పదవులు తమ పార్టీ అభ్యర్థులే దక్కించుకోవాలన్న వ్యూహంతో పావులు కదపనున్నాయి. గ్రామస్థాయిలో పీఏసీఎస్ చైర్మన్ గిరికి ఎంత ప్రాముఖ్యత ఉంటుందో.. జిల్లాస్థాయిలో డీసీసీబీ చైర్మన్ దక్కించుకోవడం ఇరు పార్టీలకు కీలకమే. వచ్చే ఎన్నికల్లో ఎవరు డీసీసీబీ చైర్మన్ కావాలనుకుంటున్నారో ఇప్పటినుంచే వీరు తెరవెనుక ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. నిధులు దండిగా ఉండడం, క్షేత్రస్థాయిలో పీఏసీఎస్‌లపై అజమాయిషీ ఉండనుండడంతో డీసీసీబీ చైర్మన్ పదవి దక్కించుకోవడమే ధ్యేయంగా ఆశావహులు పోటీ పడనున్నారు.

‘స్వచ్ఛత’ కోసం..

మొదటి పేజీ తరువాయి

ఆయా పట్టణాల్లో పర్యటించి కార్యక్రమాలను పరిశీలించి మార్కులు కేటాయిస్తారు. ప్రధానంగా ఆ పట్టణాన్ని బహిరంగ మలవిసర్జన రహిత పట్టణంగా ప్రకటించారా? లేదా? దాని అమలును పరిశీలించడంతో పాటు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను, పబ్లిక్ టాయ్‌లెట్లు, అక్కడి సౌకర్యాలు, వాటిని ప్రజలు ఉపయోగించే తీరును కూడా పరిశీలించనున్నారు. ఇందుకుగాను 30శాతం మార్కులను కేటాయించారు. చెత్త సేకరణ విధానాలు, వాటిని తరలించడం, పారిశుద్ధ్య కార్మికుల పనితీరుకు 30శాతం మార్కులు, సేకరించిన చెత్తను వేరు చేసి దానిని ప్రాసెస్ చేసేందుకు అనుసరించే విధానాలకు 25శాతం మార్కులు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ, కొత్త ఐడియాల రూపకల్పన, వాటి నిర్వహణకు సంబంధించి 15శాతం మార్కులు కేటాయమించనున్నారు. ఈ అంశాలకు సంబంధించి ఆయా మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో చేపట్టే కార్యక్రమాలను కేంద్ర బృందాలు పరిశీలించి మార్కులు ఇవనున్నారు. మార్కులు ఆధారంగా ర్యాంకులు కేటాయించి స్వచ్ఛతా పురస్కారాలు అందజేస్తారు.

యాప్ రూపొందించిన మున్సిపల్ శాఖ..

స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సంబంధించి రాష్ట్ర మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు స్వచ్ఛతా యాప్‌ను పట్టణాల వారీగా రూపొందించారు. ఈ యాప్‌ను పట్టణ ప్రజలు తమ ఫోన్లను డౌన్‌లోడ్ చేసుకుని దానిని వినియోగించాల్సి ఉంటుంది. పారిశుద్ధ్య సమస్య ఉన్నప్పుడు ఆ ప్రాంతానికి సంబంధించి ఫోటో తీసి యాప్‌లో అప్‌లోడ్ చేస్తే సంబంధిత అధికారులు దాని 24గంటలలోగా పరిష్కరించాల్సి ఉంటుంది. తరువాత పట్టణ ప్రజలు దీనిపై తమ స్పందనను తెలియజేయాల్సి ఉంటుంది. ఈ అంశాలకు కూడా మార్కులు ఉన్నాయి. ఈ అంశాలన్నింటినీ మున్సిపాలిటీల వారీగా మున్సిపల్ ఉన్నతాధికారులు కూడా పరిశీలించనున్నారు. ఇప్పటికే ఆయా మున్సిపాలిటీలలో అధికారులు స్వచ్ఛత యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని వినియోగించాలని మున్సిపల్ అధికారులు కోరుతున్నారు.

పోటీలో 4వేలకు పైగా పట్టణాలు..

జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీలో 4,041 పట్టణాలు పాల్గొంటున్నాయి. మన రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, కార్పొరేషన్లు కూడా ఈ పోటీలో పాల్గొంటున్నాయి. గత సంవంత్సరం నిర్వహించిన పోటీలో జిల్లా నుంచి సూర్యాపేట మున్సిపాలిటీ పాలొన్నది. 545 మున్సిపాలిటీలు పాల్గొన్న పోటీలో సూర్యాపేట మున్సిపాలిటీ 30వ ర్యాంకు సాధించింది. ఇప్పుడు ఆ ర్యాంకును మెరుగుపరుచుకునేందుకు ప్రయత్నాలు చేస్తుండగా, కోదాడ, హుజూర్‌నగర్‌లు కూడా మంచి ర్యాంకులు సాధించేందుకు ముందుకు సాగుతున్నాయి. కార్యక్రమాలపై అవగాహన పెంచుకుని తమకు సహకరించాలని వారు ప్రజలను కోరుతున్నారు.

ప్రజల భాగస్వామ్యమే ముఖ్యం



ఈ పోటీలో విజయం సాధించేందుకు ప్రధానంగా ప్రజల అవగాహన, భాగస్వామ్యమే కీలకం కానుంది. కేంద్ర బృందాలు పర్యటించే సమయంలో కార్యక్రమాల నిర్వహణపై ఎక్కువగా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నారు. ఇప్పటికే కోదాడ మున్సిపాలిటీలో చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత పటిష్టంగా అమలు చేయనున్నాం. స్వచ్ఛసర్వేక్షణ్ పోటీలో విజయం సాధించేందుకు ప్రజలంతా సహకరించాలి.

– **కందుల అమరేందర్‌రెడ్డి**, మున్సిపల్ కమిషనర్, కోదాడ

చేపట్టనున్న పనులు ఇవే..

ఈ పోటీలో మంచి ర్యాంకులు సాధించేందుకు ఆయా మున్సిపాలిటీల అధికారులు పారిశుద్ధ్య విధానాలపై దృష్టి పెట్టారు. జిల్లాలోని రెండు మున్సిపాలిటీలు, ఒక నగర పంచాయతీలను ఇప్పటికే బహిరంగ మల విసర్జన రహిత పట్టణాలుగా(ఓడీఎఫ్) ప్రకటించారు. స్వచ్ఛ భారత్ పథకం కింద నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్వహణను పరిశీలిస్తున్నారు. అదే విధంగా పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ సక్రమంగా ఉన్నదా, లేదా అనే అంశాలను ప్రతిరోజు పారిశుద్ధ్య అధికారులు, సిబ్బంది పరిశీలించి వారికి సలహాలు, సూచనలు అందజేస్తున్నారు. ఇప్పటికే ఇంటింటికీ అందించిన చెత్త బుట్టలతో తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి డంప్ యార్డ్‌లకు తరలిస్తున్నారు. ప్రధాన రహదారులు, వాణిజ్య ప్రాంతాలలో చెత్త పేరుకుపోకుండా వారికి గతంలోనే పెద్ద చెత్త బుట్టలను పంపిణీ చేశారు. అదే విధంగా రహదారులపై ప్రతి 200మీటర్లకు డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేశారు. చెత్త తరలించే వాహనాల కండిషన్‌ను మెరుగుపరిచి నిరంతరం చెత్త తరలించేందుకు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

విద్యార్థి అదృశ్యం

- ప్రధానోపాధ్యాయుడు కొట్టడంతో అదృశ్యమయ్యాడని ఆరోపణలు
- చింతగూడెం ప్రభుత్వ పాఠశాల వద్ద తల్లిదండ్రుల ఆందోళన
- పోలీసులకు ఫిర్యాదు

హాలియా (నాగార్జునసాగర్) :

మండలంలోని చింతగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి పిల్లి భరత్ అదృశ్యమాయ్యాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోమయ్య కొట్టడంతోనే తమ కుమారుడు అదృశ్యమయ్యాడని విద్యార్థి తల్లిదండ్రులు శుక్రవారం పాఠశాల వద్ద ఆందోళనకు దిగారు. పాఠశాలలో ఉపాధ్యాయుల తీరుతోనే విద్యార్థులకు రక్షణ లేకుండా పోయిందని విద్యార్థి తల్లిదండ్రులు బంధువులు వాపోయారు. పాఠశాలకు చెందిన భరత్ గురువారం సాయంత్రం పాఠశాల వదిలి వెళ్లిన అనంతరం ఇంటికి రాలేదని విషయం తెలుసుకోగా ప్రధానోపాధ్యాయుడు సోమయ్య తమ కుమారుడిని కొట్టిన దెబ్బలకు భయపడి పరారయ్యాడని విద్యార్థి తండ్రి పిల్లి వెంకటేశ్వర్లు ఆరోపించారు. శుక్రవారం పాఠశాల వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో పోలీసులు వచ్చి ఆందోళన కారులకు నచ్చజెప్పి వెళ్లారు. ఇదిలా ఉండగా పాఠశాలలో విద్యార్థి భరత్ తోటి విద్యార్థుల వద్ద క్రమశిక్షణతో మెలగడంలో విఫలమయ్యాడని తోటి విద్యార్థులను భయపెడుతూ ఉండడంతో మందలించడం జరిగిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. చింతగూడెం పాఠశాలలో పలుమార్లు ఉపాధ్యాయుల మధ్య ఘర్షణలు తలెత్తుతుండడంతో పాఠశాల వాతావరణం చెప్పుకోవడానికి వీలులేకుండా పోయిందని తల్లిదండ్రులు ఆరోపించారు. ఉపాధ్యాయుల మధ్య సఖ్యత కొరవడిందని తద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ లోపించడానికి కారణమయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు గ్రూపులుగా విడిపోయి పాఠశాల వాతావరణం చెడగొడుతున్నారని నిలదీశారు. వెంటనే సదరు ఉపాధ్యాయలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయమై పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని మీడియా ముందు వాపోయారు.


చింతగూడెం ఉన్నత పాఠశాల


పాఠశాల వద్ద గుమిగూడిన విద్యార్థుల తల్లిదండ్రులు

నాకొడుకు పారిపోయాడు



చింతగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొట్టడంతోనే నా కొడుకు పారిపోయాడు. ఎక్కడ వెతికినా కనిపించలేదు. అందరికీ ఫోన్లు చేసినా ఫలితం లేదు. పాఠశాలలో ఉపాధ్యాయులు గ్రూపులుగా విడిపోయి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. నాకొడుకు ఆచూకీ కోసం పోలీసులకు ఫిర్యాదు చేశాను.

–విద్యార్థి తండ్రి పిల్లి వెంకటేశ్వర్లు

విద్యార్థిని కొట్టలేదు.. బెదిరించాను



పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పిల్లి భరత్ క్రమశిక్షణ లోపించడంతో బెదిరించడం జరిగింది. కాని కొట్టలేదు. తల్లిదండ్రులు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదు. పాఠశాలలో ఉపాధ్యాయులు నామాట వినడం లేదు. క్లాసులకు వెళ్లమంటే వెళ్లకుండా తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. పలుమార్లు చెప్పినా మారడం లేదు.

– సోమయ్య పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం

పాఠశాల పరిస్థితిపై సమీక్షిస్తాం

చింతగూడెం పాఠశాల సమస్యలకు నిలయంగా మారింది. గతంలో ఉపాధ్యాయుల మధ్య సఖ్యత కొరవడడంతో తగు చర్యలు చేపట్టి పాఠశాల విద్యార్థులపై పడకుండా చూసాం. పాఠశాల పరిస్థితిపై ప్రధానోపాధ్యాయుడు తమకు రాతపూర్వకంగా ఎటువంటి ఫిర్యాదు చేయలేదు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటాం.

– తరి రాము ఎంఈఓ

కారుబోల్తా.. ఇద్దరి దుర్మరణం



బీబీనగర్ (బీబీనగర్): కారు అదుపు తప్పి బోల్తా కొట్టిన ఘటనలో ఇద్దరు మృతిచెందగా, మరొకరికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ సురేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌లోని ఈసీఐఎల్‌కు చెందిన స్నేహితులు మూతలకంటి రఘువీర్(35), దీనేరు సందీప్(25), మొర్తా అనురాగ్ కలిసి అనురాగ్ కారులో పని నిమిత్తం యాదగిరిగుట్టకు అర్ధరాత్రి దాటాక ఈసీఐఎల్ నుంచి బయలుదేరారు. కారును అనురాగ్ అతివేగంగా నడుపుతూ వస్తుండడంతో బీబీనగర్ సమీపంలోకి రాగానే యాక్సిస్ బ్యాంక్ ఎదురుగా డ్రైవింగ్ నిర్లక్ష్యం కారణంగా కారు అదుపు తప్పి డివైడర్‌కు తగలడంతో ఒక్కసారిగా రోడ్డుపై ఎగిరి పడింది. ఈసంఘటనలో తీవ్ర గాయాలపాలైన ముగ్గురిని 108లో భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించగా వారి పరిస్థితి విషమంగా ఉండడంతో తిరిగి హైదరాబాద్‌కు తీసుకెళ్తుండగా రఘువీర్ మృతిచెందాడు. అనురాగ్‌ను కిమ్స్, సందీప్‌ను గాంధీ ఆస్పత్రులకు తీసుకెళ్లారు చికిత్స పొందుతూ సందీప్ మృతిచెందాడు. మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడి మృతి

కొండమల్లేపల్లి(దేవరకొండ): రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు మృతిచెందాడు. ఎస్ఐ శంకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నాంపల్లి మండలం ముష్టిపల్లికి చెందిన జినుకల ఇద్దయ్య తన టీవీఎస్ వాహనంపై గుమ్మడవెల్లి గ్రామం వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో టీవీఎస్‌ను ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలపాలైన ఇద్దయ్యను చికిత్స నిమిత్తం దేవరకొండకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చికిత్స పొందుతున్న రైతు..

మిర్యాలగూడ రూరల్: ప్రమాదవశాత్తు కింద పడడంతో గాయపడిన రైతు మృతిచెందాడు. వివరాలు.. రూరల్ ఎస్సై కుటం శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం మండలం పరిధిలోని జప్తివీరప్పగూడెం గ్రామ పంచాయతీ శివారు జటావత్‌తండాకు చెందిన జటావత్ వాచ్యానాయక్(45)రెండు రోజుల క్రితం పొలం దుక్కికి నీరు పెట్టేందుకు వెళ్లాడు. పొలంలో వరంపై పడి పోవడంతో కడుపులో గాయమైంది. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా మారడంతో అక్కడి నుంచి హైదరాబాద్‌కు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వేర్వేరు చోట్ల ఇద్దరి ఆత్మహత్య

వలిగొండ (భువనగిరి) : వేర్వేరు చోట్ల ఇద్దరు బలవ్మరణానికి పాల్పడ్డారు. మండలంలోని ఆమా గ్రామాల్లో చోటు చేసుకున్న ఈ ఘటనల వివరాలు.. చిత్తాపురం గ్రామానికి చెందిన యాస జ్యోతి (20) ఇంట్లో క్రిమిసంహారక మందు తాగింది. గమనించిన సోదరి 108కు సమాచారం ఇవ్వడంతో ఆమెను భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

ఉరేసుకుని యువకుడు..

మండలకేంద్రానికి చెందిన పోలేపాక రమేష్ (27) మానసిక వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలోనే ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి సోదరుడు శేఖర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ భద్యానాయక్ కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్‌కు రామన్నపేట వైద్యశాలకు తరలించారు.

డేరా సాధాలో చెలరేగిన మంటలు



చిట్యాల (నకిరేకల్) : చిట్యాల మండలం వెలి మినేడు గ్రామ శివారులోని డేరా స్వచ్ఛ సాధా(డేరాబాబా ఆశ్రమం)లోని గడ్డి మొక్కలకు, చెట్లకు శుక్రవారం ప్రమాదవశాత్తు నిప్పంటుకుని మంటలు లే చాయి. దీంతో గుర్తించిన స్థానికులు ఫైర్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో ఫైర్ సిబ్బంది సకాలంలో వచ్చి మం టలను నీటితో ఆర్పివేసి అదుపు చేశారు. కాగ గుర్తు తెలియని వ్యక్తి స్వచ్ఛ డేరా సాధాలోకి నిప్పు వేయడంతోనే ఆశ్రమంలోని గడ్డి మొక్కలకు అంటుకుని పెద్ద ఎత్తున మంటలు లేచినట్లు స్థానికులు తెలిపారు. కాగా మంటలు లేచిన ప్రాంతంలో ఎలాంటి విలువైన వస్తువులు లేకపోవటంతో ఆస్తినష్టం జరుగలేదు.

పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాదారుల అరెస్ట్



దామరచర్ల (మిర్యాలగూడ) : పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు వాడపల్లి ఎస్ఐ రామన్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం వాడపల్లి పోలీసు స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత నెల 25న 42 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని నేరేడుచర్ల నుంచి గుంటూరు జిల్లా దాచేపల్లికి తరలిస్తున్న అక్రమదారులు మందపాటి నర్సింహారావు, బొమ్మిరెడ్డి పవన్‌కళ్యాణ్, కొమ్ముశివకుమార్ తోపాటుగా మరో కేసులో నిందితుడైన అరిబండి కిరణ్ కుమార్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. పీడీఎస్ బియ్యం అమ్మినా, అక్రమ రవాణా చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది సంతోష్‌రెడ్డి, కాశయ్య, గోపి,అజీమ్,కిషన్ పాల్గొన్నారు.

గోడకూల్చిన ముగ్గురికి జరిమానా

నల్లగొండ లీగల్ : ఇంటిగోడ కూల్చిన ముగ్గురికి జరిమానా విధిస్తూ మొబైల్ కోర్టు న్యాయమూర్తి ఎస్.రోజారాణి శుక్రవారం తీర్పుచెప్పారు. వివరాలు.. మునుగోడు మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన కోనేటి రాములు, కోనేటి భిక్షమయ్య, కోనేటి నర్సింహ్మ కలిసి 2013 ఫిబ్రవరి 24 న సుంకరి ఈశ్వరయ్య పాత ఇంటిని డోజర్‌తో కూల్చారు. ఈశ్వరయ్య పోలీసులకు ఫిర్యా దు చేయగా అప్పటి ఎస్సై కె.కొండల్‌రెడ్డి కేసు నమోదు నిందితులను కోర్టులో హాజరుపరిచారు. నిందితులపై నేరం రుజువు కావడంతో జరిమానా విధించారు. లేని పక్షంలో 3 నెలలు జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో వెల్లడించారు.

నయీమ్ అనుచరులమంటూ బెదిరింపులు

- రూ. 2 కోట్లు ఇవ్వాలని డిమాండ్
- పోలీసులను ఆశ్రయించిన బాధితుడు
- ఏడుగురు నిందితుల అరెస్టు.. రిమాండ్


కేసు వివరాలు తెలుపుతున్న డీఎస్పీ పి.శ్రీనివాస్

మాడుగులపల్లి (మిర్యాలగూడ) : నయీమ్ అనుచరులమంటూ బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ శ్రీనివాస్ నిందితుల వివరాలు వెల్లడించారు. మండల కేంద్రానికి చెందిన తూనం రవి కొంత కాలంగా హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నాడు. రియల్‌ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తూ ఆర్థికంగా స్థిరపడ్డాడు. అయితే అదే గ్రామానికి చెందిన కట్టా ప్రమోద అలియాస్ బుజ్జి బెల్ట్ షాపు నిర్వహిస్తోంది. ఈమెతో చేతులు కలిపిన అదే గ్రామానికి చెందిన సూదిరెడ్డి కోటిరెడ్డి, పందిరి నాగయ్య, పందిరి సైదులు, తిప్పర్తి మండలంలోని సోమువారిగూడేనికి చెందిన నకిరేకంటి రాజు, చింత సుధాకర్, నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన జిల్లా వెంకన్నలు ఓ ముఠాగా ఏర్పడ్డారు. డబ్బులు సంపాదించాలనే ఆలోచనలో పథకం ప్రకా రం రవిని బెదిరించి రూ.కోట్లు సంపాదించాలని అనుకున్నారు. గత నెల రోజుల క్రితం ఫోన్‌చేసి ''మేము నయీమ్ అనుచరులమని రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఇటీవల బాగా సంపాదిం చావ్.. నీ గురించి మాకు అంతా తెలుసు.. నీ నుంచి మేము రూ.2కోట్లు ఆశిస్తున్నాం. వెంటనే డబ్బును అరెంజ్‌చేసి ఇవ్వ లేకుంటే నీ అంతు చూస్తామని బెదిరించారు. తిరిగి వారం తర్వాత ఫోన్ చేసి మేము అంటే నీకు లెక్కలేదురా..నిన్ను, నీ కుటుంబాన్ని చంపేస్తామని బెదిరించారు. దీంతో రవి పోలీసులను ఆశ్రయించాడు.

ఫోన్ నంబర్ ఆధారంగా..

బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు కేసు దర్యాప్తును ముమ్మరం చేశారు. బాధితుడికి వచ్చిన ఫోన్‌కాల్ ఆధారంగా దర్యాప్తు సాగించగా సూదిరెడ్డి కోటిరెడ్డి పర్యవేక్షణలోనే బెదిరింపులకు పాల్పడ్డారని తేలింది. నిందితులందరినీ అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించారు.

బెదిరింపులకు పాల్పడితే సమాచారం ఇవ్వాలి

గుర్తుతెలియని వ్యక్తులు బెదిరింపులకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ పి.శ్రీనివాస్ సూచించారు. అనంతరం కేసును ఛేదించిన రూరల్ సీఐ రవీందర్, హాలియా సీఐ ధనుంజయగౌడ్, మాడుగులపల్లి ఎస్ఐ సురేష్‌గౌడ్, ఐడీ పార్టీ సిబ్బంది రమణారెడ్డి, రబ్బాని, రాంబాబు, సైదులు ఇతర సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో పంజాబ్ నుంచి పశ్చిమబెంగాల్ మధ్య ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుని ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షం కురుస్తుంది. కేరళలో చెదురుమదురు వాన పడే అవకాశం ఉంది. రాజస్తాన్, మధ్యప్రదేశ్‌లలో చల్లని ఈదురు గాలు వీసే అవకాశం ఉంది.

నల్లగొండ వాతావరణం

గరిష్టం కనిష్టం
29.0°/16.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.1	07.2
కోల్‌కతా	22.3	11.1
బెంగళూరు	27.2	15.5
ముంబై	29.6	16.8
చెన్నై	29.5	20.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	31.3/20.1	తిరుపతి	29.9/14.2
కర్నూలు	31.2/18.1	విజయవాడ	29.7/17.0
మహబూబ్‌నగర్	31.2/16.6	ఏలూరు	29.6/19.0
కడప	31.1/15.5	రాజమండ్రి	29.6/19.0
ఖమ్మం	31.0/10.4	తాడేపల్లిగూడెం	29.6/19.0
ఆదిలాబాద్	31.0/06.0	నల్లగొండ	29.6/15.2
అనంతపురం	30.7/16.2	కరీంనగర్	29.6/10.7
నెల్లూరు	30.6/20.8	హైదరాబాద్	29.4/13.3
నిజామాబాద్	30.5/15.5	రంగారెడ్డి	29.4/13.3
మెదక్	30.5/11.0	కాకినాడ	29.0/18.4
వరంగల్	30.2/14.0	విశాఖపట్నం	28.2/19.2
గుంటూరు	30.0/16.2	శ్రీకాకుళం	27.7/15.5
చిత్తూరు	29.9/14.2	విజయనగరం	27.7/15.5

బుల్లితెర


W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	గుడ్ మార్నింగ్
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.00	న్యూస్ ఫీచర్
ఉ.08.30	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30	న్యూస్ ఫీచర్
ఉ.11.30	పొలిటికల్ కారిడార్
మ.12.00	మూవీ మ్యాటర్స్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
సా.06.00	రీజనల్ న్యూస్
రా.08.00	సాక్షి న్యూస్
రా.08.30	బతుకు చిత్రం
రా.09.00	న్యూస్ 360
రా.09.30	జ్యూక్ బాక్స్
రా.10.30	మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సిరి సిరి మువ్వ
ఉ.09.30 సీతాకోకచిలుక
మ.12.00 రణధీర
సా.06.00 పెళ్లాంతో పనేంటి
రా.09.00 అదృష్టం




మూవీస్ నౌ
ఉ.10.20 శాన్ ఆండ్రియాస్
మ.12.35 క్యాసినో రాయల్
మ.03.30 ద యాక్సిడెంటల్ స్పై
సా.05.15 ఎపిక్ మూవీ
రా.09.00 జర్నీ 2



హెచ్‌బీవో
ఉ.07.28 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.10.41 కొల్లాటరల్ బ్యూటీ
మ.12.27 ద డార్క్ నైట్ రైజెస్
సా.05.16 పుస్ ఇన్ బూట్స్
రా.09.00 ద కంజ్యూరింగ్



స్టార్ మూవీస్
ఉ.06.08 హోటల్ ట్రాన్సిల్వేనియా
ఉ.07.55 బేబీస్ డే ఔట్
మ.01.52 డాక్టర్ స్ట్రేంజ్
సా.04.11 చైనీస్ జోడియాక్
రా.09.00 థోర్ 2: ద డార్క్ వరల్డ్



మా మూవీస్
ఉ.09.30 దడ
మ.12.00 సాహసం
మ.03.00 రక్షణ
సా.06.00 మన్మథుడు
రా.09.00 ఊకొడతారా ఉలిక్కిపడతారా



జీ సినిమా
ఉ.04.45 బాంబే టు బ్యాంకాక్
ఉ.08.14 శివలింగ
ఉ.11.08 తారే జమీన్ పర్
మ.02.28 బాఘీ
రా.11.44 ఖేల్ పవర్ కా

తిరుమల సమాచారం

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు
సహస్ర దీపాలంకరణ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు



యాదాద్రి సమాచారం

- ఉదయం 3 గంటల నుంచి ఆలయం తెరుస్తారు.
- ఉదయం 3 గంటల నుంచి 3 : 30 గంటల వరకు స్వామి అమ్మవార్లకు సుప్రభాతం.
- ఉదయం 3 : 30 గంటల నుంచి 4 : 00 గంటల వరకు బాలబోగం.
- ఉదయం 4 : 00 గంటల నుంచి 5 : 00 గంటల వరకు స్వామి అమ్మవార్లకు అభిషేకం.
- ఉదయం 5 : 00 గంటల నుంచి 6 : 15 గంటల వరకు సహస్రనామార్చన, ఆరాధన.
- ఉదయం 6 :15 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు ప్రారంభం.
- మధ్యాహ్నం 12 : 00గంటల నుంచి 12:30గంటల వరకు స్వామి అమ్మవార్లకు నివేదన.
- మధ్యాహ్నం 12 : 30 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ధర్మ , ఉభయ దర్శనాలు ప్రారంభం.
- రాత్రి 7 : 00 గంటల నుంచి రాత్రి 8 :15 గంటల వరకు ఆరాధన, సహస్రనామార్చనలు.
- రాత్రి 8 :15 గంటల నుంచి 9గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు,
- రాత్రి 9గంటల నుంచి 9:30 గంటల వరకు పవళింపు సేవ, దర్శనాలు నిలిపివేత.
- రాత్రి 9:30 గంటల నుంచి 10గంటల వరకు ద్వార భంధనం, ఆలయం మూసివేత.
- **విశేషాలు :** ఉదయం 8 : 30 గంటల నుంచి 10గంటల వరకు సుదర్శన హోమం, 10గంటల నుంచి 12గంటల వరకు స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణం.



చెట్టుకు చెద - రైతుకు వ్యధ

చెదలు ఆశించని పంటలు ఉండవు. వాటితో ఇబ్బంది పడని రైతులు ఉండరు. దాదాపు అన్ని రకాల పంటను చెదలు ఆశిస్తుంది. ఉద్యానవన పంటల్లో దీని ఉధృతి ఎక్కువ. సకాలంలో నివారించకుంటే వాటి వల్ల కలిగే నష్టం అపారమైంది. ముందస్తు జాగ్రత్తలు వాటి నివారణపై మిర్యాలగూడ మండల ఉద్యానవన అధికారి సుందరి సురేష్ అందిస్తున్న సలహాలు ఆయన మాటల్లో..



- చెదలుతో ఉద్యానవన పంటకు అధిక నష్టం
- ముందస్తు చర్యలతో నివారణ
- ఎర్రనేలల్లో సమస్య తీవ్రం





చెదలు పట్టిన టేకు తోట, సుందరి సురేష్ , ఉద్యానవన అధికారి, మిర్యాలగూడ

మిర్యాలగూడ రూరల్ :

చెద పురుగు ఎక్కువగా చెక్కలను ఆశిస్తుంది. దీని వల్ల నాణ్యమైన చెక్క వస్తువులు స్వల్పకాలంలో పాడవుతాయి. ఈ చెదలు ఎర్ర నేలల్లో ఎక్కువగా కనిపిస్తుంది. చెదలు పురుగుల్లో రాజు, రాణి, పనిచేసే సైనిక పురుగు వంటి రకాలు ఉంటాయి. రాజు, రాణి పురుగు కలిపి రాణి పురుగు ప్రత్యుత్పత్తికి సాయపడతాయి. ఈ దశలో పురుగు ఆకారం పెరిగి నేల లోతుల్లో, చెక్కపొరల్లో గుడ్లు పెట్టడం ప్రారంభిస్తుంది. ఒక్కో దశకు 50 నుంచి 75 వేల గుడ్లు పెట్టే శక్తి రాణి పురుగుకు ఉంటుంది. ఈ విధంగా ఏడేళ్లపాటు రాణిపురుగు గుడ్లు పెడుతుంది. గుడ్ల నుంచి బయటకు వచ్చిన పిల్ల పురుగు ఏడాది కాలంలో బాగా క్రియాశీలంగా మారుతుంది. సైనిక పురుగులు పెద్దవిగా ఉంటాయి. చెదలు ఆశించిన తరువాత ఓ పట్టాన వదలదు. నీటి వసతి తక్కువగల ఓ మాదిరి తేలిక పాటి నేలల్లో చెదలు ఎక్కువగా ఉంటుంది.

చెదలుతో నష్టం..

చెదలు ఆశించని పంటలు ఉండవు. ఉద్యాన వన పంటలంటే చెప్పనవసరం లేదు. మామిడి మొక్కలు నాటిన నాటి నుంచి జీవిత కాలం చెదలు వేధిస్తుంది. చెదలు మొక్కలను ఆశించి వాటి కాండాన్ని లక్ష్యంగా చేసుకుంటాయి. మొదట కాండాన్ని తొలచడం ప్రారంభిస్తుంది. ఆపై కాండంలో ఉన్న ఖాళీ ప్రదేశానికి మట్టి చేర్చుతుంది. దీని వల్ల కొద్ది రోజుల్లోనే మొక్క చనిపోతుంది.

చెదలు నివారణ చర్యలు..

- గుడ్ల పెట్టిన రాణి పురుగులను పుట్ట నుంచి వెలికితీసి చంపేయాలి. పొలంలో పుట్టలు కనిపిస్తే వెంటనే నాశనం చేయాలి.
- పుట్టలకు రంధ్రాలు చేసి 10 లీటర్ల నీటిలో 10 మిల్లీలీటర్ల క్లోరోఫైరీపాస్ కలిపిన ద్రావణాన్ని ఆ రంధ్రాల్లో పోయాలి.
- చెదలు ఎక్కువగా ఉంటే పంటలు వేసే ముందు చివరి దుక్కిలో 10 కిలోల లిండేస్ లేదా పాలిడాన్ పొలంలో చల్లు కోవాలి.
- మామిడి, చీనా, బత్తాయి, జామ, సపోట పండ్ల చెట్లను ఆశించే చెదలను గోనె సంచులతో తొలగించి, ఆపై చెట్ల కాండంపై నాలుగు మిల్లీలీటర్ల క్లోరోఫైరీపాస్ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

ఇలా కూడా చేయొచ్చు..

గాలిలో తేమశాతం అధికంగా ఉన్నా, వర్షం పడి ఆగిన కొద్ది రోజులకు చెదలు విజృంభిస్తుంది. పొడిగా ఉన్న చోట ఈ వ్యాప్తి అధికంగా ఉంటుంది. ఎండుగడ్డి, రాలిన ఆకులును మంటితో కప్పిఉంచాలి. పొలంలో ఎండిన వస్తువులను, కాగితాలను, కొయ్యలను ఉంచకూడదు. గట్లపై, పొలం చుట్టూ ఉన్న ప్రాంతంలో 4 మిల్లీలీటర్ల క్లోరోఫైరీపాస్‌ను లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

స్టేకింగ్ కర్రలనూ వదలవు..

మామిడి, టమోట, బీన్స్ పందిరి తీగ పంటలకు ఊతంగా వేసే స్టేకింగ్ కర్రలకు కూడా చెదలు విపరీతంగా వస్తుంది. స్వల్పకాలిక పంటలైన కాయగూరల్లో వీటి ఉధృతి ఎక్కువ. చెదలు వల్లే స్టేకింగ్ కర్రల పటిష్టత తగ్గిపోతుంది. స్టేకింగ్ కర్రలు నాటేటప్పుడు వాటిని తారులో ముంచి ఆరిన తరువాత నాటు కోవాలి. 3 మిల్లీ లీటర్ల క్లోరీఫైరీఫాస్ లీటరు నీటిలో కలిపి అందులో ముంచి నాటుకోవాలి. మామిడి మొక్కలను చెదలు ఆశించకుండా నాటేటప్పుడు 100 గ్రాముల లిండేన్ లేదా పాలిడాల్ మట్టిలో కలిపి ఆపై మొక్కలు నాటాలి.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	150	172

భవిష్యం



మేషం: ముఖ్య నిర్ణయాలలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. అనుకోని ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దైవ దర్శనాలు చేసుకుంటారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

వృషభం: పనుల్లో స్వల్ప అవరోధాలు. ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆరోగ్య భంగం. రుణాలు చేయాల్సి వస్తుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.

మిథునం: బాకీలు వసూలు అవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. పరిచయాలు పెరుగుతాయి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: కుటుంబ సమస్యలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: అప్రయత్న కార్యసిద్ధి. పోటీపరీక్షల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితులు.

కన్య: కొత్త రుణాలు చేస్తారు. దూర ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. ఆరోగ్య భంగం. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

తుల: ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సంఘంలో గౌరవం. కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. వృత్తి, వ్యాపారాలు సజావుగా కొనసాగుతాయి.

వృశ్చికం: నూతన ఉద్యోగ యోగం. ముఖ్య నిర్ణయాలు. మీ ఆశయాలు నెరవేరతాయి. స్థిరాస్తి లాభం. వ్యాపారులకు ఊహించని లాభాలు. ఉద్యోగులకు ప్రమోషన్లు.

ధనుస్సు: శ్రమకు ఫలితం కనిపించదు. ఉద్యోగ యత్నాలు నిరాశ కలిగిస్తాయి. ముఖ్యమైన పనులు ముందుకు సాగవు. వ్యాపార, ఉద్యోగాలు నిరుత్సాహపరుస్తాయి.

మకరం: బంధువుల నుంచి సమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. వ్యాపారాలలో గందరగోళం. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

కుంభం: కొత్త మిత్రులు పరిచయం అవుతారు. శుభవార్తలు అందుతాయి. వ్యవహారాలలో అనుకూలత. సంఘంలో గౌరవం పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు అధిగమిస్తారు.

మీనం: విద్యార్థులు శుభవార్తలు అందుకునే అవకాశం ఉంది. వ్యవహార విజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. దైవ దర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

హలో సాక్షి..

సూర్యాపేటటౌన్ 9010203756
సూర్యాపేట రూరల్ 9703717761
సూర్యాపేట అర్బన్ 9848469626
భానుపురి 9010934426
తాళ్లగడ్డ 9912859928
పెన్‌పహాడ్ 9553529336
ఆత్మకూర్.ఎస్ 9347698456
దురాజ్‌పల్లి 9951048986
చివ్వెంల 9705346255



సూర్యాపేట : పట్టణంలోని చంద్రన్నకుంటలో మురుగుకాలువల్లో పూడికలు తీయడం లేదు. దీంతో దుర్వాసన వస్తోంది. పూడికలు తీయాలని చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదు.

ఫొటో పంపినవారు : షేక్ బషీర్, చంద్రన్నకుంట

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 99128 59928

వీధుల్లో ప్రయాణించేదెలా?

- పట్టణంలో రోడ్లపైనే ఇసుక, కంకర దిబ్బలు
- ప్రమాదాలబారిన పడుతున్న ప్రజలు
- పట్టింపులేని టౌన్‌ప్లానింగ్ అధికారులు

తాళ్లగడ : ప్రభుత్వ ఉద్యోగి సమయం పాటించాలని ఆతురత.. పిల్లలను పాఠశాలలో దించాలనే తొందర.. రోడ్లపై కుప్పలుగా పోసిన ఇసుక కంకర.. ఇవన్నీ కలిపి ఒకరికి గాయాలయ్యేలా చేసింది. పట్టణంలోని 7వ వార్డు శ్రీరాంనగర్‌లో నివాసముంటున్న ఓ ప్రభుత్వ మహిళా ఉపాధ్యాయురాలు పిల్లలను సకాలంలో పాఠశాలలో దించాలన్న ఆతురతతో వెళ్తుండగా రోడ్డుపై పోసిన ఇసుకలో ద్విచక్ర వాహనం పైనుంచి జారి కిందపడిపోయింది. దీంతో వారికి గాయాలయ్యాయి. ఇలాంటి సంఘటనలు సూర్యాపేట పట్టణంలో ప్రతిరోజూ జరుగుతూనే ఉన్నాయి.

నిబంధనలు పట్టించుకునే వారేరీ?

జిల్లా కేంద్రంలో వీధివీధినా ఎక్కడా చూసినా కంకర, ఇసుక కుప్పలు, కూల్చిన ఇంటి మట్టి దిబ్బలు దర్శనమిస్తున్నాయి. ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు తెచ్చుకున్న ఇసుక,కంకర వంటి వాటిని రోడ్లపై పోయకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ పట్టించుకునే నాథుడే కన్పించడంలేదు. విచ్చలవిడిగా రోడ్లపైనే కుప్పలు పోస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. చర్య తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంతో నిర్మాణదారులు నిబంధనలు పాటించడంలేదు.



చర్చికాంపౌండ్ వీధిలో రోడ్డుపైనే ఉంచిన ఇటుకలు



శ్రీరాంనగర్‌లో ..

ప్రమాదాలబారిన పడుతున్న ప్రజలు

రాత్రి సమయంలో కుప్పలు కన్పించకపోవడంతో ప్రజలు వాటిల్లో పడి గాయాలబారిన పడుతున్నారు. పట్టణంలోని శ్రీరాంనగర్, విద్యానగర్, కృష్ణాకాలనీ, తాళ్లగడ్డ, జమ్మిగడ్డ, భగత్‌సింగ్‌నగర్, శ్రీనగర్, చర్చికాంపౌండ్, గోపాలపురం, మామిళ్లగడ్డ, కస్తూరిబజార్, గిరినగర్ కాలనీలతో పాటు అన్ని కాలనీల్లో ఇదే తంతు కొనసాగుతోంది.

పట్టింపులేని టౌన్‌ప్లానింగ్ అధికారులు

అనుమతులు ఇచ్చేప్పుడు పూర్తి వివరాలను సేకరించి ప్రజలకు ఆటంకం కలగకుండా భవన నిర్మాణం చేపట్టాలని నిర్దేశించాల్సిన టౌన్‌ప్లానింగ్ శాఖ పట్టించుకోకపోవడంతోనే ఈ తతంగం జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా టౌన్‌ప్లానింగ్ అధికారులు స్పందించి రోడ్లపై ఉన్న ఇసుక, కంకర నిల్వలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

న్యూస్ బాక్స్

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత



గ్రీన్‌డేలో పాల్గొన్న క్లస్టర్ ఏపీడీ రాజు, సిబ్బంది

సూర్యాపేటరూరల్ : మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని క్లస్టర్ ఏపీడీ రాజు అన్నారు. శుక్రవారం గ్రీన్‌డేలో భాగంగా సూర్యాపేట మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మొక్కల సంరక్షణ చర్యల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా కుసుమవారిగూడెంలో నిర్వహించిన గ్రీన్‌డేలో సూర్యాపేట ఎంపీడీఓ నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ శోభారాణీ, సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ రాము, సిబ్బంది శ్రీను, నాగరాజు, కౌసర్ ఉన్నారు.

అక్రమ కేసులను ఎత్తివేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న స్టాలిన్‌యాదవ్

భానుపురి(సూర్యాపేట) : సామాజిక మాధ్యమాల్లో మంత్రి జగదీశ్‌రెడ్డిపై పోస్టులు చేసిన విద్యార్థి నాయకుడు దయాయాదవ్‌పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని యాదవ్ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు కడారి స్టాలిన్‌యాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిపై నిర్బంధాన్ని కొనసాగించడం సరికాదన్నారు. ఆయన వెంట నాగరాజు, యాదగిరి, స్వామి, శ్రీను, మహేష్, గంగరాజు, రమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలన అందిస్తున్నాం



సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక

సూర్యాపేట : సూర్యాపేట మున్సిపాలిటీ అవినీతిరహిత పాలన అందిస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక అన్నారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్యాలయంలో పౌరసేవా కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పన్నులు రివిజన్ పిటీషన్లను మరో రెండు రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. టౌన్‌ప్లానింగ్‌లో డీపీఎంఎస్ సిస్టం ద్వారా నూతన భవనాలకు అనుమతులు ఇస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛసర్వేక్షణ్ 2018 టోల్‌ఫ్రీ నెంబర్ 1969కు ప్రజలు మిస్డ్‌కాల్‌చేసి స్వచ్ఛతపై ప్రభుత్వానికి సమాచారం అందించాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.శంకర్, టీపీఓ వసుంధర, ఆర్వో పొన్నాల విజయేందర్‌రెడ్డి, సిబ్బంది రమేష్‌నాయక్, గౌసుద్దీన్, ప్రసాద్ తదితరులున్నారు.

స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

సూర్యాపేటటౌన్ : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయిబంర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ డివిజన్ అధ్యక్షుడు ఆకారపు నిరంజన్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో పేదవిద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జటంగి మహేష్, శ్రీకాంత్, సైదులసాయి, రఘు, రవి, సతీష్, మౌనిక, మానస తదితరులున్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : మందకృష్ణ అరెస్టును నిరసిస్తూ శుక్రవారం స్థానిక కొత్త బస్టాండ్ సెంటర్‌లో సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ వెంటనే మందకృష్ణను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి గంట నాగయ్య, నాయకులు బొడ్డు శంకర్, మధు, కారింగుల వెంకన్న, పరమేష్, సయ్యద్, సైదుల, కిరణ్, లింగయ్య, తదితరులున్నారు.

'తిరుపతిరావు కమిటీని రద్దు చేయాలి'

సూర్యాపేటటౌన్ : ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల ఏకీకృత విధానంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన తిరుపతిరావు కమిటీని వెంటనే రద్దు చేయాలని టీఎస్‌యు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గుండగోని శేషగౌడ్ డిమాండ్ శుక్రవారం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు తగ్గించాలని కోరితే పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల పెంచుకోవచ్చన్ని కమిటీ వారు నివేదిక ఇవ్వడం విడ్డూరమన్నారు. ఆయన వెంట ఉస్సేన్, యశ్వంత్, భరత్ తదితరులున్నారు.

లోకల్ వాయిస్

కొండముచ్చుల బారినుంచి కాపాడాలి



ఆత్మకూర్(ఎస్) : పాతర్లపహడ్ గ్రామంలో కొండముచ్చుల గుంపు సంచరిస్తోంది. మనుషులపై దాడిచేస్తున్నాయి. అధికారులు స్పందించి కొండముచ్చుల బారినుంచి ప్రజలను కాపాడాలి.

- కట్ల నాగమణి

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

ఆలయంలో విశేష పూజలు

యాదగిరికొండ (ఆలేరు) : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి కుంకుమార్చన, స్వామి అమ్మ వార్లకు సుదర్శన హోమాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రధానాయ లంలోని స్వామి అమ్మవారలను గజవాహనసేవలో అలంకరించి బాలాలయంలో ప్రసాద నివేదన చేశారు. ఆలయంలోని అమ్మవారిని పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి.. సాయంకాలం ఊంజల్‌సేవ నిర్వహించారు. కార్యక్రమంలో స్థానాచార్యులు రాఘ వాచార్యులు, ఆలయ ప్రధానార్చకులు లక్ష్మీనరసింహాచార్యులు, నర సింహాచార్యులు, రంగాచార్యులు, కాండూరి వెంకటాచార్యులు, సురేంద్రాచార్యులు, అధికారులు భాస్కరశర్మ, రఘు పాల్గొన్నారు.


నిత్య కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

అంబేద్కర్ ఆశయాలపై నృత్య ప్రదర్శనలు



ప్రదర్శనలిస్తున్న కళాకారులు

భువనగిరి : రాష్ట్ర భాష, సాంస్కృతిక, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి భువనగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సంఘం శరణం గచ్ఛామి పేరుతో అంబేద్కర్ ఆశయాలపై నృత్య ప్రదర్శనలు నిర్వ హించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపర్చిన ఆశయాలు, హక్కులు గురించి కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డీపీఆర్వో జగ దీశ్, నిర్వాహకులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

- జేసీ నారాయణరెడ్డి
- చెర్వుగట్టులో ఏర్పాట్ల పరిశీలన


అధికారులకు సూచనలిస్తున్న జేసీ నారాయణరెడ్డి

నార్కట్‌పల్లి : ఈనెల 22 నుంచి 29 వరకు నిర్వహించనున్న మండలంలోని చెర్వుగట్టు శ్రీ ప్వారతీ జడల రామలింగేశ్వ రస్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణకు అధికారులు ప్రణాళికలు రూపొందించాలని జేసీ నారాయణరెడ్డి ఆదే శించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణపై శుక్రవారం చెర్వు గట్టు గుట్టపై అధికారులతో జేసీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో భక్తు లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటచారి, సీఐ కాస్ట్రోరెడ్డి, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీఓ గుర్రం సురే ష్, ఈఓ అంజనారెడ్డి తదితరులు ఉన్నారు.

బాస్కెట్‌బాల్ పోటీల్లో సాగర్ విద్యార్థుల ప్రతిభ


పతకాలు సాధించిన విద్యార్థులతో అధ్యాపకులు

నాగార్జునసాగర్ : స్థానిక సెయింట్‌జోసెఫ్ పాఠశాల విద్యా ర్థులు అంతర్జాతీయ స్థాయిలో జరిగిన (అండర్–17) బాస్కెట్‌బాల్ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల వ్యవహర్త సిస్టర్ జోస్ఫిన్, హెచ్ ఎం లలిత, పీఈటీ అనురాధ, కోచ్ కిరణ్‌కుమార్, సిస్టర్ క్లారా క్రీడాకారులను శుక్రవారం అభినందించారు. రూరల్ యూత్‌హోమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 29, 30, 31 తేదీల్లో నేపాల్‌లో ఈ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో నేపాల్ రెండో స్థానంలో నిలిచింది. ఇండియా తరపున ఆడి మొదటిస్థానంలో నిలిచిన విద్యార్థులు ఎస్‌కె.నాగూర్ భాషా, ఎస్‌కె.షరీఫ్‌భాషా, ఎస్‌కె.జానీభాషా, ఎస్‌కె.సోహె ల్, కూరాకుల సంయుత్, అన్నం దాసు, వర్షత్, పల్లవుల రమేష్, ఎండీ.అల్తాఫ్, జంగ ప్రకాష్ ఉన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు


కేక్ కట్‌చేస్తున్న మేనేజర్ మహారాణా

నల్లగొండ టౌన్ : బ్యాంకు ఖాతా దారులకు ఎల ్లప్పుడు మెరుగైన సేవలు అందించ డానికి సిద్ధంగా ఉన్నామని యూకో బ్యాంకు మేనేజర్ ఎస్పీ.మహారాణా, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్‌నాయక్ అన్నారు. శుక్రవారం బ్యాంకు 6వ వార్షికోత్సవ సందర్భంగా కేక్ కట్‌చేసి సంబరాలను జరుగుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఖాతాదారులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ హౌజ్, కారు, గోల్డ్, ఎడ్యుకేషన్, ముద్ర వంటి రుణాలు అందిస్తున్నామ న్నారు. కార్యక్రమంలో క్యాషియర్ రవి, రమేష్, శంకరయ్య, పద్మ, అప్రయిజర్ గిరి, బండారుప్రసాద్, డాక్టర్ పుల్లారావు, పసల శౌరయ్య, బండారు వెంకన్న, శ్రవణ్‌రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సినిమా టిక్కెట్ ధరలు తగ్గించాలి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు విప్లవ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న మందుల విప్లవ్‌కుమార్

పానగల్ (నల్లగొండ) : సినిమా టిక్కెట్ ధరలను పెంచుకునేందుకు ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు మందలు విప్లవ్‌కుమార్ డిమాండ్ చేశారు. నల్లగొండలో శుక్రవారం నిర్వహించిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సినిమా థియేటర్ల యాజమాన్యం ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా.. టిక్కెట్ల ధరలను ఇష్టానుసారంగా పెంచడం సరికాదన్నారు. థియేటర్లలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించి టిక్కెట్ ధరలను ప్రజలకు అంటుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శు లు ఎం.రవినాయక్, కోట్ల అశోక్‌రెడ్డి, పుల్లెంల శ్రీకర్, అల్లె పరమేష్, శశిధర్, నాగరాజు, ఎం.అంజద్, పున్నా రాధాకృష్ణ, వంగూరి వెంక టేశ్వర్లు, నాగేశ్వర్, పలూని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జేఎల్‌ఎం పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

భువనగిరిటౌన్ : ఇంటర్మీడియట్ ఒకేషన్ ఎలక్ట్రీ కల్ కోర్సు పాసైన అభ్యర్థులు టీఎస్ ట్రాన్స్ కోలో 1100 జూనియర్ లైన్‌మెన్(జేఎల్‌ఎం) పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సపాల్ పి.న ర్సింహారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలి పారు. 1 జూన్ 2017 నాటికి 18 సంవత్సరాలు నిండిన అభ్యర్థులు ఈ నెల 20లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మ రిన్ని వివరాలకు www. tstransco. cg g. gov. inవెబ్‌సైట్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

9న అటా సమావేశం

నల్లగొండ టౌన్ : అవార్డు టీచర్స్ అసోసియే షన్(అటా) భద్రాచలం ఆధ్వర్యంలో ఈ నెల 9న హైదరాదాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహిస్తున్నట్లు అటా జిల్లా అధ్య క్షుడు సముద్రాల మల్లికార్జున శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గతంలో జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు పొందిన వారు సమావేశానికి హాజరుకావాలని పేర్కొ న్నారు. ఇతర వివరాలకు 73826 33639 సెల్ నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఆల్ ఇండియా జూడో పోటీలకు ఎంపిక


మధుసూదన్‌గౌడ్

బీబీనగర్ (భువనగిరి) : మండలంలోని బ్రాహ్మ ణపల్లి గ్రామానికి చెందిన ఏంబీఏ విద్యార్థి బండి మధుసూదన్‌గౌడ్ ఆల్ ఇండియా యూనివ ర్సిటీ టోర్నమెంట్ జూడో పోటీలకు ఎంపికయ్యాడు. హైదరాబాద్ లోని జేఎన్‌టీ యూనివర్సిటీలో డిసెంబర్ 27న జరిగిన ఆల్ ఇండియా జూడో పోటీల్లో ప్రతిభ కనబర్చినందుకుగాను మధుసూదన్‌ను ఎంపిక చేశారు. ఈనెల 8 నుంచి 11వరకు పంజాబ్‌లో నిర్వహించే ఆల్ ఇండియా జూడో పోటీల్లో పాల్గొననున్నట్లు మధుసూదన్ తెలిపాడు.

భూ సర్వేను వెంటనే పూర్తిచేయాలి

• జేసీ సంజీవరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న జేసీ సంజీవరెడ్డి


హాజరైన అధికారులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : జిల్లాలో మిగిలి ఉన్న భూ సర్వే పనులను వెంటనే పూర్తి చేయాలని జేసీ సంజీవరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూ ప్రక్షాళన, సమగ్ర భూ సర్వే నిర్వహణ అంశాలపై తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. తప్పుగా ఉన్న సర్వే నంబర్లను వెంటనే సరిచేయాలని సూచించారు. ప్రతి ఖాతా నంబర్‌కు సంబంధించిన పూర్తి వివరాలను వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయాలని అన్నారు. ఆర్‌ఓఆర్ చట్ట ప్రకారం తహసీల్దార్లకు మాత్రమే తప్పులు దిద్దే అవకాశం ఉన్నదని ఆయన తెలిపారు. జిల్లాల్లో 7,72,633 సర్వే నంబర్లు ఉన్నాయని, వాటిలో 5,78,930 సర్వే నంబర్లు స్పష్టంగా ఉన్నాయని జేసీ పేర్కొన్నారు. సమావేశంలో సర్వేయర్ శ్రీనివాస్, ఆర్‌డీఓ మోహన్‌రావు, తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు తదితరులున్నారు.

నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకురావాలి


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఆర్డీఆర్

చివ్వెంల (సూర్యాపేట) : క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకురావాలని సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కుడకుడ గ్రామంలోని జీఎంఆర్ కన్‌స్ట్రక్షన్ నాలుగో వార్షికోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న జిల్లా క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తాను క్రీడా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు సూర్యాపేట పట్టణంలో ఏర్పాటు చేసిన స్థలాన్ని ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. క్రీడాకారుల నైపుణ్యాన్ని గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు కోచ్‌లను తన స్వంత ఖర్చులతో నియమిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి రమేష్, మండల యూత్ అధ్యక్షుడు ఎలిమినేటి రమేష్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చింతమళ్ల రమేష్, ఎంపీటీసీ సభ్యురాలు పద్మ, నాయకులు సత్యనారాయణరెడ్డి, తన్వీర్, నాగరాజు, షరీఫ్, ఉపేందర్, స్వామి నాయుడు, లింగయ్య, నవీన్, పండు, రాకేశ్‌రెడ్డి, జహీర్, లక్ష్మణ్, దయాకర్, విజయ్ తదితరులున్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

నూతనకల్ (తుంగతుర్తి) : దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అర్వపల్లి లింగయ్య, వీరబోయిన వెంకన్న కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం మండల సర్వసభ్య సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులకు రూ.5వేల పెన్షన్ అందించడంతో పాటు విద్య, ఉద్యోగ రంగాల్లో 4శాతం రిజర్వేషన్లు కల్పించాలని వారు కోరారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోతుగంటి భద్రచారి, ఉపాధ్యక్షులుగా జుజ్జూరి రమేష్, జీవన్‌రెడ్డిలను ఎన్నుకున్నారు.

365 రకాల సంక్షేమ పథకాలు అమలు

• ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్


చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

అర్వపల్లి (తుంగతుర్తి) : టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద ప్రజల కోసం 365 రకాల సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నాగారం, అర్వపల్లి మండలాలకు చెందిన 100మంది మహిళలకు కల్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాల కింద మంజూరైన రూ. 75లక్షల విలువైన చెక్కులను పంపిణీ ఆయన చేశారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల భద్రత కోసం షీటీంలు, ఆడపిల్లల పెళ్లి ఖర్చుల కోసం రూ. 75వేల చొప్పున చెల్లించడం ప్రభుత్వం చెల్లిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్, మార్కెట్ చైర్‌పర్సన్ పాశం విజయయాదవరెడ్డి, దావుల వీరప్రసాద్, దేవస్థాన చైర్మన్ బొడ్డు రామలింగయ్య, మండల కోఆర్డినేటర్ పి. ఎర్రనర్సయ్య, తహసీల్దార్లు పులి సైదులు, పి. చంద్రశేఖర్, ఎంపీడీఓ బి. శిరీష, మండల అధ్యక్షుడు కుంట్ల సురేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు జీడి వీరస్వామి, మన్నె లక్ష్మినర్సయ్య, గంగయ్య, మహేష్, పద్మ, గంట యల్లయ్య, యాదగిరి, సంద శ్రీరాములు, చంద్రమౌళి, ఎంపీటీసీ సభ్యులుపాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగను విడుదల చేయాలి


బీజేపీ నాయకులకు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

భానుపురి(సూర్యాపేట): ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకృష్ణమాదిగను తక్షణమే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు గుద్దేటి యల్లయ్య మాదిగ డిమాండ్ చేశారు. మందకృష్ణమాదిగ అరెస్టును నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయాన్ని శుక్రవారం ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీడి భిక్షం, నాయకులు నల్లకుంట్ల అయోధ్య, పాండురంగాచారికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతలపాటి చినశ్రీరాములు, మచ్చ ఏడుకొండలు, ఎర్ర వీరస్వామి, బోడ శ్రీరాములు, ఏపూరి రాజు, బొజ్జ సైదులు, మారపల్లి సావిత్ర, సుజాత, మల్లేష్, ముల్కలపెల్లి రవి, జానయ్య, హుస్సేన్, దాసరి వెంకన్న, వెంకటాద్రి, వేల్పుల సుధాకర్, కనకయ్య, రమేష్, చింత సతీష్, చంద్రశేఖర్ తదితరులున్నారు.

విదేశీ ఉచితవిద్యపై అవగాహన


సమావేశంలో మాట్లాడుతున్న ది హోప్ సంస్థ డైరెక్టర్

అనంతగిరి (కోదాడ) : విదేశాల్లో చదవాలనుకునే బీటెక్ విద్యార్థులకు స్థానిక అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉచిత విద్యపై హైదరాబాద్‌కు చెందిన ది హోప్ సంస్థ అవగాహన సదస్సు నిర్వహించింది. ఈ సందర్భంగా ఆ సంస్థ డైరెక్టర్ ఎంఎస్‌ఎస్ శర్మ మాట్లాడుతూ యూరోపియన్ యూనియన్‌లో 24 అధికారిక భాషలు ఉన్నాయని, 1000 కిపైగా పరిశోధనా కేంద్రాలు, ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలు ఉన్నాయన్నారు. ఇవి పరిశ్రమలకు అనుసంధానంగా ఉండి విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌తో పాటు ఉపాధి అవకాశాలను అందిస్తున్నాయన్నారు. విదేశాల్లో చదవాలనుకునే విద్యార్థులు ఆంగ్లభాషపై పట్టు సాధించాలని సూచించారు. యూరప్‌లో ఇటీవల నిర్వహించిన సర్వే ప్రకారం 68 శాతం అంతర్జాతీయ విద్యార్థులకు చదువుతో పాటుగా ఉపాధి లభించిందని వెల్లడయిందన్నారు. ఫిన్‌లాండ్, నార్వే, ఆస్ట్రియా, జర్మని సంస్థల ద్వారా 16 సంవత్సరాలుగా వేలాదిమంది విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు, ఉపాధిని కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ శివప్రసాద్, సంస్థ టీమ్ సభ్యులు, సుభాషిని, సమత, లక్ష్మణ్‌రెడ్డి, కళాశాల టీఆర్‌ఓ విద్యాసాగర్, సిబ్బంది తదితరులున్నారు.

7న అభ్యర్థుల ఎంపిక సమావేశం

భానుపురి (సూర్యాపేట) : రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థుల ఎంపికకు ఈ నెల 7వ తేదీన ఉదయం 11 గంటలకు జిల్లా కార్యాలయంలో సమీక్ష సమావేశం ఉంటుందని పార్టీ జిల్లా కన్వీనర్ లింగిడి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కమిటీల ఇన్‌చార్జులు, సర్పంచ్ పదవికి దరఖాస్తు చేసుకున్న వారు విధిగా హాజరు కావాలన్నారు. మొదటి విడతగా 20 నుంచి 25 గ్రామ పంచాయతీలకు సర్పంచ్ అభ్యర్థులను ప్రకటిస్తామని తెలిపారు. ఆయనవెంట బ్రహ్మాండ్లపల్లి మనోహర్, నర్సింగ్ సోమయ్య, ఎస్‌కె.పెదమల్సూర్, లింగిడి శ్రీను, ఎస్.రవి, హసేనాబేగం, తన్నీరు వెంకన్న తదితరులున్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

• పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు బొల్లు రాంబాబు


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రాంబాబు, తదితరులు

చిలుకూరు (కోదాడ) : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు బొల్లు రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణలో ఆయన పాల్గొని మాట్లాడారు. రానున్న సెలవుల్లో నిబంధనల ప్రకారం బదిలీల ప్రక్రియ చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భట్టు శివాజీనాయక్, మాజీ ఎంపీపీ దొడ్డా నారాయణరావు, తహసీల్దార్ కొల్లు దామోదర్‌రావు, ఎంఈఓ సైదానాయక్, హెచ్‌ఎం కరుణాకర్‌రెడ్డి, తీగెల నరేష్, లింగారావు తదితరులున్నారు.

ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం


మాట్లాడుతున్న మల్లయ్యయాదవ్

కోదాడఅర్బన్ : ప్రజల సమస్యలు పట్టించుకోకుండా టీఆర్‌ఎస్ పాలన సాగిస్తోందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లం మల్లయ్యయాదవ్ ఆరోపించారు. కోదాడ పట్టణానికి చెందిన టీడీపీ నాయకురాలు సామినేని ప్రమీల తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలిగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగార్జున సాగర్‌లో నీళ్లున్నా రబీ సీజన్‌లో రైతుల చివరి భూములకు నీళ్ళందండం లేదన్నారు. జిల్లాలో లిఫ్టుల పరిస్థితి అధ్వానంగా ఉందని, ప్రభుత్వం వాటిని బాగు చేయడం లేదని విమర్శించారు. ఎన్టీఆర్ వర్థంతి సందర్భంగా ఈనెల 18నుంచి టీడీపీ ఆధ్వర్యంలో పల్లెపల్లెకు తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఓరుగంటి ప్రభాకర్ ,దండా వీరభద్రం, నంబూరి సూర్యం, నర్రా ఇంద్రశేఖర్‌రెడ్డి, సాతులూరి గురవయ్య, కొల్లు నర్సయ్య, సామినేని రమేష్, సామినేని వెంకటయ్య, సంపెట ఉపేందర్, ఉప్పగండ్ల శ్రీనివాస్ తదితరులున్నారు.

ఆక్రమణలను తొలగించాలి

హుజూర్‌నగర్ : మండలంలోని గోపాలపురం బూరుగడ్డ ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయ భూముల ఆక్రమణలను వెంటనే తొలగించాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ రమేష్ సూచించారు. స్థానికంగా దేవాలయ భూమిలో పలువురు ఏర్పాటు చేసుకున్న గుడిసెలను తొలగించేందుకు ఎస్‌ఐ రంజిత్‌రెడ్డితోపాటు రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులు శుక్రవారం అక్కడకు చేరుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 240, 41 సర్వేనంబర్‌లో 3 ఎకరాల 9 గుంటల భూమిలో కొందరు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఆగుడిసెలను తీసి వేయాలని సూచించామన్నారు. గుడిసెల తొలగింపు విషయంలో సదరు వ్యక్తులకు కొంత సమయమిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఈఓలు ఎంపి. లక్ష్మణరావు, గుజ్జుల కొండారెడ్డి, సర్పంచ్ చీకూరి రాజారావు, ధర్మకర్తలు రాగం లింగయ్య, యరగాని రామస్వామి, కనకయ్య, నాయకులు కృష్ణారెడ్డి, సూర్యనారాయణ, నాగసైదులు తదితరులున్నారు.

సమగ్ర సాగుతో సత్ఫలితాలు

- ఎకరం పండే నీటితో ఐదెకరాల్లో సాగు
- డ్రిప్‌సాయంతో కూరగాయలు, కంది పంటలకు నీరు
- అధిక దిగుబడి సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న యువరైతు

సంప్రదాయ వ్యవసాయానికి స్వస్తిచెప్పి, ఆధునిక పద్ధలతో సాగుచేస్తూ.. అధిక దిగుబడులను సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన యువరైతు కూనూరు రమేష్. ఎకరం వరిసాగుకు అవసరమయ్యే నీటితో డ్రిప్‌ను ఉపయోగిస్తూ ఐదెకరాల్లో కూరగాయలు, కందిపంటను సాగుచేస్తూ లాభాలు గడిస్తు న్నాడీ యువరైతు.



విరగకాసిన టమాట



కాయల బరువుతో వంగిన కందిచెట్లు

రామన్నపేట



రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన కూనూరు రమేష్‌కు గ్రామంలో ఐదెకరాల భూమి ఉంది. ఆ భూమిలో పంటల సాగు కోసం రెండు బోరుబావులను తవ్వించాడు. ఎకరం పొలం అచ్చుకట్టి వరిసాగు చేశాడు. దానికితోడు ఫామ్‌ను నిర్మించి కోళ్లను పెంచాడు. వరిసాగు లాభసాటిగా కనిపించలేదు. దీంతో రమేష్ నాలుగేళ్లక్రితం కూరగాయల సాగువైపు దృష్టి సారించాడు. 1.20 ఎకరంలో తీగజాతి కూరగాయల సాగుకోసం కడీలతో తీగపందిరి వేయించాడు. దానికి డ్రిప్‌ను అమర్చాడు. ప్రతి సీజన్‌లో సాగుకు ముందు కోళ్లఫామ్ నుంచి వచ్చిన ఎరువు వేసి రోటవేటర్‌తో కలియ దున్నేవాడు. ప్రస్తుతం అరెకరంలో తీగజాతి టమాటాను సాగుచేయగా.. ఆరునెలల పంటకాలంలో 15టన్నుల దిగుబడి వచ్చింది. దీంతో సుమారు రూ.60వేల ఆదాయం సమకూరింది. 10గుంటల్లో వంకాయను సాగుచేసి 2.5 టన్నుల దిగుబడిని సాధించాడు.

ఒక్కో మునగకాయ పొడవు మీటరుపైనే..

2017లో రమేష్ మునగసాగును ప్రారంభించాడు. ఎకరం విస్తీర్ణంలో పీకేఎం-1రకం విత్తనాలను విత్తాడు. విత్తిన ఆరునెలల తర్వాత కాత మొదలైంది. రెండు సంవత్సరాల వరకు కాత వచ్చే అవకాశం ఉన్నది. ప్రస్తుతం ఒక్కోచెట్టుకు 250 నుంచి 300 కాయలున్నాయి. ఒక్కో కాయ సుమారు 150గ్రాముల బరువు మీటరు పొడవుతో ఉన్నాయి. మొదటిక్రాప్‌లో 6 టన్నుల దిగుబడివచ్చే అవకాశం ఉంది.

విరగకాసిన కంది..

రమేష్ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 1.20 ఎకరాల్లో బీఎస్ఎంఆర్-736, లేపాక్షి రకం కంది పంటను సాగు చేశాడు. కోడి ఎరువువేసి రోటవేటర్‌తో మెత్తగా దున్నించిన పొలంలో సాలుకు సాలుకు మధ్య 7ఫీట్ల దూరం ఉండే విధంగా బోజలు చేయించాడు. సాళ్లలో 3 ఫీట్లకు ఒకవిత్తనం చొప్పున విత్తారు. డ్రిప్‌ద్వారా మొక్కలకు నీళ్లు అందించడంతోపాటు, వందరోజుల అనంతరం కొసలు తుంచివేయించాడు. దీంతో చేను ఏపుగా పెరగడంతోపాటు, విపరీతమైన కాత వచ్చింది. ఎకరాకు 20క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా. మరో నాలుగైదు రోజుల్లో కందిచేనును కోయనున్నారు.

సేంద్రియ ఎరువులతోనే కూరగాయల సాగు..

మడులను సిద్ధంచేసే సమయంలోనే సేంద్రియ ఎరువులను చల్లి రోటవేటర్‌తో మెత్తగా దున్నిస్తా. రసాయన ఎరువులు ఉపయోగించను. శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారుల సలహాలతో విత్తనాలను ఎంపిక చేసుకుంటా. ఆరునెలల పంటకాలంలో ఒకటి, రెండుసార్లు మించి పైమందులు పిచికారి చేయలేదు. ఆశించిన స్థాయిలో దిగుబడిని సాధించడం సంతృప్తిని కలిగిస్తుంది.



- కూనూరు రమేష్, రైతు సిరిపురం

క్రీడారత్నా

పేదింటి విద్యార్థులు పలు క్రీడల్లో రాణిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ.. సంక్షేమ హాస్టళ్లలో వసతి పొందుతూ.. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటున్నారు. ఉన్న కొద్దిపాటి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ.. జిల్లా, రాష్ట్ర స్థాయిలో పలు పతకాలను సాధించారు. నిరంతరం సాధన చేస్తూ.. దేశజట్టుకు ప్రాతినిధ్యం వహించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.



జాతీయ స్థాయికి సాయికిరణ్..

నల్లగొండ టూటౌన్ : పెద్దవూర మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన దగ్యాల సాయికిరణ్ నలగొండలోని బీసీ వసతిగృహంలో ఉంటూ స్థానిక బొట్టుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. చిన్ననాటి నుంచి క్రీడల్లో ఉన్న ఆసక్తితో కబడ్డీలో రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చి పలు పతకాలు కైవసం చేసుకున్నాడు. ఎప్పటికైనా దేశం తరపున కబడ్డీ పోటీల్లో పాల్గొనడమే తన లక్ష్యమని చెబుతున్నాడు.

సాయికిరణ్ పాల్గొన్నపోటీలు..

- 2016 డిసెంబర్‌లో నల్లగొండలో జరిగిన ఎస్‌జీఎఫ్ 62వ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు.
- 2015-16లో గుజరాత్‌లో జరిగిన 61వ ఎస్‌జీఎఫ్ జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరుపున ఆడాడు.
- 2015లో ఖమ్మంలోని సత్తుపల్లిలో ఒకటో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని జిల్లా జట్టును ద్వితీయ స్థానంలో నిలిపాడు.
- 2015లో ఆదిలాబాద్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ అండర్-16 కబడ్డీ పోటీల్లో పాల్గొని జిల్లా జట్టును మొదటి స్థానంలో నిలిపాడు.
- 2016లో వరంగల్ జిల్లా నర్సంపేటలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టును మొదటిస్థానంలో నిలిపాడు.
- 2017 జనవరిలో మంచిర్యాల జిల్లాలో జరిగిన సబ్ జూనియర్ అండర్ -16 విభాగంలో పాల్గొని జిల్లా జట్టున మొదటి స్థానంలో నిలిపాడు.



- సబ్ జూనియర్ అండర్-16 కబడ్డీ పో లకు ఆలిండియా స్పోర్ట్స్ అథారిటీ జ ఎంపికయ్యాడు.

ఫుట్‌బాల్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన సాయిచంద్రసిద్ధార్థ

నల్లగొండ టూటౌన్ : నల్లగొండకు చెందిన బొమ్మపాల సాయిచంద్రసిద్ధార్థ ఫుట్‌బాల్ పోటీల్లో అత్యంత ప్రతిభ చాటుతున్నాడు. 2016లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా జట్టుకు ఎంపికయ్యాడు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఫుట్‌బాల్ అకాడమీకి ఎంపికైన తొలి క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు. పలు జాతీయ క్రీడాపోటీల్లో పాల్గొని గోల్డ్‌మెడల్ సాధించాడు.

సిద్దార్థ పాల్గొన్న పోటీలు..

- 2015లో ఛత్తీస్‌గడ్‌లో జరిగిన జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీల్లో తెలంగాణ జట్టు తరపున పాల్గొ
- 2016 జ అండర్-19 ల్లో రాష్ట్ర
- ఇటీవ ఇంటర్ య పలు రాష్ట్రస్థాం బర్చి గోల్డ్‌మెడల్



అతిగా వాడితే అనర్థమే...!

మిర్యాలగూడ రూరల్ : నేటి కాలంలో ఎవరి చెవిలో చూసినా ఇయర్ ఫోన్లే దర్శన మిస్తున్నాయి. స్మార్టు ఫోన్ల వినియోగం విపరీతంగా పెరగడంతో జిల్లాలో పదిమందిలో నలుగురు ఇయర్ ఫోన్లు వినియోగిస్తున్నారు. ఇందులో ముఖ్యంగా యువతే అధికంగా ఉన్నారు. ఇంట్లో ఉన్నా..బయటికి వెళ్లినా...ప్రయాణాలు చేసినా చివరికి పడుకునే సమయంలో కూడా చెవిలో ఇయర్‌ఫోన్లు ఉంటున్నాయి. ఫోన్ మాట్లాడేందుకు సులువుగా ఉంటుందనో లేదా స్టైల్ కోసమో కానీ ఇయర్ ఫోన్లు వాడుతున్నారు. దాంతో అవి చివరకు కిల్లర్ ఫోన్లుగా మారుతున్నాయి. అనేక సమస్యలకు కారణమవుతున్నాయి. తల నొప్పి, మైగ్రేషన్, నిద్రలేమి, మతిమరపు, చెవి సమస్యలతో సతమతమవుతూ ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు.



- చెవి సమ ఇయర్ ఫో
- తల నొప్పి గురికాక
- ఆస్పత్రుల

మానసిక స్థితిపై

ఇయర్ ఫోన్లు త జీవితంపై చాలా తిలో మార్పులు వేడి ప్రభావం మతిమరుపు, ని ఫోన్లు లేకున్నా పిలిచినట్లు, పాట న్నారు. ఇయర్ పరిస్థితిపై, గర్భి

లు..

- పలు పోటీల్లో రాణిస్తున్న పేద విద్యార్థులు
- ప్రతిభను చాటి జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక
- జిల్లా, రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పతకాల సాధనలో కీలక పాత్ర

కబడ్డీలో రాణిస్తున్న మధు



నల్లగొండ టూటౌన్ : పెద్దవూర మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన తరి మధు నల్లగొండలోని బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతూ స్థానిక ఎస్సీ వసతి గృహంలో ఉంటున్నాడు. కబడ్డీ మీద మక్కువతో పలు పోటీల్లో రాణించి.. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్నాడు. కబడ్డీతో పాటు వెయిట్ లిఫ్టింగ్‌లో కూడా రాణిస్తున్నాడు. అంతర్జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో దేశం తరపున ఆడాలనే ఆకాంక్షతో ముందుకు సాగుతున్నాడు.

మధు పాల్గొన్న పోటీలు..

- 2016 డిసెంబర్‌లో నల్లగొండలో నిర్వహించిన 62వ ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో తెలంగాణ జట్టు తరుపున పాల్గొన్నాడు.
- 2013–14 విజయనగరం జిల్లాలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్–14 విభాగంలో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు.
- 2014–15లో నిజామాబాద్ జిల్లాలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్–14లో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్నాడు..
- 2014–15లో ఆదిలాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పైకా పోటీల్లో జిల్లా జట్టు నుంచి పాల్గొని మొదటి బహుమతి కైవసం చేసుకున్నాడు.
- 2015–16లో ఎస్‌జీఎఫ్ అండర్–17 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు ద్వితీయ బహుమతి గెలుచుకోవడంలో కీలకపాత్ర వహించాడు.
- 2016 డిసెంబర్‌లో వరంగల్‌లో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్–17 కబడ్డీ పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచాడు.
- 2015–16లో ఖమ్మంలో జరిగిన 55 కేజీల వెయిటింగ్ లిఫ్టింగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో మెడల్ సాధించాడు.

జాతీయ స్థాయికి ఎదగడం గర్వకారణం



ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటూ పేదింటి పిల్లలు జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎదగడం ఎంతో గర్వకారణం. రోజూ వీరి కోసం ఛత్రపతి శివాజీ కబడ్డీ అండ్ స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేసి క్రీడల్లో ప్రోత్సహిస్తున్నాను. వేసవికాలంలో కూడా 30 మంది విద్యార్థులకు ఉచిత భోజన వసతి కల్పిస్తూ క్రీడా శిబిరాలు నిర్వహిస్తున్నాం. తమ పాఠశాల నుంచే జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు నలుగురు విద్యార్థులు ఎంపికవడం చాలా సంతోషంగా ఉంది. విద్యార్థులు పట్టుదలతో సాధన చేస్తున్నారు.

– బొమ్మపాల గిరిబాబు, కబడ్డీ కోచ్, పీఈటీ, బొట్టుగూడ

...న్నాడు.
...మ్ముకాశ్మీర్‌లో నిర్వహించిన ...జాతీయస్థాయి పుట్‌బాట్ పోటీ ...జట్టు నుంచి పాల్గొన్నాడు.
...ల కేరళలో జరిగిన సౌత్‌జోన్ ...యూనివర్సిటీ పుట్‌బాల్ పోటీల్లో ...ు క్రీడాపోటీల్లో తన ప్రతిభ కన...్, సిల్వర్‌మెడల్ గెలుపొందాడు.

...స్యలకు కారణమవుతున్న ...ోన్లు
..., మతిమరుపు, నిద్ర లేమికి ...తప్పదు
...కు పెరుగుతున్న బాధితులు

...ు ప్రభావం

...రుచుగా వాడడం వల్ల దైనందిక ... ప్రభావం చూపుతుంది. మానసిక పరిస్థి... చోటు చేసుకుంటున్నాయి. రేడియేషన్, ...ల్ల అలిసి పోవడం, కోపం రావడం, ...ద్రలో ఉలిక్కి పడడం, చెవిలో ఇయర్ ...ఉన్నట్లుగా అనిపించడం, ఎవరో ...లు విన్నట్లు ఊహించుకోవడం చేస్తు... ఫోన్లు వాడడంతో చిన్న పిల్లల్లో మానసిక ...ల కడుపులో ఉన్న బిడ్డపై ప్రభావం చూపుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

మితంగా వాడుకుంటే మేలు

అవసరమున్నప్పుడే ఇయర్‌ఫోన్లు ఉపయోగిస్తే కొద్దిమేర పై సమస్యల నుంచి తప్పించుకోవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. నిర్విరామంగా ఇయర్ ఫోన్లు వాడొద్దని, అది కూడా ఒకే చెవిలో వాడకూడదని అంటున్నారు. పాటలు వినాలనుకునే వారురెండు మూడు పాట ల కంటే ఎక్కువగా వినకూడదని సూచిస్తున్నారు.

అతిగా వాడితే ఇబ్బందే

ప్రస్తుతం ఇయర్ ఫోన్ల వాడకం భారీ స్థాయిలో ఉంది. యువత అధికంగా ఇయర్ ఫోన్లు నిర్మిరామంగా వినియోగించడం వల్ల అనేక సమస్యలకు దారి తీస్తాయి. తలనొప్పి, నిద్రలేమి, మతిమరుపు, అలసిపోవడం, కోపం ఇలా మానసిక ప్రభావాన్ని చూపుతున్నాయి. అవసరం ఉంటే మితంగా వాడి పక్కకు పెట్టాలి. అలాగే గర్భిణులు, చిన్న పిల్లలు ఇయర్ ఫోన్లు వాడ కుంటేనే మంచిది.

– ప్రసాద్, చెవి, ముక్కు వైద్య నిపుణులు, మిర్యాలగూడ

మెట్ల వద్ద పూజలు చేస్తున్న భక్తులు



కిక్కిరిసిన దర్గా



ముడుపులు కడుతున్న భక్తులు



ఇలా దాహం తీర్చుకుంటూ..



సమాధి వద్ద నమాజ్ చేస్తున్న ముస్లింలు



గుట్టపైన నమాజ్ చేస్తున్న ముస్లింలు



గుట్టపై సెల్ఫీ దిగుతున్న భక్తులు



అల్పాహారం తీసుకుంటున్న ఓ కుటుంబం

నల్లగొండలోని హజ్రత్ లతీఫుల్లా షాఖాద్రి ఉర్సు ఉత్సవాల సందర్భంగా రెండో రోజు శుక్రవారం దర్గా పరిసరాలు భక్తులతో కిక్కిరిశాయి. గుట్టపైకి భక్తులు మెట్ల ద్వారా ఎక్కి పూజలు నిర్వహించి ముడుపులు కట్టి మొక్కులు తీర్చుకున్నారు. కుటుంబ సమేతంగా గుట్టపైకి ఎక్కి దర్గా వద్ద ప్రత్యేక నమాజ్‌లు చేశారు. సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నల్లగొండ

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

ఎమ్మెల్యే వేముల వీరేశం



పంక ఊరేగింపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్ :

తెలంగాణ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నల్లగొండలో జరిగే సయ్యద్ లతీఫ్ ఉల్లాషా ఖాద్రి ఉర్సె వి షరీఫ్ ఉర్సు ఉత్సవాలకు స్థానిక రహిమత్‌నగర్ నుంచి తీసుకెళ్లనున్న పంక ఊరేంపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. మైనారిటీలకు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పల్‌రెడ్డి నర్సింహ్మారెడ్డి, కొండ వెంకన్న, వీర్లపాటి రమేష్, ఎంపీటీసీ రాచకొండ వెంకన్న, మంగినపల్లి రాజు, ఎండీ.మోయిద్, మన్సూర్, అలీఖాన్, నజీర్, ఖదీర్, నాయిద్, ఫయిమ్, వాజిద్, హలీమ్, ఫెరోజ్ తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికం

క్రీస్తు సాక్షాత్కార ఉత్సవాలు ప్రారంభం

కేతేపల్లి (నకిరేకల్) :

జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన కేతేపల్లి జపమాలమాత చర్చిలో శుక్రవారం రాత్రి క్రీస్తు సాక్షాత్కార (ముగ్గురు రాజుల పండగ) వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. చర్చి ఫాదర్ ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన క్రైస్తవ మత గురువులు తమ ప్రత్యేక దివ్యబలి పూజతో ఉత్సవాలను ప్రారంభించారు. గ్రామంలోని క్రైస్తవ భక్తులందరూ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి స్థానిక చర్చిలో ప్రదర్శించిన ఏసుక్రీస్తు జనన వృత్తాంతాన్ని తెలిపే ముగ్గురు రాజుల నాటిక, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వేడుకల ప్రారంభం సందర్భంగా పేల్చిన పటాకుల మోతతో ఆప్రాంతం దద్దరిల్లింది. ఆకాశం రంగురంగుల కాంతులతో మిరుమిట్లు గొలిపింది. వేడుకల్లో ఎంపీపీ గుత్తా మంజుల, జెడ్పీటీసీ జటంగి లక్ష్మమ్మ, ఎంపీటీసీ మట్టి సునీత, నాయకులు అవ్వారి కిరణ్, జె.వెంకటనర్సయ్యయాదవ్, చిమట వెంకన్న, జి.మాధవరెడ్డి, ఎం.సాల్మన్, ఎ.వెంకట్‌గౌడ్, కాల్వ శౌరయ్య, చర్చి కమిటీ ప్రతినిధులు, బందా లూబెత్, కాల్వ శౌరయ్య, జి.విజయకుమార్, పసల రవి, ఎ.రాయప్ప, శౌరీలు, మాదాను ఆరోగ్యయ్య, బందా ఆల్‌బెత్ తదితరులు పాల్గొన్నారు.



నాటకంలోని ఓ సన్నివేశం



హాజరైన ప్రజలు

యాదాద్రి గర్భాలయ పనులు వేగిరం



గర్భాలయంపై స్లాబుకు సిద్ధమవుతున్న పనులు



వేగం పుంజుకున్న ప్రధాన రాజగోపురం పనులు

- ఈనెలాఖరులోగా స్లాబు
- శిల్పి పనుల్లో పెరిగిన వేగం

సాక్షి, యాదాద్రి : యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి గర్భాలయం పనులు వేగం పుంజుకున్నాయి. సీఎం కేసీఆర్ నవంబర్ 24న యాదాద్రికి వచ్చి పనులు జరుగుతున్న తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. పనులను వేగవంతం చేయడంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని అధికారులను, కాంట్రాక్టర్లను హెచ్చరించారు. మార్చి 31లోగా గర్భాలయంపై స్లాబు వేయడానికి ముందుగా వైటీడీఏ ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. అయితే పనుల విభజన చేసుకుని ముందుగా ప్రధానాలయం, గర్భాలయం పనులను పూర్తి చేయాలని ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా గర్భాలయం పైకప్పు వేయడానికి అవసరమైన కాంక్రీటు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గర్భాలయానికి ఈనెలాఖరులోగా పైకప్పు వేసే విధంగా పనులు జరుగుతున్నాయి. గర్భాలయం పైకప్పు తర్వాత ప్రధానాలయం పైకప్పు వేయనున్నారు. ఆదిశగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. పడమర వైపు ఏడంతస్తుల ప్రధాన రాజగోపురం, తూర్పు, ఉత్తరం వైపు ఐదంతస్తుల రాజగోపురాల పనులు చేపట్టారు. సివిల్ పనులతోపాటు శిల్పి పనులను ప్రధానాలయంలో చేస్తున్నారు. ఆళ్వార్ పిల్లర్లు, కాకతీయ శిల్పాల పనులు జరుగుతున్నాయి. నాలుగు మాడ వీధుల్లో దక్షిణభాగంలో రిటైనింగ్ వాల్ పనుల్లో జాప్యం యథావిధిగా కొనసాగుతుంది. ఇందు కోసం ఆయా విభాగాలకు చెందిన అధికారులు, స్తపతులు నిరంతర పర్యవేక్షణ చేయనున్నారు. విష్ణు పుష్కరిణి, లడ్డూ ప్రసాదం, మండప కాంప్లెక్స్‌లు, శివాలయం, ఇతర పనులను వేగవంతం చేస్తున్నారు.



పనులు నిర్వహిస్తున్న శిల్పులు

పది రోజుల్లో నీటి విడుదల



కాలువలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, ఇరిగేషన్ శాఖ అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

చందంపేట (దేవరకొండ): ప్రతి ఏడు కష్టాలు.. చేసిన అప్పులతో ఉమ్మడి చందంపేట మండలంలో రైతులు నష్టాలు చవిచూడాల్సి వస్తోంది. రైతుల దీనస్థితిపై గత శనివారం సాక్షి పత్రికలో ప్రచురితమైన 'తన్నీరు..కన్నీరు తీర్చరూ' అనే కథనానికి భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌లు స్పందించారు. డిండి రిజర్వాయర్‌లోకి నీరు చేరడంతో డిండి పక్కనే ఉన్న చందంపేట, ముడుదండ్ల, ముర్పునూతల, పోలేపల్లి, నేరెడుగొమ్ము, గాగిళ్లాపురం, తిమ్మాపురం, ముర్పునూతల గ్రామపంచాయతీలకు తంబాలబండ చెరువు నుంచి మండలానికి నీటి సరఫరా జరిగే కాలువలు మట్టితో పూడుకుపోయి నీటి సరఫరా నిలిచిపోయింది. భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు సూచన మేరకు శుక్రవారం దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ మండలంలోని ఆయా చెరువులను ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ మాట్లాడుతూ గతంలో పూడుకుపోయిన కాలువలను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. సు మారు 21 కి.మీ. మేర మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉందని ఇరిగేషన్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఒక అంచనాకు వచ్చారు. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ కాలువ సుమారు 30 ఏళ్లుగా పడావు పడి ఉన్నట్లు గుర్తించారు. డిండి మండలంలోని చెరువులను మరికొన్ని రోజుల్లో పూర్తి స్థాయిలో నింపాలని ఎమ్మెల్యే సూచించారు. మూడు రోజుల్లో కాలువ పనులు పూర్తి చేసి వారం లోగా ఆయా గ్రామపంచాయతీలో ఉన్న చెరువులను నీటితో నింపాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట ఇరిగేషన్ శాఖ అధికారులు సీఈ సునీల్‌కుమార్, ఎఈ అమీద్‌ఖాన్, ఈఈ బద్రూనాయక్, డీఈ రూప్లానాయక్, మాజీ ఎంపీపీ ముత్యాలసర్వయ్య, టీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, లాలునా యక్, కొండల్‌రెడ్డి, మల్లారెడ్డి, అనంతగిరి, మున్నయ్య, బొడ్డుపల్లి కృష్ణ, వీరారెడ్డి, జనార్దన్‌రావు, బొమ్ము వెంకటయ్య తదితరులున్నారు.

గంజాయి పట్టివేత

చౌటుప్పల్ :

చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామం వద్ద శుక్రవారం సాయంత్రం పోలీసులకు గంజాయి పట్టుబడింది. వివరాలు.. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం చెరువుగట్టు గ్రామానికి చెందిన మందుల శ్రీనివాస్(27), పామనగుండ్ల గ్రామానికి చెందిన బండారు సాయికుమార్(22)లు కలిసి వైపు నుంచి రెండు బైక్‌లపై ఇద్దరు యువకులు హైదరాబాద్‌కు గంజాయిని తీసుకువెళ్తున్నారు. పంతంగి వద్ద ఉన్న టోల్‌ప్లాజా వద్ద ఉన్న వాహనాలు తనిఖీలు చేస్తున్న పోలీసులు అనుమానంతో వారిని ఆపారు. దీంతో భయభ్రాంతులకు గురైన ఆ యువకులు ఇద్దరు అక్కడి నుంచి పరారయ్యేందుకు ప్రయత్నం చేశారు. వెంటనే అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద సుమారుగా 5 కిలోల గంజాయి ప్యాకెట్లు లభించాయి. అదేవిధంగా కొంత నగదు సైతం లభ్యమైనట్టు తెలిసింది. కాగా పట్టుబడిన యువకులు నార్కట్‌పల్లి గ్రామం వద్ద ఒక వ్యక్తి వద్ద నుంచి గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్‌లో విక్రయించేందుకు వెళ్తున్నట్టు సమాచారం. పట్టుబడిన గంజాయి విలువ సుమారుగా 60వేల వరకు ఉంటుంది. సీఐ నవీన్‌కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మోసగించిన వ్యక్తికి మూడేళ్ల జైలు

నల్లగొండ లీగల్ : తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో మోసగించిన వ్యక్తి మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ నల్లగొండ ఎక్సైజ్ కోర్టు ఇంచార్జ్ న్యాయమూర్తి ఎస్.రోజారాణి శుక్రవారం తీర్పు చెప్పారు. వివరాలు.. నల్లగొండకు చెందిన కర్నాటి హరిప్రసాద్ ఇదే పట్టణానికి చెందిన తూముల రామకిషన్ రావుకు 2011 జనవరి 27న రూ.1 .53 లక్షలకు ఇంటి స్థలాన్ని విక్రయించాడు. ఆ ఇంటి స్థలం హరిప్రసాద్ తండ్రి వీరయ్యకు చెందినదిగా తేలడంతో రామకిషన్‌రావు తనకు జరిగిన మోసం గురించి నల్లగొండ టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అప్పటి ఎస్సై ఎస్.మహబూబ్ బాషా హరిప్రసాద్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. వాదప్రతివాదనలు విన్న పిదప న్యాయమూర్తి తీర్పునిస్తూ హరిప్రసాద్ మోసం చేసినట్టు నేరం రుజువైనందున జైలుశిక్ష జరిమానా విధించారు.

టీఆర్ఎస్ పాలనలో కరెంట్ కష్టాలకు చెక్ !

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేల్

మోత్కూరు: టీఆర్ఎస్ పాలనలో కరెంట్ కష్టాలు తొలగిపోయాయని తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేల్ తెలిపారు. శుక్రవారం మండలంలోని కొండగడప గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 మంది కార్యకర్తలు మందుల సామేల్ సమక్షంలో టీఆర్ఎస్‌పార్టీలో చేరారు. పార్టీ కండువాలు కప్పి వారిని ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మందుల సామేల్ మాట్లాడుతూ టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన ఆరునెలలకే లోవోల్టేజీ సమస్య పరి ష్కారం అయ్యిందన్నారు. మూడు సంవత్సరాల పాలననలో ఈనెల ఫస్టు నుంచి రైతాంగానికి 24 గంటల కరెంట్ సరఫరా ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. కాంగ్రెస్, టీడీపీ హయాంలో ఎండిన పైరు లాంతర్లతో అసెంబ్లీలో ఎమ్మెల్యేల ఆందోళన, రోడ్డెక్కిన రైతాంగం అనేక పర్యాయాలు జరిగాయని గుర్తుచేశారు. బునాదిగాని కాల్వ ఆధునికీకరణలో భాగంగా భూమి కోల్పోతున్న రైతులకు పరిహారం



సమావేశంలో మాట్లాడుతున్న మందుల సామేల్

పెంపుకై రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. భూమి రిజిస్ట్రేషన్ వాల్యూవేషన్ ప్రకారం మూడు రెట్లు వచ్చే విధంగా తాను కృషిచేస్తానని తెలిపారు సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా టెలికాం అడ్వజరీ బోర్డు డైరెక్టర్ సీహెచ్.సత్యంగౌడ్, టీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి కె.ప్రకాశ్‌రాయుడు, ఎస్సీసెల్ విభాగం రాష్ట్రప్రధాన కార్యదర్శి చాగంటి యాదగిరి, నాయకులు కూరెళ్ల ఉప్పలయ్య, మేరుగు యాదగిరి, మందుల కృష్ణ, కూరాకుల యాదగిరి, అవిశెట్టి రామచంద్రు, చుక్క యాదగిరి, డప్పు మల్లేషం, గజ్జెల్లి వినోద్, బోడ సోమనర్సయ్య ఉన్నారు.

ఆసరా పెన్షన్లు వార్డుల వారీగా ఇవ్వాలి

మిర్యాలగూడ : ఆసరా పెన్షన్లు వార్డుల వారీగా ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గానికి డిసెంబర్ నెలలో ఆసరా పెన్షన్‌లు 12 కోట్ల రూపాయలు అవసరం ఉన్నా ఇప్పటి వరకు 6 కోట్ల రూపాయలు మాత్రమే విడుదల చేశారని పేర్కొన్నారు. సాగర్ ఎడమ కాలువ పరిధిలో చివరి భూములకు కూడా నీటిని అందించాలని అన్నారు. వారం రోజుల పాటు నిరంతరంగా నీటిని విడుదల చేస్తేనే దుక్కులు తడుస్తాయని అన్నారు. 24 గంటల కరెంటు వల్ల చిన్న మద్య తరగతి రైతులకే అన్యాయం జరుగుతుందని అన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జగదీష్‌చంద్ర, సయ్యద్, పద్మమ్మ పాల్గొన్నారు.

కాలుష్య కారక పరిశ్రమలపై పోరు

- టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం

చౌటుప్పల్ : కాలుష్య కారక పరిశ్రమలపై ప్రజలంతా పోరాటాలకు సన్నద్ధం కావాలని టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. మండలంలోని రసాయన పరిశ్రమల ప్రభావిత ప్రాంతాలైన చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం, ధర్మోజిగూడెం, దేవలమ్మనాగారం గ్రామాల్లో శుక్రవారం పర్యటించి పంటపొలాలను పరిశీలించారు. కాలుష్యంతో దెబ్బతిన్న పంటలు, వరినార్లు పరిశీలించి వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పరిశ్రమలను కోరుకుంటున్నారే తప్ప ఇలాంటి ప్రమాదకరమైన కంపనీలు కాదన్నారు. ప్రజల జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతున్న పరిశ్రమలపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట జేఏసీ జిల్లా కన్వీనర్ పూస శ్రీనివాస్, కో–కన్వీనర్ బోరెం ధర్మేందర్‌రెడ్డి, నాయకులు పల్లె వినయ్, అరిగె లింగస్వామి, మలిగె లింగస్వామి ఉన్నారు.

కంపనీల కాలుష్యంపై ఉద్యమ కార్యాచరణ

భూదాన్‌పోచంపల్లి : కంపనీల కాలుష్యంపై సంక్రాంతి తర్వాత ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామని జెఏసీ చైర్మన్ కోదండరామ్ అన్నారు. శుక్రవారం మండలంలోని దోతిగూడెం గ్రామంలో రసాయన కంపనీల కాలుష్యం వల్ల పాడైన బోర్లను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. బోరు నీళ్లు బాగానే ఉన్నాయని అధికారులు నిర్ధారించారా? అని, ఎలాంటి పంటలు పండిస్తున్నారని రైతులను అడిగారు. ఎన్ని ఏళ్లుగా కాలుష్యంతో బాధపడుతున్నారని, అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదా అని ప్రశ్నించారు. రసాయన కంపనీలను ప్రొత్సహిస్తూ రైతులు ఈ దీనస్థితికి రావడానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. కాలుష్య కోరల్లో చిక్కుకున్న ఈ ప్రాంత రైతాంగం పక్షాన పోరాడుతానని రైతులకు భరోసా ఇచ్చారు. ఈయన వెంట గ్రామరైతులు సప్పిడి సంజీవరెడ్డి, సప్పిడి సందీప్‌రెడ్డి, బద్దం వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి ఉన్నారు.



వరి చేనును పరిశీలిస్తున్న కోదండరాం


కస్తూరిబా బాలికలకు
కాస్మోటిక్స్ కిట్


- నెలనెలా ఇచ్చే రూ.100లకు బదులుగా 15 రకాల వస్తువులు
- ఈ నెల నుంచే విద్యార్థినులకు పంపిణీ
- ఉమ్మడి జిల్లాలో లబ్ధిపొందనున్న 8 వేల మంది విద్యార్థినులు



సాక్షి, యాదాద్రి:

పాఠశాల విద్యార్థినుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం చర్యలను తీసుకుంటుంది. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదవుకుంటున్న విద్యార్థినులకు ఇక నుంచి కాస్మోటిక్ కిట్లు అందించనుంది. ఇది వరకు నెలనెలా ఇచ్చే రూ.100 బిల్లు సరిపోకపోవడంతో ప్రస్తుతం రూ.200లతో 15 రకాల వస్తువులు అందజేయనుంది. ఇందులో సబ్బులు, షాంపోలు, నూనెలు వంటి వస్తువులు అందజేయనున్నారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న 56 కేజీబీవీల్లో 8 వేల మంది విద్యార్థినులు విద్యనభ్యసిస్తున్నారు. జనవరి 1వ తేదీ నుంచి అన్ని కేజీబీవీల విద్యార్థినులకు కిట్లు అందజేయనున్నారు. శీతాకాలంలో ఉదయాన్నే చన్నీళ్ల స్నానం చేయడానికి విద్యార్థినులు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి వాటర్ హీటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అలాగే వినోదానికి విద్యాలయాల్లో కలర్ టెలివిజన్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.





కిట్‌లో ఉండే 15 రకాల వస్తువులు

స్నానపు సబ్బులు	4(75గ్రాములు)
బట్టల సబ్బులు	2(150గ్రాములు)
షాంపోలు	24(6ఎంఎల్)
కొబ్బరినూనె	01(175ఎంఎల్)
ఫేసియల్‌పౌడర్	01(50గ్రాములు)
టూత్‌పేస్ట్	01(100గ్రాములు)
టూత్‌బ్రష్‌ఫ్లెక్సీ	01(మీడియం)
టంగ్‌క్లీనర్ ప్లాస్టిక్	01(మీడియం)
తలదువ్వెన	01(మీడియం)
బొట్టుబిల్లలు	75నుంచి90(చిన్నవి)
నైలాన్‌రిబ్బన్లు	02(2.5మీటర్లు)
ఎలాస్టిక్‌ఎయిర్‌బ్యాండ్స్	02(మీడియం)
న్యాప్‌క్విన్స్	18
దోమల రిఫిల్	01(35ఎంఎల్)
హ్యాండ్‌వాష్ లోషన్	01(182ఎంఎల్)

త్వరగా అందజేయాలి..



ప్రతినెలా ఇచ్చే రూ.100 మాకు సరిపోవడం లేదు. దీనికి తోడు ఇంటి దగ్గర నుంచి రూ.100 తెచ్చుకుని సబ్బులు, కొబ్బరినూనె వంటి కాస్మోటిక్స్ కొనుగోలు చేస్తున్నాం. కిట్‌లో అన్ని రకాల సరుకులు ఇచ్చినట్లయితే మంచిగా ఉంటుంది. త్వరగా అందజేయాలి.

- శ్రీవిద్య, ఏడో తరగతి

15 రకాల వస్తువుల కిట్ అందజేస్తాం



విద్యార్థినులకు పారితోషికానికి బదులు ఈ నెల నుంచి 15 రకాల వస్తువులతో కూడిన కిట్స్‌ను పంపిణీ చేస్తాం. అంతే కాకుండా నూతనంగా ఏర్పడిన కేజీబీవీ మినహా అన్ని కేజీబీవీల్లో సోలార్ వాటర్ హీటర్ వసతి కల్పిస్తున్నాం. త్వరలో కిట్లను విద్యార్థినులకు అందజేస్తాం.

- రోహిణి, డీఈఓ, యాదాద్రిభువనగిరి

నైపుణ్యం పెంపొందించేందుకే శిక్షణ

మునుగోడు: చేనేత కార్మికుల్లో నైపుణ్యం పెంపొందించేందుకే కేంద్ర ప్రభుత్వం పీఎంకేవీవై ద్వారా శిక్షణ ఇస్తుందని పీవీఆర్ సిల్క్ పర్యవేక్షకుడు ఓబయ్య తెలిపారు. మునుగోడు చేనేత సహకార సంఘంలోని పలువురు కార్మికులకు ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకంలో భాగంగా కొద్దిరోజులుగా ఇస్తున్న శిక్షణలో పాల్గొన్న కార్మికులకు శుక్రవారం పరీక్షలు నిర్వహించారు. పరీక్షలను పర్యవేక్షించిన అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో చేనేత సహకార సంఘం ప్రధాన కార్యదర్శి మిర్యాల వెంకన్న, శిక్షకుడు కర్నాటి శ్రీహరి, ఆ సంఘం ఉపాధ్యక్షుడు సంగిశెట్టి పరమేష, జగన్నాథం, మేనేజర్ గణేష్ పాల్గొన్నారు.

ఉద్యోగ సంఘం నాయకులు బాధ్యతగా వ్యవహరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సుదర్శన్

నల్లగొండ టౌన్: ఉద్యోగ సంఘాల నాయకులు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా వైద్య, ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.సుదర్శన్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఆ సంఘం జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, జిల్లా అధ్యక్షుడిగా కొంపెల్లి మత్స్యగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మంచిరాజు శ్రీకాంత్, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్‌గా చెరుకు శంకర్, జిల్లా కోఆర్డినేటర్‌గా జి.లూర్థుమేరి, కోశాధికారిగా జి.పద్మ, అసోసియేట్ అధ్యక్షుడిగా పి.మేరి, ఉపాధ్యక్షుడిగా పి.సుచరిత, రోజారమణి, చీఫ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎం.వినోదుకుమార్, వి.గంగాధర్, కె.ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా రేణుక, శ్రీదేవి, ధనమ్మ, జ్యోతిరాణి, అద్దంకి జ్యోతి, నాగమణి, పద్మ, మల్లేశం, వెంకటేశం, నర్సమ్మను ఎన్నుకున్నారు.

'వ్యవసాయానికి 24 గంటల కరెంట్ వద్దు'



రైతు సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

నల్లగొండ రూరల్: వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్ సరఫరా అవసరం లేదని టీజేఏసీ జిల్లా కన్వీనర్ పన్నాల గోపాల్‌రెడ్డి అన్నారు. రైతు అధ్యయన యాత్రలో భాగంగా శుక్రవారం నల్లగొండ మండలం అప్పాజిపేటలో రైతుల సమస్యలను తెలుసుకుని మాట్లాడారు. తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు, సమస్యలు పెరిగిపోయాయని చెప్పారు. 24 గంటల కరెంట్‌లో భూగర్భ జలాలు పూర్తిగా తగ్గి తాగునీటికి కటకట ఏర్పడుతుందని తెలిపారు. మోటార్లు కూడా నీరు లేక కాలిపోతాయని చెప్పారు. 12 గంటల కరెంట్ సరఫరా సరిపోతుందని రైతులు అభిప్రాపడుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ సురేందర్, బుచ్చిరెడ్డి, వీరానాయక్, అశోక్ కుమార్, నర్సింహాచారి, నగేశ్, అయోధ్య, చారి, సైదులు ఉన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న షేక్ బాబా

తిప్పర్తి(నల్లగొండ): బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాబా తెలిపారు. శుక్రవారం తిప్పర్తిలో ఆయన బీజేపీ జెండాను ఆవిష్కరించి, పార్టీ మండల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన పలువురు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పోలగోని సర్వయ్య, పల్లె ప్రకాశ్, కోటిరెడ్డి, గడ్డం వెంకట్‌రెడ్డి, పల్లె కృష్ణ, కిరణ్, వంగూరి రవి, రాధకృష్ణ, శ్రీను, వడ్డెపల్లి శ్రీనివాసరెడ్డి, పరుశ రాములు, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో మిస్టర్ తెలంగాణ బాడీ బిల్డింగ్ పోటీలు

- ప్రారంభించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- పోటీల్లో పాల్గొన్న ఉమ్మడి 10 జిల్లాల నుంచి 140 మంది బిల్డర్స్



భువనగిరి జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన బాడీ బిల్డింగ్ పోటీల్లో పాల్గొన్న బిల్డర్లు

భువనగిరి: భువనగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం సాయంత్రం పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిస్టర్ తెలంగాణ బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రారంభించారు. పోటీల్లో ఉమ్మడి పది జిల్లాల నుంచి సుమారు 140 మంది బిల్డర్స్ పాల్గొన్నారు. 10 కేటగిరిల్లో 55 నుంచి 100ప్లస్ కేజీల విభాగాల్లో బిల్డర్స్ తమ బాడీ బిల్డింగ్‌ను ప్రదర్శించారు. ఒక్కో కేటగిరిలో ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించిన వారు మార్చి 24 నుంచి 27వరకు మహారాష్ట్రలోని పూణెలో జరగనున్న మిస్టర్ ఇండియా పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన యాదాద్రిభువనగిరి జిల్లాలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. అనంతరం సినీనటుడు సుమన్ మాట్లాడుతూ బాడీ బిల్డింగ్‌తో శారీరక ధృడత్వాన్ని పెంపొందించుకోవడంతోపాటు ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. గతంలో నగరాలకు మాత్రమే పరిమితమైన బాడీ బిల్డర్స్ ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లోనూ ఉంటున్నారని తెలిపారు. త్వరలో సీఎం కేసీఆర్‌తో కలిసి తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ స్థాపించే విధంగా కృషి చేస్తామన్నారు. జిల్లాలో బాడీ బిల్డింగ్ ఏర్పాటుకు ఎమ్మెల్యే సహకరించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య, కౌన్సిలర్లు, నిర్వాహకులు హిరేకార్ రమేశ్, నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బాడీ బిల్డింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు విజయ్‌కుమార్, కార్యదర్శి ఎస్.మోహన్‌రావుతోపాటు మిస్టర్ వరల్డ్ మోతిశ్యామ్ అలీఖాన్, మిస్టర్ ఏసియా, సంతోష్‌కుమార్‌తోపాటు జాతీయ, అంతర్జాతీయ జడ్జీలు పాల్గొన్నారు. రాత్రి పొద్దుపోయేంతా వరకు ఈపోటీలు కొనసాగాయి.

పెద్దసంఖ్యలో తరలివచ్చిన ప్రేక్షకులు

భువనగిరిలో నిర్వహించిన బాడీబిల్డింగ్ పోటీలను చూసేందుకు స్థానికులతోపాటు, భువనగిరి పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో యువకులు తరలివచ్చారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన బాడీ బిల్డర్స్‌తోపాటు తమ వెంట వచ్చిన కుటుంబ సభ్యులు, స్నేహితులతో మైదానం కళకళలాడింది.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, పక్కన సుమన్



విన్నర్‌గా రాహుల్‌ను ప్రకటిస్తున్న నిర్వాహకులు



పోటీలను తిలకిస్తున్న ప్రజలు

వెండితెర



హలో : నవ్య
ఎంసీఏ : కిశోర్
ఒక్కక్షణం : తేజా మూవీమ్యాక్స్
2 కంట్రీస్ : అలంకార్
ప్రాజెక్టు–2 : తిరుమల(వీఆర్డీఆర్)

24 గంటల కరెంటు వద్దు

ఆత్మకూర్(ఎస్) : ప్రభుత్వం వ్యవసాయానికి అందిస్తున్న 24 గంటల కరెంటుతో బోర్లు, బావులు అడుగంటిపోతున్నాయని, కొద్దోగొప్పో నాటుపెట్టిన పొలాలు పారే పరిస్థితి లేదని మండల పరిధిలోని కందగట్ల గ్రామ రైతులు శుక్రవారం సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహించారు. విద్యుత్ సిబ్బందితో వాగ్వావాదానికి దిగారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ వ్యవసాయానికి 12 గంటల కరెంటును విడతలవారిగా ఇస్తే సరిపోతుందన్నారు. తమకు 24 గంటల కరెంటు అవసరం లేదన్నారు. కార్యక్రమంలో రైతులు తిరుగుడు యాదగిరి, సకినాల వెంకన్న, చక్రయ్య, రాములు, వెంకటరెడ్డి, లింగయ్య, నాగయ్య తదితరులున్నారు.



సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

నేడు బస్సుయాత్ర

భానుపురి : పూలే అంబేద్కర్ ప్రచార బస్సు యాత్ర శనివారం సూర్యాపేటకు చేరుకుంటున్న సందర్భంగా స్థానిక రైతుబజారు వద్ద సభ నిర్వహిస్తున్నట్లు టీమాస్ జిల్లా చైర్మన్ వసంత సత్య నారాయణపిళ్లై, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సట్టు నాగయ్య శుక్రవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు.

యువజన సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

ఆత్మకూర్(ఎస్) : మండల పరిధిలోని ముక్కుడుదేవులపల్లి గ్రామంలో ప్రగతి యువజన సంఘం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోడి ఉదయ్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా ఇరుగు సుధీర్, ఉపాధ్యక్షుడిగా బొల్లికొండ సాయిలతో పాటు సారగుండ్ల దేవేందర్, ఇరుగు కరుణాకర్, మధు, కోడి ఉపేందర్‌లను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ప్రగతి యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఇరుగు అనిల్‌కుమార్ తదితరులున్నారు.

ప్రజాసమస్యలపై టీమాస్ సర్వే

దురాజ్‌పల్లి : టీ మాస్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని 21వ వార్డులో ఇందిరా నగర్‌లో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీ మాస్ నాయకులు ముల్కలపల్లి రాములు, వసంత సత్యనారాయణ పిల్లై, మల్లు లక్ష్మి, ఖాలెద్ అమ్మద్, మట్టిపల్లి సైదులు, కోట గోపి, ఎల్గూరి జ్యోతి, పుల్లయ్య, వెంకన్న, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడి మృతి

సూర్యాపేటరూరల్ : మండలంలోని కేసారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త నిమ్మన గోటి బక్కయ్య (70) అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం ఆయన మృతదేహాన్ని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పటేల్ రమేష్‌రెడ్డి సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు.

రేషన్ కార్డులు ఇవ్వాలి

ఆత్మకూర్(ఎస్) : మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో టీమాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో దండా వెంకట్‌రెడ్డి, అప్పయ్య, చక్రయ్య, నారాయణమ్మ, భాగ్యమ్మ, ఎల్లమ్మ ఉన్నారు.

పత్రికా రంగంలో విలువలను కాపాడాలి

సూర్యాపేట : పత్రికారంగంలో విలువలను కాపాడుకునేందుకు నిరంతరం ప్రయత్నించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక అన్నారు. శుక్రవారం సూర్యాపేట టైమ్స్ దినపత్రిక క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమాజంలో భిన్నవర్గాల మధ్య సమన్వయం సాధించడం, ప్రజలను ఏకీకృతం చేయడం పత్రికల బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు గండూరి ప్రకాష్, ఎడిటర్ డేగల జనార్దన్, మేనేజర్ నవీన్‌కుమార్, లక్ష్మయ్య, జాని, అశోక్, మధు, సతీష్, నగేష్ తదితరులున్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేయాలి

ఆత్మకూర్(ఎస్) : ఉపాధ్యాయ సంఘాలు తమ హక్కుల సాధనతో పాటు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యారంగ అభివృద్ధి కృషిచేయాలని మండల విద్యాధికారి ధారాసింగ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నెమ్మికల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష , కార్యదర్శులు మందడి అశోక్‌కుమార్, జానయ్య, జిల్లా గౌరవాధ్యక్షుడు పేరం ముత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కె సుబాని, ఎం శ్యాం, రాధాక్రిష్ణ, భాస్కర్‌రెడ్డి, సైదులు, గోపాల్, ప్రసాద్, నవీన్‌రెడ్డి, రియాత్‌అలీ తదితరులున్నారు.

కలకలం రేపిన క్షుద్ర పూజలు!

చివ్వెంల : కుడకుడ గ్రామ శివారులోని శ్మశాన వాటిక పక్కన మూడు రహదారులు కలిసే ప్రాంతంలో నల్లకోడిని బలిచ్చి. కుంకుమ, పసుపు నిమ్మకాయలతోపాటు వండిన అన్నం తీసుకువచ్చి కొందరు గుర్తుతెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి అక్కడే వదిలి వెళ్లారు. శుక్రవారం వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లే రైతులు, గ్రామస్తులు అది చూసి భయాందోళనకు గురయ్యారు. అక్కడ క్షుద్ర పూజలు జరిగాయేమోనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ పూజలు జరిగిన ప్రదేశం పక్కనే ఇంటిగ్రేటెడ్ హాస్టల్, ఎస్సీ, బీసీ జిల్లా అభివృద్ధి శాఖ కార్యాలయాలు ఉన్నాయి. కలెక్టరేట్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన స్థలానికి గ్రామం నుంచి వెళ్లే రహదారిలో ఇలాంటి పూజలు చేసిన వారిని గుర్తించి పోలీసుల వారిపై చట్టరిత్యా చర్య తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



మూడురోడ్ల కూడలిలో పడిఉన్న వస్తువులు

వైభవంగా అధ్యయనోత్సవాలు

చివ్వెంల : మండల పరిధిలోని వల్లభాపురం ఆవాసం ఉండ్రుగొండ గిరిదుర్గంలో వెలసిన శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి అధ్యయనోత్సవాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పరమపదోత్సవం, తిరువంజనము, తిరువాయి ముడి సేవాకాలం, ఉపదేశన తిరుమలై సేవాకాలం, అనంతరం తిర్థ ప్రసాద గోష్టి నిర్వహించారు. ఈకార్యక్రమంలో అర్చకులు కృష్ణమాచార్యులు, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చకిలం కృష్ణకుమార్, ఆదుర్తి రామయ్య, పాండు రంగచారి, మధుసూదన్, గోపాలకృష్ణ తదితరులున్నారు.



స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

అల్పాహారానికి దాత వితరణ

చివ్వెంల : కుడకుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందించేందుకు సూర్యాపేట పట్టణానికి చెందిన బద్దం అశోక్‌రెడ్డి ముందుకొచ్చారు. జనవరి నుంచి పదో తరగతి పరీక్షలు పూర్తయ్యే దాకా విద్యార్థులకు అయ్యే స్నాక్స్ ఖర్చును భరించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు.



స్నాక్స్ అందిస్తున్న ఉపాధ్యాయులు

Zone Guide

7న అయుత దీక్ష

చివ్వెంల : నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7 వ తేదీన గజ్వేల్‌లో చేపట్టిన అయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని టీఎస్‌పీఎస్‌ఈయూ మండల అధ్యక్షుడు ఎల్కా క్రిష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆసంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రవీందర్, కోశాధికారి దిలీప్‌కుమార్, నవీన్‌కుమార్, సురేష్‌కుమార్, కమల, రాజ్యలక్ష్మి తదితరులున్నారు.

ఆత్మకూర్(ఎస్) : గజ్వేల్‌లో ఈనెల 7న జరిగే అయుత ధర్మదీక్షకు ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ సూర్యాపేట డివిజన్ అధ్యక్షుడు నేరేళ్ల దేవయ్య కోరారు. శుక్రవారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని తహసీల్దారు, ఎంపీడీఓ, ఎంఈఓ, పోలీస్‌స్టేషన్లలో ధర్మదీక్ష కరపత్రాలను పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. ఆయన వెంట సోమయ్య, మండలాధ్యక్షుడు మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ, కోశాధికారి ఖాసీం, చౌదరిరెడ్డి, ఏడుకొండలు, షఫీ, శ్రీనివాసరెడ్డి తదితరులున్నారు.

10న రాష్ట్ర కమిటీ సమావేశం

భానుపురి : హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈనెల 10న జరిగే టీఎస్ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల రాష్ట్ర కమిటీ సమావేశానికి రిటైర్డ్ ఉద్యోగులు తరలిరావాలని ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డిపో కార్యదర్శి ఈదుల శంకరయ్య శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమానికి రోడ్డు రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.

7న ఉచిత మెగా వైద్యశిబిరం

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని చెట్లముకుందాపురం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ నెల 7న సూర్యతేజ యూత్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు అడ్వకేట్ మిర్యాల మంగయ్యగౌడ్ శుక్రవారం తెలిపారు. శిబిరంలో గుండె, రక్తపరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట మోదాల వెంకటేశ్వర్లు, అన్నదేవర అంజయ్య, మిర్యాల కృష్ణయ్య గౌడ్ తదితరులున్నారు.

ఇంటర్వ్యూ

కోటేశ్వర్‌రావు
అంశం : విద్యుత్
ఏఈ



ఆత్మకూర్(ఎస్) :

ప్రశ్న : మండలంలో విద్యుత్ సరఫరా ఏవిధంగా ఉన్నది?

జవాబు : మండలంలో విద్యుత్‌ను ఇళ్లకు నిరంతరాయంగా అందిస్తున్నాము. వ్యవసాయానికి జనవరి 1 నుంచి 24 గంటలు అందిస్తున్నాము.

ప్రశ్న : మండల వ్యాప్తంగా ఎన్ని వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి?

జవాబు : 8వేల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి.

ప్రశ్న : గ్రామపంచాయతీల్లో వీధీలైట్లతో విద్యుత్ దుబారా అవుతున్నది. దాని నివారణకు ఏ చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు : విద్యుత్ దుబారా కాకుండా ప్రత్యేక లైన్ ఏర్పాటు చేస్తున్నాం. సాయంత్రం పూట మాత్రమే లైట్లు వెలిగేలా చర్య తీసుకుంటాం.

ప్రశ్న : నూతన విద్యుత్ మీటర్లు ప్రజలకు అందిస్తున్నారా?

జవాబు : రూ.125 కే నూతన మీటర్లు అందిస్తున్నాం..అందులో మీటర్‌తో పాటు విద్యుత్‌వైరు,బోర్డు,రెండు బల్బులు అందిస్తాం.

ప్రశ్న : ఆటో మోటిక్‌స్టార్టర్లపై ఏం చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు : ఆటోమోటిక్ స్టార్టర్లు తొలగించాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.

లక్ష్యాల సాధనకు దేశం అమలు చేసే నిబంధనల రాజపత్రం



బొమ్మనబోయిన శ్రీనివాస్,
సీనియర్ ఫ్యాకల్టీ, హన్మకొండ



స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం

పరిచయం: రాజ్యం మనుగడకు ప్రధాన ఆధారం.. రాజ్యాంగం. ప్రతి ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగం అత్యవసరం. ఒక దేశ ప్రభుత్వ యంత్రాంగ రథచక్రాలు సాఫీగా సాగేందుకు రాజ్యాంగ సూత్రాలు మార్గదర్శకాలుగా పనిచేస్తాయి. రాజ్యాంగం అంటే.. దేశ పాలనా స్వభావం, లక్ష్యాల సాధన కోసం దేశం అమలు చేసే నిబంధనల రాజపత్రం. ప్రజల ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు, ఆసక్తులు, ఆదర్శాలను రాజ్యాంగం ప్రతిబింబిస్తుంది. స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణాన్ని, రాజ్యాంగ సభ ఉద్దేశాలను, భారత రాజ్యాంగ విశిష్ట లక్షణాలను ఈ పాఠం స్థూలంగా వివరిస్తుంది. ఈ పాఠ్యాంశ అధ్యయనం ద్వారా విద్యార్థులు భారత రాజ్యాంగ ప్రాథమిక స్వరూపాన్ని సంపూర్ణంగా అవగాహన చేసుకుంటారు.

- బ్రిటీష్ సామ్రాజ్యవాద, వలసవాద పాలన నుంచి భారతదేశం 1947, ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందింది. అయితే స్వాతంత్ర్యానికి ముందే స్వతంత్ర భారత ప్రభుత్వ పాలనా విధానాల రూపకల్పన (రాజ్యాంగం) అవసరాన్ని గుర్తించారు. అందులో భాగంగా రాజ్యాంగ రచనకు 389 మంది మేధావులతో 1946, ఆగస్టులో రాజ్యాంగ సభ (పరిషత్తు) ఏర్పడింది. వీరిలో 292 మంది వివిధ రాష్ట్రాల నుంచి, 93 మంది స్వదేశీ సంస్థానాల నుంచి, 4 గురు చీఫ్ కమిషనర్ (కేంద్రపాలిత) ప్రాంతాల నుంచి ఎన్నికయ్యారు. రాజ్యాంగ సభకు ఎన్నికైన వారిలో వివిధ వర్గాలు, ప్రాంతాలు, పార్టీలకు చెందినవారు ఉన్నారు. రాజ్యాంగ సభకు ఎన్నికైన వారిలో 26 మంది షెడ్యూల్డ్ కులాలకు చెందినవారితోపాటు 9 మంది మహిళలు కూడా ఉన్నారు. మెజార్టీ సభ్యులు మాత్రం భారత జాతీయ కాంగ్రెస్‌కు చెందినవారు కాగా, తర్వాత స్థానంలో ముస్లింలీగ్ పార్టీకి చెందినవారు ఉన్నారు. అయితే 1947, ఆగస్టు 14న దేశ విభజన జరిగి పాకిస్తాన్ ఆవిర్భవించింది. దాంతో పాకిస్తాన్‌కు చెందిన 90 మంది సభ్యులు తగ్గి, రాజ్యాంగ సభ సభ్యుల సంఖ్య 299కు చేరింది. రాజ్యాంగ సభ సభ్యులంతా ప్రజలతో ప్రత్యక్షంగా ఎన్నికవ్వలేదు. అయినప్పటికీ దేశ ప్రజలందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని రాజ్యాంగాన్ని రచించారు. రాజ్యాంగ సభ అధ్యక్షుడిగా బాబూ రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు.

ముఖ్యాంశాలు

- రాజ్యాంగంలో పొందుపరచాల్సిన వివిధ అంశాల అధ్యయనానికి కొన్ని కమిటీలను ఏర్పాటు చేశారు. వాటిలో రాజ్యాంగ ముసాయిదా (డ్రాఫ్టింగ్) కమిటీ అతి ముఖ్యమైంది. దీన్ని 1947, ఆగస్టు 29న ఏర్పాటు చేశారు. డా.బి.ఆర్.అంబేద్కర్ నాయకత్వంలోని 6 గురు సభ్యులు గల ఈ కమిటీ రాజ్యాంగ సభ సమావేశాల చర్చల ఆధారంగా రాజ్యాంగాన్ని రూపొందించింది. రాజ్యాంగం 1949, నవంబర్ 26న రాజ్యాంగ సభతో ఆమోదం పొంది 1950, జనవరి 26 నుంచి పూర్తిగా అమల్లోకి వచ్చింది. దీనికి గుర్తుగా ఏటా జనవరి 26న గణతంత్ర (రిపబ్లిక్) దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం.
- ముసాయిదా రాజ్యాంగంలో 315 అధికరణలు, 8 షెడ్యూళ్లు ఉండగా, రాజ్యాంగం ఆమోదం పొందే సమయానికి 395 అధికరణలు, 8 షెడ్యూళ్లు ఉన్నాయి. తర్వాత కాలంలో రాజ్యాంగానికి వివిధ సవరణలు చేయడంతో రాజ్యాంగ అధికరణల సంఖ్య 448కు, షెడ్యూళ్ల సంఖ్య 12కు చేరుకున్నాయి. రాజ్యాంగ రచనకు 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల సమయం పట్టింది.
- ప్రపంచంలో రెండు రకాల ప్రభుత్వాలు ఉన్నాయి. అవి.. పార్లమెంటరీ తరహా ప్రభుత్వ వ్యవస్థ, అధ్యక్ష తరహా ప్రభుత్వ వ్యవస్థ. ఇండియాలో మొదటి పద్ధతి అమల్లో ఉంది. రెండో తరహా వ్యవస్థకు అమెరికా మంచి ఉదాహరణ.
- ఏకీకృత విధానం (ఏకకేంద్ర), సమాఖ్య విధానమనే రెండు రకాల రాజ్యాంగ రూపాలు ఉన్నాయి. భారత రాజ్యాంగం.. సమాఖ్య లక్షణాలతోపాటు ఏకీకృత లక్షణాలు కూడా కలిగుంది. భారతదేశ రాజ్యాంగంలో అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా దేశాల రాజ్యాంగాల్లో ఉన్న మంచి సమాఖ్య లక్షణాలు లేవు. అదే సమయంలో బ్రిటన్‌లో ఉన్న పూర్తి ఏకీకృత లక్షణాలు కూడా లేవు.
- భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం.
- భారత రాజ్యాంగం అంటరానితనాన్ని నిషేధించింది. సమాజంలోని అన్ని వర్గాలు సమానంగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను కల్పించారు.
- పరిస్థితులకు అనుగుణంగా నిబంధనల ప్రకారం రాజ్యాంగాన్ని సవరించొచ్చు. 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ ప్రవేశికలో 'సామ్యవాదం, లౌకికత్వం, సమగ్రత' పదాలను చేర్చారు. ఇది రాజ్యాంగ ప్రవేశికకు చేసిన ఏకైక సవరణ.
- కేశవానంద భారతి వర్సెస్ కేరళ (1973) కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ మౌలిక సూత్రాల గురించి ప్రస్తావించింది. వీటిని సవరించే అధికారం పార్లమెంట్‌కు లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

4 మార్కుల ప్రశ్న

1. రాజ్యాంగంలో మౌలిక సూత్రాలుంటాయి. అయితే ప్రజలు వ్యవస్థతో తలపడినప్పుడే సామాజిక మార్పు వస్తుంది. ఈ వ్యాఖ్యతో మీరు ఏకీభవిస్తారా? మీ కారణాలను పేర్కొనండి?
(సమకాలీన అంశాలపై ప్రతిస్పందన – ప్రశ్నించడం)

జ: పై వ్యాఖ్యతో నేను పూర్తిగా ఏకీభవిస్తాను. ఏ దేశ రాజ్యాంగంలోఅయినా కొన్ని మౌలిక సూత్రాలుంటాయి. అవి.. రాజ్యాంగ స్వరూపాన్ని, ఉద్దేశాలను ప్రతిబింబిస్తాయి. రాజ్యాంగ ప్రవేశికలో పొందుపర్చిన మౌలిక సూత్రాల లక్ష్యాలకు అనుగుణంగా వ్యవస్థలో మార్పులు రావాలి. దీంతోపాటు ప్రజల ఆకాంక్షలు నెరవేరాల్సిన అవసరం కూడా ఉంది. ప్రజలు రాజ్యాంగ పద్ధతిలో వ్యవస్థతో తలపడినప్పుడే ఈ సామాజిక మార్పు సాధ్యమవుతుంది. నేను ఈ వాస్తవాలతో ఏకీభవించడానికి కారణాలు..

- దేశ సార్వభౌమాధికారం ప్రజల చేతిలో ఉంటుంది. ప్రజలే పాలకులు, ప్రజల కోసం ప్రజలే చట్టాలు చేసుకుంటారు. ప్రజలతో కూడిందే వ్యవస్థ. ఇలాంటి వ్యవస్థలో అభివృద్ధి పూర్వక మార్పులకు ప్రజలు సిద్ధపడాలి.
- లౌకిక, సామ్యవాద సూత్రాలు జాతీయ సమైక్యతను, ప్రజల సంక్షేమాన్ని పెంపొందిస్తాయి. పాలనా వ్యవస్థ వీటిని అమలు చేయాలి. ప్రజలు జాగరూకులై అభివృద్ధి ఫలాలను అందుకోవాలి. పాలనా వ్యవస్థ ప్రజల కోరికలు, ఆకాంక్షలను పట్టించుకోనప్పుడు ప్రజలే ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి.
- రాజ్యాంగ సూత్రాల ప్రకారం పౌరులందరికీ సామాజిక, ఆర్థిక రాజకీయ న్యాయాన్ని అందించాలి. అలాగే పౌరుల్లో సమానత్వం, సౌభ్రాతృత్వాలను పెంపొందించాలి. వీటి ఆధారంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రజల జీవితాల్లో ఫలప్రదమైన మార్పులు సంభవిస్తాయి. తద్వారా సామాజిక మార్పును ఆశించవచ్చు.
- రాజ్యాంగ మౌలిక సూత్రాలను పాలనా వ్యవస్థ విస్మరించినప్పుడు ప్రజలు సమూహంగా ఏర్పడి సామాజిక వ్యవస్థలో మార్పు కోసం ప్రజాప్రతినిధులతో కూడిన పాలనా వ్యవస్థతో తలపడాల్సి వస్తుంది. రాజ్యాంగం కూడా దీన్నే కోరుకుంటుంది. పాలనా వ్యవస్థకు సామాజిక వ్యవస్థే ఆధారం.

2 మార్కుల ప్రశ్నలు

1. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామాలకు ఎలాంటి స్వయంప్రతిపత్తి కల్పించారో తెలపండి.
(సమాచార సేకరణ నైపుణ్యం)

జ: భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లో పేర్కొన్న 40వ ప్రకరణ.. పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటు, గ్రామాలకు స్వయం పాలనాధికారాల గురించి ప్రస్తావించింది. దానికి అనుగుణంగా పార్లమెంట్ 1992లో 73వ రాజ్యాంగ సవరణ చేసింది. ఇది 1993, ఏప్రిల్ 24 నుంచి అమల్లోకి వచ్చింది. 73వ రాజ్యాంగ సవరణ.. గ్రామ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తిని కల్పించింది. దీంతోపాటు గ్రామ స్వయంపాలనకు అవసరమైన అధికారాలు, విధులు, బాధ్యతలను పంచాయతీ వ్యవస్థలకు కల్పించింది. వాటిలో ముఖ్యమైనవి.. గ్రామసభ ఏర్పాటు, ప్రత్యక్ష ఎన్నికలు, సీట్ల రిజర్వేషన్, మూడంచెల వ్యవస్థ, రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు, నిర్దేశిత పదవీకాలం తదితరాలు.

2. భారత్, అమెరికా సమాఖ్య వ్యవస్థల మధ్య ముఖ్య భేదాలను పేర్కొనండి. *(విషయావగాహన)*

జ: అమెరికా, ఇండియాల్లో సమాఖ్య వ్యవస్థ అమల్లో ఉంది. ఈ దేశాల్లో అనుసరిస్తున్న సమాఖ్య విధానాల్లో స్పష్టమైన తేడాలున్నాయి. అవి..

భారత సమాఖ్య వ్యవస్థ: 1. ఏక పౌరసత్వం, ద్వంద్వ ప్రభుత్వాలు, ఏక న్యాయ వ్యవస్థ, 2. సివిల్, క్రిమినల్ చట్టాల్లో సారూప్యత, ఏక విధానం, 3. అఖిల భారత సర్వీసులు.

అమెరికా సమాఖ్య వ్యవస్థ:
1. ద్వంద్వ పౌరసత్వం, ద్వంద్వ ప్రభుత్వాలు, ప్రత్యేక న్యాయ వ్యవస్థలు. 2. చట్టాల్లో సారూప్యత, ఏక విధానం లేదు 3. ప్రత్యేకంగా వేర్వేరు సర్వీసులు.

3. అధ్యక్ష తరహా, పార్లమెంటరీ తరహా వ్యవస్థల మధ్య తేడా ఏమిటి?

జ: అధ్యక్ష తరహా వ్యవస్థ: దేశ పరిపాలనాధికారాలన్నీ అధ్యక్షుడి చేతిలోనే ఉండే ప్రభుత్వ వ్యవస్థ. అధ్యక్షుణ్ని ప్రభుత్వాధినేత, దేశాధినేత అని కూడా పిలుస్తారు. అధ్యక్షుడు ప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణాధికారిగా ఉంటాడు. **ఉదా:** అమెరికా

పార్లమెంటరీ తరహా వ్యవస్థ: పార్లమెంట్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా మెజారిటీ సీట్లు పొందిన పార్టీ లేదా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. ప్రభుత్వ కార్యనిర్వాహక అధికారాలను మంత్రిమండలి నిర్వర్తిస్తుంది. ఈ విధంగా శాసననిర్మాణ శాఖ, కార్యనిర్వాహక శాఖల అధికారాల సమన్వయంతో కూడిన వ్యవస్థను పార్లమెంటరీ తరహా ప్రభుత్వ వ్యవస్థ అంటారు. మంత్రిమండలి నాయకుడిని ప్రధానమంత్రి అంటారు. ఆయనే ప్రభుత్వాధినేతగా ఉంటారు. ఆయన సలహాలు, సూచనల మేరకే దేశాధినేత అయిన అధ్యక్షుడు (రాష్ట్రపతి) నడచుకోవాల్సి ఉంటుంది. ఈ వ్యవస్థలో వాస్తవ కార్యనిర్వాహణాధికారి ప్రధానమంత్రి.
ఉదా: బ్రిటన్, ఇండియా

1 మార్కు ప్రశ్నలు

1. రాజ్యాంగ ముసాయిదా సంఘం అంటే ఏమిటి? దాని చైర్మన్ ఎవరు?

జ: రాజ్యాంగ సభ నియమించిన వివిధ కమిటీల నివేదికలపై రాజ్యాంగ సభ తీసుకున్న నిర్ణయాల సారాంశం ఆధారంగా రాజ్యాంగాన్ని రూపొందించే మేధావుల బృందం (కమిటీ). భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ డా.బి.ఆర్. అంబేద్కర్.

2. రాజ్యాంగ ప్రవేశిక అంటే ఏమిటి?

జ: రాజ్యాంగ స్థూల స్వరూపాన్ని క్లుప్తంగా పరిచయ వాక్యాలతో చెప్పే పత్రమే రాజ్యాంగ ప్రవేశిక. ఇది రాజ్యాంగ మౌలిక సూత్రాలను తెలుపుతోంది. దీన్ని రాజ్యాంగానికి దర్పణంగా, ముందుమాటగా కూడా పేర్కొంటారు.

3. ఏకీకృత విధానం, సమాఖ్య విధానం మధ్య ప్రధానమైన తేడా ఏమిటి?

జ: ఏకీకృత విధానం: దేశ పాలనాధికారాలన్నీ కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉండటం. ఇది ఏకకేంద్ర ప్రభుత్వ వ్యవస్థ ముఖ్య లక్షణం. **ఉదా:** బ్రిటన్.
సమాఖ్య విధానం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాలు స్పష్టంగా విభజితమై ఉండటం.
ఉదా: అమెరికా, ఇండియా మొదలైనవి.

4. ఉమ్మడి జాబితా అంటే ఏమిటో తెలపండి.

జ: ఉమ్మడి జాబితా: కేంద్రానికి, రాష్ట్రాలకు ఉమ్మడిగా గల అధికారాలను తెలిపే అంశాల జాబితాను ఉమ్మడి జాబితా అంటారు. సమాఖ్య వ్యవస్థలో కేంద్రం, రాష్ట్రాల మధ్య చట్టాలు చేసే అధికారాలు విభజితమై ఉంటాయి. **ఉదా:** భారత రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలో 47 అంశాలను పేర్కొన్నారు.

5. రాజ్యాంగ సవరణ అంటే ఏమిటి?

జ: రాజ్యాంగబద్ధంగా దేశ మౌలిక రాజ్యాంగంలో చేసే అవసరమైన మార్పునే రాజ్యాంగ సవరణ అంటారు. సవరణ అంటే రాజ్యాంగంలో అప్పటికే ఉన్న అధికరణలను తొలగించవచ్చు లేదా మార్చవచ్చు, కొత్తవాటిని చేర్చవచ్చు. దేశాభివృద్ధికి అవసరమైన రాజ్యాంగ సవరణలను చట్టసభలు ఆమోదిస్తాయి.

శనివారం | జనవరి | 6 | 2018 సాక్షి

‘నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను’



మగ్గం వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
నాగార్జున ప్రభుత్వ డిగ్రీ
కళాశాల, నల్లగొండ

పోటీ పరీక్షల ప్రత్యేకం
వరల్డ్ హిస్టరీ



మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో ‘అక్షరాజ్య కూటమి’లోని దేశాలేవి?
1) నార్వే, స్వీడన్, డెన్మార్క్
2) ఇటలీ, జర్మనీ, జపాన్
3) అమెరికా, చైనా, స్పెయిన్
4) రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్

2. ‘కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా’ తొలి సమావేశం ఎక్కడ జరిగింది?
1) బీజింగ్ 2) నాన్‌కింగ్
3) షాంఘై 4) పెకింగ్

3. ఇటలీ ఏకీకరణోద్యమంలో కీలక పాత్ర పోషించిన గారీబాల్డీ ఎక్కడ జన్మించాడు?
1) నైస్ 2) టస్కనీ
3) సార్డీనియా 4) వెనిస్

4. ముస్తాఫ కెమాల్ పాషాకు ఉన్న బిరుదు అయిన ‘కెమాల్’ అంటే?
1) వేగు చుక్క 2) పరిపూర్ణుడు
3) రక్షకుడు 4) విమోచకుడు

5. కింది వాటిలో సరైన జత ఏది?
1) హిట్లర్ ఆత్మహత్య -1945
2) ఐక్యరాజ్య సమితి సచివాలయం – న్యూయార్క్
3) ఉదయించే సూర్యుడి భూమి – జపాన్
4) పైవన్నీ సరైనవే

6. అడాల్ఫ్ హిట్లర్ ఎవరి తత్వ సిద్ధాంతాలకు ప్రభావితుడయ్యాడు?
1) హిడెన్‌బర్గ్ 2) ముత్సుహిటో
3) జోసెఫ్ గోబెల్స్ 4) నీషి

7. కింది వాటిలో నల్లమందు యుద్ధాలు ఏయే దేశాల మధ్య జరిగాయి?
1) చైనా – బ్రిటన్
2) జర్మనీ – ఆస్ట్రియా
3) జపాన్ – అమెరికా
4) ఫ్రాన్స్ – ఇటలీ

8. ‘చైనా జాతి పిత’ అని ఎవరిని పిలిచారు?
1) సన్ యెట్ సేన్ 2) చౌ ఎన్ లై
3) చూటే 4) మావో సే టుంగ్

9. రెండో విక్టర్ ఇమ్మానుయేల్ ఏ ప్రాంత పాలకుడిగా కీర్తిగాంచి నిజాయితీపరుడైన రాజుగా ప్రసిద్ధి చెందాడు?
1) సార్డీనియా 2) ఫ్లారెన్స్
3) వెనిస్ 4) సెవాయ్

10. ‘నల్లచేయి’ అనే గుర్తు ఉన్న ‘నరోరా ఒబ్రానా సంస్థ’ ఏ దేశ విప్లవ సంస్థ?
1) బోస్నియా 2) సెర్బియా
3) ఆస్ట్రియా 4) మొరాకో

11. కౌంట్ కవూర్ స్థాపించిన పత్రిక ఏది?
1) పీపుల్స్ అబ్జర్వర్
2) ఇల్ రిసార్జిమెంటో
3) ఇస్క్రా 4) అవంతి

12. ‘మతం లేని రాజ్యం దిక్సూచి లేని నౌక లాంటిది’ అని అన్నదెవరు?
1) మెటర్నిక్ 2) ఆటోవాన్ బిస్మార్క్
3) మొదటి విలియం
4) నెపోలియన్ బోనాపార్టే

13. ఆస్ట్రియా యువరాజు ‘ఆర్చ్‌డ్యూక్ ఫెర్డినాండ్’ను ఎక్కడ హత్య చేశారు?
1) సరాజెవో 2) వార్సా
3) బెర్న్ 4) జెనీవా

14. ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ బోనా పార్టే ‘కంకార్డేట్’ అనే మత ఒప్పందం ఎవరితో చేసుకున్నాడు?
1) పోప్ 10వ లియో
2) పోప్ 6వ అలెగ్జాండర్
3) పోప్ 7వ పయస్
4) పోప్ 5వ పయస్

15. వర్సయిల్స్ సంధి సమావేశంలో పాల్గొన్న ఇటలీ ప్రధాన మంత్రి ఎవరు?
1) ఆర్లాండో 2) జార్జ్ క్లెమెన్సో
3) లాయిడ్ జార్జ్ 4) ఉడ్రో విల్సన్

16. ‘యుద్ధం ప్రష్యన్‌ల జాతీయ పరిశ్రమ’ అని అన్నదెవరు?
1) డాంటన్ 2) మిరాబూ
3) రాబిస్పియర్ 4) లఫాయితే

17. కింది వాటిలో జోసెఫ్ మాజినీ స్థాపించిన సంస్థ?
1) ఎర్ర చొక్కాల దళం
2) నల్ల చొక్కాల దళం
3) తుంగ్ మెంగ్ హుయి విప్లవ సంస్థ
4) యంగ్ ఇటలీ సంస్థ

18. జపాన్‌లో ‘షింటో’ ప్రాచీన మతం. ‘షింటో’ అంటే?
1) విప్లవ భూమి 2) పవిత్ర భూమి
3) దేవతల మార్గం
4) దైవ శాపగ్రస్థ దేశం

19. నెపోలియన్ బోనా పార్టే ఏ తేదీన జన్మించాడు?
1) 1769 ఆగస్టు 15
2) 1779 జనవరి 26
3) 1789 మార్చి 19
4) 1766 అక్టోబర్ 14

20. ‘ఆసియా ఆసియావాసులకే’ అనే నినాదం ఏ దేశానిది?
1) జపాన్ 2) చైనా
3) భారత్ 4) శ్రీలంక

21. నెపోలియన్ బోనాపార్టేకి సంబంధించి కింది వాటిలో సరైంది?
1) 1804లో ఫ్రాన్స్ చక్రవర్తిగా అధికారం చేపట్టాడు
2) రెండో జస్టీయన్‌గా కీర్తి పొందాడు
3) 1815లో వాటర్లూ యుద్ధం చేశాడు
4) పైవన్నీ సరైనవే

22. వ్యాపార నిమిత్తం చైనాలో అడుగుపెట్టిన తొలి ఐరోపావాసులు ఎవరు?
1) బ్రిటిషర్లు 2) ఫ్రెంచ్‌వారు
3) పోర్చుగీస్‌వారు 4) డచ్చీవారు

23. నెపోలియన్ బోనాపార్టే ‘భూఖండ విధానం’ ఏ దేశానికి వ్యతిరేకంగా చేపట్టాడు?
1) ప్రష్యా 2) ఇంగ్లండ్
3) రష్యా 3) ఆస్ట్రియా

24. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో 21 డిమాండ్‌ల పత్రాన్ని జపాన్ ఏ దేశానికి పంపింది?
1) ఇంగ్లండ్ 2) రష్యా
3) ఫ్రాన్స్ 4) చైనా

25. టర్కీ.. నానాజాతి సమితిలో ఎప్పుడు సభ్యత్వం పొందింది?
1) 1932 2) 1934
3) 1936 4) 1938

26. ‘బ్లడ్ అండ్ ఐరన్’ పాలసీ సృష్టికర్త ఎవరు?
1) జోసెఫ్ మాజినీ
2) డాక్టర్ సన్‌యేట్‌సేన్
3) ఆటోవాన్ బిస్మార్క్
4) మూడో నెపోలియన్

27. ‘స్త్రీ సంపూర్ణ వ్యక్తిత్వానికి మాతృత్వం ఎలాంటిదో, సంపూర్ణ వికాసానికి యుద్ధం అలాంటిది’ అని అన్నదెవరు?
1) లెనిన్ 2) స్టాలిన్
3) అడాల్ఫ్ హిట్లర్
4) బెనిటో ముస్సోలినీ

28. నానాజాతి సమితి సచివాలయం కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?
1) జెనీవా 2) న్యూయార్క్
3) బెర్లిన్ 4) మాస్కో

29. అడాల్ఫ్ హిట్లర్ స్థాపించిన ‘రహస్య పోలీస్ దళం’ ఏది?
1) రీచ్‌స్టాగ్ 2) థర్డ్ సెక్షన్
3) గెస్టాపో 4) ఆగ్‌పూ

30. నానాజాతి సమితిని ఎప్పుడు స్థాపించారు?
1) 1918 2) 1920
3) 1922 4) 1924

31. ‘ప్రాచ్య విజ్ఞాన కోశం’ అని ఏ దేశాన్ని పిలుస్తారు?
1) శ్రీలంక 2) జపాన్
3) చైనా 4) బర్మా

32. కింది వాటిలో అడాల్ఫ్ హిట్లర్ రాసిన గ్రంథం ఏది?
1) ఏప్రిల్ థీసిస్ 2) మీన్‌కాంఫ్
3) ద స్టడీ ఆఫ్ ఫిజికల్ కల్చర్
4) దాస్ కాపిటల్

33. బెనిటో ముస్సోలిని.. ఫాసిస్ట్ పార్టీని ఎక్కడ స్థాపించాడు?
1) వెనిస్ 2) మిలాన్
3) ఫ్లారెన్స్ 4) రోమ్

34. ‘కార్బోనరీ’ అంటే?
1) సంగీత బృందం 2) గ్రామీణ రైతులు
3) బొగ్గును కాల్చేవారు
4) యుద్ధ ఖైదీలు

35. ‘టర్కీ టర్కులకే’ అనే నినాదం ఇచ్చిందెవరు?
1) ఇస్మత్ ఇనోను
2) ముస్తాఫ కెమాల్ పాషా
3) అలీ ఫతేహి ఒక్యార్
4) జెనిటో జౌరజ్

36. ఐరోపా ఖండంలో వియన్నా కాంగ్రెస్ సమావేశం ఎప్పుడు జరిగింది?
1) 1815 2) 1817
3) 1819 4) 1821

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) ఫ్యూరర్ – అడాల్ఫ్ హిట్లర్
2) ఇల్‌డ్యూస్ – బెనిటో ముస్సోలిని
3) అటాటర్క్ – ముస్తాఫా కెమాల్ పాషా
4) పైవన్నీ సరైనవే

38. పెరల్ హార్బర్ సంఘటన ఏ తేదీన జరిగింది?
1) 1941 డిసెంబర్ 7
2) 1942 డిసెంబర్ 17
3) 1943 ఆగస్టు 16
4) 1944 మార్చి 19

39. ఫాసిస్ట్ పార్టీ చిహ్నాలు ఏవి?
1) సూర్యుడు, నాగలి
2) స్వస్తిక్, నక్షత్రం 3) పావురం, పులి
4) పుల్లల మోపు, గొడ్డలి

40. ‘ఇటలీ జాతీయోద్యమానికి ఆత్మ’ అని ఎవరిని పేర్కొంటారు?
1) మాజినీ 2) గారీబాల్డీ
3) కౌంట్‌కవూర్ 4) విన్సెంట్ జియోబర్టీ

41. చైనాలో ‘బాక్సర్ తిరుగుబాటు’ ఎప్పుడు జరిగింది?
1) 1900 2) 1902
3) 1904 4) 1906

42. కింది వాటిలో సరైన జత ఏది?
1) సమురాయ్ – సైన్యాధికార వర్గం (జపాన్)
2) మంచూ – చైనాను పాలించిన చివరి రాజవంశం
3) 20వ శతాబ్దపు కన్ఫ్యూషియస్ – సన్‌యెట్‌సేన్
4) పైవన్నీ సరైనవే

43. అడాల్ఫ్ హిట్లర్ తన ఆర్థికమంత్రిగా ఎవరిని నియమించాడు?
1) లియోపాల్డ్ 2) బెనెడెట్టి
3) షాట్ 4) వాన్‌రూన్

44. ‘మెయిజీ’ అంటే?
1) విజ్ఞతతో వ్యవహరించడం
2) నియంతృత్వ పాలన
3) పెద్ద భూస్వామ్య వర్గం
4) దైవలోక చక్రవర్తి

45. చౌఎన్‌లై ప్రధానిగా ‘ప్రజా రిపబ్లిక్’ ఏ దేశంలో ఏర్పడింది?
1) జపాన్ 2) చైనా
3) ఆస్ట్రియా 4) ప్రష్యా

46. ఆటోవాన్ బిస్మార్క్ ప్రష్యా చాన్స్‌లర్‌గా ఎప్పుడు పదవీ బాధ్యతలు చేపట్టాడు?
1) 1862 2) 1864
3) 1866 4) 1868

47. ‘నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను’ అని అన్నదెవరు?
1) మొదటి విలియం
2) 16వ లూయి 3) ముత్సుహిటో
4) నెపోలియన్ బోనాపార్టే

48. ఫ్రాంక్‌ఫర్ట్ సంధి(1871) ఏయే దేశాల మధ్య జరిగింది?
1) ఫ్రాన్స్, ప్రష్యా 2) ప్రష్యా, డెన్మార్క్
3) డెన్మార్క్, ఆస్ట్రియా
4) ఫ్రాన్స్, ఆస్ట్రియా

49. ‘ఐరోపా జబ్బు మనిషి’ అని ఏ దేశానికి పేరు ఉంది?
1) జర్మనీ 2) టర్కీ
3) ఇంగ్లండ్ 4) ఫ్రాన్స్

50. నెపోలియన్ బోనాపార్టే.. ప్రెస్‌బర్గ్ సంధి ఏ దేశంతో చేసుకున్నాడు?
1) పోలాండ్ 2) డెన్మార్క్
3) రష్యా 4) ఆస్ట్రియా

51. మొదటి ప్రపంచ యుద్ధం జరిగిన కాలం?
1) 1914-1918 2) 1915-1918
3) 1914-1917 4) 1914-1924

52. ‘బ్యాటిల్ ఆఫ్ నేషన్స్’ అని ఏ యుద్ధానికి పేరు?
1) లీప్‌జిగ్ యుద్ధం 2) వాటర్లూ యుద్ధం
3) జీనా యుద్ధం 4) ఆస్టర్లిట్జ్ యుద్ధం

53. ‘పొడెస్టాస్ అనే ప్రభుత్వ ఉద్యోగుల పాలనలో స్థానిక స్వపరిపాలనా సంస్థలు ఏ దేశంలో పనిచేశాయి?
1) జర్మనీ 2) ఇటలీ
3) ఆస్ట్రియా 4) రష్యా

54. ముస్తాఫ కెమాల్ పాషా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో ఏ ప్రాంతంలో బ్రిటన్ దాడిని తిప్పికొట్టాడు?
1) కైరో 2) అంకారా
3) గాల్లిపోలి 4) టోక్యో

55. నెపోలియన్ బోనా పార్టే.. స్పెయిన్ పాలకుడిగా నియమించిన అతని సోదరుడు ఎవరు?
1) జెరోమ్ 2) టాలీరాండ్
3) ఆర్థర్ వెల్లస్లీ 4) జోసెఫ్

56. రష్యాలో ట్రాట్‌స్కీ, ఆయన అనుచరులు శత్రు సైన్యాలను ఏమని పిలిచేవారు?
1) తెల్ల సైన్యం 2) పచ్చ సైన్యం
3) నీలి సైన్యం 4) ఎర్ర సైన్యం

57. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో భారత్‌లో ఏ స్వాతంత్ర్యోద్యమం కీర్తిగాంచింది?
1) శాసనోల్లంఘనోద్యమం
2) సహాయ నిరాకరణోద్యమం
3) సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమం
4) క్విట్ ఇండియా ఉద్యమం

58. చైనాను పాలించిన మంచూ రాజవంశ ఆఖరి చక్రవర్తి ఎవరు?
1) పూయీ 2) షియోవాంగ్టీ
3) యువాన్ 4) ముత్సుహిటో

59. జపాన్‌ను తన ఆధీనంలోకి తెచ్చుకుని, (1945) మిత్ర రాజ్యాల సైన్యానికి నాయకత్వం వహించింది ఎవరు?
1) జార్జి వాషింగ్టన్ 2) ట్రూమన్
3) జనరల్ మెకార్థర్
4) ఐసన్ హోవర్

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 2	5) 4
6) 4	7) 1	8) 1	9) 1	10) 2
11) 2	12) 4	13) 1	14) 3	15) 1
16) 2	17) 4	18) 3	19) 1	20) 1
21) 4	22) 3	23) 2	24) 4	25) 1
26) 3	27) 4	28) 1	29) 3	30) 2
31) 3	32) 2	33) 2	34) 3	35) 2
36) 1	37) 4	38) 1	39) 4	40) 1
41) 1	42) 4	43) 3	44) 1	45) 2
46) 1	47) 4	48) 1	49) 2	50) 4
51) 1	52) 1	53) 2	54) 3	55) 4
56) 1	57) 4	58) 1	59) 3	

నాన్నా చెప్పవా

బుల్లెట్ ప్రూఫ్ రహస్యం ఏమిటి?



బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ దూసుకుపోకుండా ఒక రకమైన ప్లాస్టిక్ నిరోధిస్తుంది. దానిని లామినేట్ అంటారు. మొదట గాజు, ఆ తరువాత ప్లాస్టిక్, మళ్ళీ గాజు ఇలా బుల్లెట్ ప్రూఫ్ అమరిక ఉంటుంది. ఇది మామూలు అద్దం కంటే మందంగా ఉంటుంది. ఇందులో మధ్యలో వాడే లామినేట్ ప్లాస్టిక్ పాలీ కార్బనేట్ పదార్థం. ఇది చాలా దృఢమైనదే కాక పారదర్శకంగానూ ఉంటుంది. కవచం వంటి ఈ బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ (తూటా) దూసుకు రాలేదు. మొదటి పొర అయిన గాజు లోంచి చొచ్చుకుపోయినా ఆ తర్వాత పొర అయిన పాలీ కార్బనేట్ లామినేట్ బుల్లెట్‌కు గల దూసుకుపోయే శక్తిని అడ్డుకుంటుంది. దీంతో బుల్లెట్ లోనికి చొచ్చుకు పోలేదు.


గాలితో పని లేని జీవులున్నాయా?



ఉన్నాయనే అంటున్నారు పరిశోధకులు. మధ్యధరా సముద్ర గర్భంలో ఏ మాత్రమూ ప్రాణ వాయువు జాడ లేని ప్రాంతంలో కొత్త జీవరాశిని పరిశోధకులు కనుగొన్నట్టు సైన్సు డైలీ ప్రకటించింది. చుట్టూ విషపూరిత సల్ఫైడ్‌లు కలిగిన వాతావరణంలో సముద్రగర్భంలో ఉన్న ఆ జీవులను లోరిసీఫెరా వర్గంలో చేర్చారు. ఈ జీవుల్లో జీవక్రియలు బాగానే సాగుతున్నాయని, అంతే కాకుండా ఏ మాత్రమూ ప్రాణ వాయువు లేని ప్రాంతంలో పునరుత్పత్తి ప్రక్రియ కూడా ఈ జీవుల్లో సజావుగా సాగుతోందని గుర్తించారు. ప్రస్తుతం వీటిపై పరిశోధన కొనసాగుతోంది.




రంగులు వేయండి






పైన ఉన్న వింత మనిషి కింద ఉన్న పండు దగ్గరికి రావాలి. దారి చూపండి.



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 15 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

పూరించండి



పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!




పూరించండి – జవాబు
Vampire Bat

కింది పజిల్‌లో పక్కన ఉన్న బొమ్మల పేర్లు అడ్డం, నిలువులుగా ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.



toy	b	o	a	t	p	p
boat	x	y	b	c	e	o
star	f	s	e	m	a	t
potty	s	t	a	o	c	t
peach	y	a	c	s	h	y
beach	p	r	h	y	o	t

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



సూర్యాపేట | శనివారం | జనవరి | 6 | 2018 సాక్షి

మూగరోదన !

- గాలిలో దీపంలా పశువైద్యం
- వేధిస్తున్న సిబ్బంది కొరత
- జిల్లాలో 84 పోస్టులు ఖాళీ
- అరకొరగా మందులు
- ఇబ్బందులు పడుతున్న రైతులు

జిల్లాలో పశుసంపద..

ఆవులు, ఎడ్లు	1,60,410
గేదెలు	2,38,707
గొర్రెలు	4,70,656
మేకలు	93,180
కోళ్లు, పందులు, ఇతరాలు	6.30లక్షలకుపైనే..



నాగారం (తుంగతుర్తి) :

జిల్లాలో పశువైద్యం గాలిలో దీపంలా మారింది. వైద్య సిబ్బంది కొరతతో పాటు శిథిలమైన భవనాలు, సరిపడా మందులు అందుబాటులో లేకపోవడంతో పశువైద్య దైవాదీనంగా మారింది. సరైన మౌలిక వసతులు, వైద్యసేవలు, ప్రభుత్వ ప్రోత్సహం లేకపోవడంతో జిల్లాలో పాడిపరిశ్రమ, పాల ఉత్పత్తి కుంటుపడుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం, పాడిపరిశ్రమ అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తామని చెబుతున్నా... ఆచణలో మాత్రం అమలుకు నోచుకోవడంలేదు. వ్యవసారంగంలో నష్టాలతో రైతులు పాడిపరిశ్రమ వైపు దృష్టి సారిస్తున్నారు. పాడిపశువుల పోషణతో జీవనం సాపీగా సాగుతుందని ఆశించిన రైతుల ఆశలు అడియాసలవుతున్నాయి. పాడిపరిశ్రమ అభివృద్ధి చెందుతున్న తరుణంలో వైద్యసిబ్బంది కొరతతో పాడిరైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

సిబ్బంది కొరత తీరేదెట్లు..!

జిల్లాలో 88 పశువైద్య ఆస్పత్రులు ఉన్నాయి. ఈ ఆస్పత్రుల్లో మొత్తం డాక్టర్లు, సిబ్బంది 213 మంది అవసరం అవసరం కాగా 129 మంది మాత్రమే ఉన్నారు. మరో 84పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇటీవల ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 541 వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులకు భర్తీకి పరీక్షలు నిర్వహించి, ఫలితాలు వెల్లడించింది. దీనిలో భాగంగా జిల్లాలో 72 పోస్టులు భర్తీ కానున్నట్టు సమాచారం. కొత్తసిబ్బంది నియామకం పూర్తయితేనే జిల్లాలో వైద్యసిబ్బంది కొరత తీరనుంది. దీనికితోడు జిల్లాలో 30 పశువైద్యశాలలు శిథిలావస్థలో ఉన్నాయి.

జిల్లాలో పశువులు ఇలా..

జిల్లాలో 88 పశువైద్యశాలలు, 15,83,427పైగా పశుసంపద ఉంది. పశువులు జబ్బు పడినప్పుడు చికిత్స అందించే వైద్యసిబ్బంది లేకపోవడంతో పాడిరైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఒకవైపు సిబ్బంది కొరత, మరోవైపు సరైన మందులు అందుబాటుతో లేకపోవడం పాడి రైతులు ఆందోళన చెందుతున్నారు. మూగజీవాలు ఎక్కువగా నీలినాలుక, గాలికుంటు తదితర వ్యాధుల బారినపడుతుంటాయి. పశువులకు సోకుతున్న వ్యాధులను నయం చేసేందుకు అవసరమయ్యే మందులను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం అరకొర నిధులు కేటాయిస్తుంది. దీంతో పశువులకు సరిపడా మందులు అందడం లేదు. దీంతో పాడిరైతులు మందుల కొరత కారణంగా ప్రైవేట్ దుకాణాల్లో మందులను కొనుగోలు చేస్తున్నారు. పశువులకు వైద్యం అందించడానికి సుమారు ప్రతిఏడాది సుమారు రూ.80లక్షల నిధులు అవసరం కాగా.. ప్రభుత్వం కేవలం రూ.54లక్షలు మాత్రమే నిధులు కేటాయిస్తుంది. దీంతో పశువులకు సోకే వ్యాధులను నయం చేయడానికి పూర్తిస్థాయిలో మందులు కొనుగోలు చేయలేకపోతున్నారు.

నిధుల కేటాయింపు..

ఈ ఏడాది జిల్లాకు విడుతల వారీగా ఒక్కో విడతలో రూ.13.50చొప్పున మూడు విడతల్లో కలిపి రూ.40.50లక్షల నిధులు మాత్రమే మంజూరయ్యాయి. మరో రూ.13.50లక్షల నిధులు మంజూరు కావాల్సి ఉంది. దీంతో పశువైద్యాధికారులు వచ్చిన నిధుల వరకే మందులను కొనుగోలు చేశారు. దీంతో పశువులకు సరైన మందులు అందుబాటులో లేకపోవడంతో వారు చీటీలు రాసిస్తున్నారు. దీంతో రైతులు ప్రైవేటు మందుల దుకాణాలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా భావిస్తున్న ఆయా దుకాణదారులుఅధిక ధరలకు మందులను విక్రయిస్తున్నారు.

ఉన్న సిబ్బందితోనే నెట్టుకొస్తున్నాం



జిల్లా పశువైద్యశాఖలో 213 మంది కావాల్సి ఉండగా 129 మంది మాత్రమే ఉన్నారు. మరో 84పోస్టులు ఆయాశాఖల్లో ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టులు భర్తీ జరిగితే మెరుగైన వైద్యసేవలు అదించవచ్చు.

– కృష్ణ, పశువైద్యశాఖ ఏడీ, సూర్యాపేట

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటిమట్టం	:590 అడుగులు
ప్రస్తుత నీటిమట్టం	:538.70అడుగులు
ఇన్‌ఫ్లో	:నిల్ క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	:18,970క్యూసెక్కులు
ఎడమకాల్వకు	:7,299క్యూసెక్కులు
కుడికాల్వకు	:9,394క్యూసెక్కులు
రివర్స్‌పంపింగ్	:నిల్‌క్యూసెక్కులు
ఏఎమ్మార్పీ కాల్వకు	:2,146క్యూసెక్కులు
జలవిద్యుత్	:నిల్‌క్యూసెక్కులు
డైవర్షన్‌టన్నెల్	:10క్యూసెక్కులు
నీటి ఆవిరి	:121క్యూసెక్కులు

మూసీ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం:645 అడుగులు

ప్రస్తుత నీటిమట్టం:641.54 అడుగులు

ఇన్‌ఫ్లో: నిల్

ఔట్‌ఫ్లో: నిల్

కుడి ప్రధాన క్వాలకు: 310 క్యూసెక్‌లు

ఎడమ ప్రధాన కాల్వకు:330 క్యూసెక్‌లు

పట్టణ ప్రజల తాగునీటి కోసం:10క్యూసెక్‌లు

ఉద్యోగం ఇచ్చే స్థాయికి ఎదగాలి



మాట్లాడుతున్న సీఈఓ రాజా నందిగాం

కోదాడ : విద్యార్థులు ఉద్యోగం కోసం ఆరాట పడడం కాకుండా తామే ఇతరులకు ఉద్యోగం ఇచ్చే స్థాయికి ఎదగడానికి ఇప్పటి నుంచే ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని ఐకాన్‌మా ఐటీ కంపెనీ సీఈఓ రాజా నందిగాం అన్నారు. శుక్రవారం కోదాడలోని ఈవీరెడ్డి డిగ్రీ కళాశాలలో అమృత రామానుజన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు జరిగిన కెరీర్ గైడ్‌లైన్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ శేషప్రసాద్, కార్యదర్శి శ్రీధర్‌రావు, సభ్యులు శివరాం,రంగనాథ్, ఉపేందర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి, వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సాగర్ ఎడమ కాల్వ పరిశీలన



మేజర్ కాల్వను పరిశీలిస్తున్న అధికారులు

నడిగూడెం (కోదాడ) : మండలంలోని కాగితరామచంద్రాపురం వద్ద సాగర్ ఎడమ కాల్వను కృష్ణానది మేనేజ్‌మెంట్ సభ్యులు, తెలంగాణా, ఆంధ్రా రాష్ట్రాల కమిటీ సభ్యులు శుక్రవారం పరిశీలించారు. రంగుల వంతెన, కాగితరామచంద్రాపురం, సిరిపురం గ్రామాల మధ్య మేజర్ కాల్వల తూముల్లో నీటి ప్రవాహాన్ని, ప్రధాన కాల్వలో నీటి ప్రవాహాన్ని వారు పరిశీలించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆనందకుమార్, రమేష్‌బాబు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, పరమేష్, ఎడమ కాల్వ మానిటరింగ్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ అక్బర్ పాషా, జేఈ నరేందర్, సిబ్బంది ఉన్నారు.

'కాకతీయ' డిగ్రీ ఫీజు గడువు పొడిగింపు

సూర్యాపేటటౌన్ : కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్ దూరవిద్యా ద్వారా డిగ్రీ అడ్మిషన్ ఫీజు చెల్లించడానికి ఈ నెల 11 వరకు, పీజీ అడ్మిషన్ ఫీజు చెల్లించడానికి 25వరకు గడువు పొడిగించినట్లు శ్రీవినాయక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ శుక్రవారం తెలిపారు. పూర్తి వివరాలకు సెల్ 9696146146 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : డిగ్రీ పూర్తిచేసి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న దివ్యాంగ విద్యార్థులకు ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి మున్నయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు జనవరి 20 సాయంత్రం 5 గంటల లోపు జిల్లా సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు పత్రాలను www. tvcc. telangana. gov. in వెబ్ సైట్ నుంచి దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు.

మహాశివరాత్రికి ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ సురేంద్రమోహన్
- మేళ్లచెరువులో వివిధ శాఖల అధికారులతో సమీక్ష
- ఆలయంలో ప్రత్యేక పూజలు



శివాలయంలో పూజలుచేస్తున్న కలెక్టర్ సురేంద్ర మోహన్

మేళ్లచెరువు (హుజూర్‌నగర్) : మేళ్లచెరువులోని శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాల సందర్భంగా నిర్వహించే మహాశివరాత్రి జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సురేంద్రమోహన్ ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలో పారిశుద్ధ్యం, వైద్య, విద్యుత్, దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, రవాణా, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతరలో భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రిని పురస్కరించుకుని జరిగే జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దైవదర్శనం చేసుకునేలా చూడాలన్నారు. అంతకు ముందు ఆయనకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో అర్చకులు స్వాగతం పలికారు. దేవాయలంలో ప్రత్యేక పూజల అనంతరం కలెక్టర్‌ను ఆలయ కమిటీ చైర్మన్ త్రిపురం నర్సింహారెడ్డి, శాలువా, పూలమాలతో సన్మానించారు.

జాతరలో నృత్య ప్రదర్శనలకు అనుమతించాలని గ్రామస్తుల వినతి

మహాశివరాత్రి జాతర సందర్భంగా విద్యుత్ ప్రభలు, వాటిపై నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని గ్రామస్తులు ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు. గతంలో మాదిరిగా జాతరలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి జాతరకు పూర్వ వైభవం వచ్చేలా చూడాలని వేడుకున్నారు. ఓ దశలో అధికారులతో వారు వాగ్వాదానికి దిగారు. తాము శాంతియుతంగా జరుపుకునే జాతరకు గతంలో లాగానే అన్ని ఏర్పాట్లకు అనుమతి ఇచ్చేలా చూడాలని కోరారు. త్వరలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని వారికి కలెక్టర్ తెలిపారు. అనంతరం గ్రామ పరిధిలోని ఎన్నెస్పీ కాల్వపై ఇరుకుగా ఉన్న బ్రిడ్జీలను వెడల్పు చేయాలని కోరగా వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ భిక్షానాయక్, డీఎస్పీ రమణారెడ్డి, దేవాదాయ అస్టింట్ కమిషనర్ సులోచన, ఎంపీడీఓ అప్పారావు, తహసీల్దార్ దేవకరుణ, దేవాలయ చైర్మన్ నర్సింహరెడ్డి, ఈఓ సత్యనారాయణ, సర్పంచ్ బిక్రి, శాగంరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఈఓ నారాయణరెడ్డి, జాని, ఇమ్రాన్ పాల్గొన్నారు.

డయల్ యువర్ ఎస్పీకి నాలుగు ఫిర్యాదులు



సూర్యాపేటక్రైం : ప్రజల సౌకర్యం కోసం ప్రతి శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి శుక్రవారం నాలుగు ఫిర్యాదులు ఫోన్‌కాల్ ద్వారా వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలన్నారు. వాహనదారుల ముందస్తు జాగ్రత్తతో రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చన్నారు. స్థానిక పోలీసు సిబ్బందితో పోలీసు కళాజాతా గ్రామాలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు.

సమగ్ర సాగుతో సత్ఫలితాలు

- ఎకరం పండే నీటితో ఐదెకరాల్లో సాగు
- డ్రిప్‌సాయంతో కూరగాయలు, కంది పంటలకు నీరు
- అధిక దిగుబడి సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న యువరైతు

సంప్రదాయ వ్యవసాయానికి స్వస్తిచెప్పి, ఆధునిక పద్ధలతో సాగుచేస్తూ.. అధిక దిగుబడులను సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన యువరైతు కూనూరు రమేష్. ఎకరం వరిసాగుకు అవసరమయ్యే నీటితో డ్రిప్‌ను ఉపయోగిస్తూ ఐదెకరాల్లో కూరగాయలు, కందిపంటను సాగుచేస్తూ లాభాలు గడిస్తున్నాడీ యువరైతు.



విరగకాసిన టమాట

కాయల బరువుతో వంగిన కందిచెట్లు





రామన్నపేట

రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన కూనూరు రమేష్‌కు గ్రామంలో ఐదెకరాల భూమి ఉంది. ఆ భూమిలో పంటల సాగు కోసం రెండు బోరుబావులను తవ్వించాడు. ఎకరం పొలం అచ్చుకట్టి వరిసాగు చేశాడు. దానికితోడు ఫామ్‌ను నిర్మించి కోళ్లను పెంచాడు. వరిసాగు లాభసాటిగా కనిపించలేదు. దీంతో రమేష్ నాలుగేళ్లక్రితం కూరగాయల సాగువైపు దృష్టి సారించాడు. 1.20 ఎకరంలో తీగజాతి కూరగాయల సాగుకోసం కడీలతో తీగపందిరి వేయించాడు. దానికి డ్రిప్‌ను అమర్చాడు. ప్రతి సీజన్‌లో సాగుకు ముందు కోళ్లఫామ్ నుంచి వచ్చిన ఎరువు వేసి రోటవేటర్‌తో కలియదున్నేవాడు. ప్రస్తుతం అరెకరంలో తీగజాతి టమాటాను సాగుచేయగా.. ఆరునెలల పంటకాలంలో 15టన్నుల దిగుబడి వచ్చింది. దీంతో సుమారు రూ.60వేల ఆదాయం సమకూరింది. 10గుంటల్లో వంకాయను సాగుచేసి 2.5 టన్నుల దిగుబడిని సాధించాడు.

ఒక్కో మునగకాయ పొడవు మీటరుపైనే..

2017లో రమేష్ మునగసాగును ప్రారంభించాడు. ఎకరం విస్తీర్ణంలో పీకేఎం–1రకం విత్తనాలను విత్తాడు. విత్తిన ఆరునెలల తర్వాత కాత మొదలైంది. రెండు సంవత్సరాల వరకు కాత వచ్చే అవకాశం ఉన్నది. ప్రస్తుతం ఒక్కోచెట్టుకు 250 నుంచి 300 కాయలున్నాయి. ఒక్కో కాయ సుమారు 150గ్రాముల బరువు మీటరు పొడవుతో ఉన్నాయి. మొదటిక్రాప్‌లో 6 టన్నుల దిగుబడివచ్చే అవకాశం ఉంది.

విరగకాసిన కంది..

రమేష్ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 1.20 ఎకరాల్లో బీఎస్ఎంఆర్–736, లేపాక్షి రకం కంది పంటను సాగు చేశాడు. కోడి ఎరువువేసి రోటవేటర్‌తో మెత్తగా దున్నించిన పొలంలో సాలుకు సాలుకు మధ్య 7ఫీట్ల దూరం ఉండే విధంగా బోజలు చేయించాడు. సాళ్లలో 3 ఫీట్లకు ఒకవిత్తనం చొప్పున విత్తారు. డ్రిప్‌ద్వారా మొక్కలకు నీళ్లు అందించడంతోపాటు, వందరోజుల అనంతరం కొసలు తుంచివేయించాడు. దీంతో చేను ఏపుగా పెరగడంతోపాటు, విపరీతమైన కాత వచ్చింది. ఎకరాకు 20క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా. మరో నాలుగైదు రోజుల్లో కందిచేనును కోయనున్నారు.

సేంద్రియ ఎరువులతోనే కూరగాయల సాగు..

మడులను సిద్ధంచేసే సమయంలోనే సేంద్రియ ఎరువులను చల్లి రోటవేటర్‌తో మెత్తగా దున్నిస్తా. రసాయన ఎరువులు ఉపయోగించను. శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారుల సలహాలతో విత్తనాలను ఎంపిక చేసుకుంటా. ఆరునెలల పంటకాలంలో ఒకటి, రెండుసార్లు మించి పైమందులు పిచికారి చేయలేదు. ఆశించిన స్థాయిలో దిగుబడిని సాధించడం సంతృప్తిని కలిగిస్తుంది.



- కూనూరు రమేష్, రైతు సిరిపురం

క్రీడారత్నాలు..

- పలు పోటీల్లో రాణిస్తున్న పేద విద్యార్థులు
- ప్రతిభను చాటి జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక
- జిల్లా, రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పతకాల సాధనలో కీలక పాత్ర

పేదింటి విద్యార్థులు పలు క్రీడల్లో రాణిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ.. సంక్షేమ హాస్టళ్లలో వసతి పొందుతూ.. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటున్నారు. ఉన్న కొద్దిపాటి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ.. జిల్లా, రాష్ట్ర స్థాయిలో పలు పతకాలు సాధించారు. నిరంతరం సాధన చేస్తూ.. దేశజట్టుకు ప్రాతినిధ్యం వహించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.



జాతీయ స్థాయికి సాయికిరణ్..



ఖేల్

నల్లగొండ టూటౌన్ : పెద్దవూర మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన దగ్యాల సాయికిరణ్ నల్లగొండలోని బీసీ వసతిగృహంలో ఉంటూ స్థానిక బొట్టుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. చిన్ననాటి నుంచి క్రీడల్లో ఉన్న ఆసక్తితో కబడ్డీలో రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చి పలు పతకాలు కైవసం చేసుకున్నాడు. ఎప్పటికైనా దేశం తరపున కబడ్డీ పోటీల్లో పాల్గొనడమే తన లక్ష్యమని చెబుతున్నాడు.

సాయికిరణ్ పాల్గొన్నపోటీలు..

- 2016 డిసెంబర్‌లో నల్లగొండలో జరిగిన ఎస్‌జీఎఫ్ 62వ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు.
- 2015–16లో గుజరాత్‌లో జరిగిన 61వ ఎస్‌జీఎఫ్ జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరుపున ఆడాడు.
- 2015లో ఖమ్మంలోని సత్తుపల్లిలో ఒకటో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని జిల్లా జట్టును ద్వితీయ స్థానంలో నిలిపాడు.
- 2015లో ఆదిలాబాద్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ అండర్–16 కబడ్డీ పోటీల్లో పాల్గొని జిల్లా జట్టును మొదటి స్థానంలో నిలిపాడు.
- 2016లో వరంగల్ జిల్లా నర్సంపేటలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టును మొదటిస్థానంలో నిలిపాడు.
- 2017 జనవరిలో మంచిర్యాల జిల్లాలో జరిగిన సబ్ జూనియర్ అండర్ –16 విభాగంలో పాల్గొని జిల్లా జట్టును మొదటి స్థానంలో నిలిపాడు.
- సబ్ జూనియర్ అండర్–16 కబడ్డీ పోటీలకు ఆలిండియా స్పోర్ట్స్ అథారిటీ జట్టుకు ఎంపికయ్యాడు.

కబడ్డీలో రాణిస్తున్న మధు



నల్లగొండ టూటౌన్ : పెద్దవూర మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన తరి మధు నల్లగొండలోని బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతూ స్థానిక ఎస్సీ వసతి గృహంలో ఉంటున్నాడు. కబడ్డీ మీద మక్కువతో పలు పోటీల్లో రాణించి.. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్నాడు. కబడ్డీతో పాటు వెయిట్ లిఫ్టింగ్‌లో కూడా రాణిస్తున్నాడు. అంతర్జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో దేశం తరపున ఆడాలనే ఆకాంక్షతో ముందుకు సాగుతున్నాడు.

మధు పాల్గొన్న పోటీలు..

- 2016 డిసెంబర్‌లో నల్లగొండలో నిర్వహించిన 62వ ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో తెలంగాణ జట్టు తరుపున పాల్గొన్నాడు.
- 2013–14 విజయనగరం జిల్లాలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్–14 విభాగంలో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు.
- 2014–15లో నిజామాబాద్ జిల్లాలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్–14లో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్నాడు..
- 2014–15లో ఆదిలాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పైకా పోటీల్లో జిల్లా జట్టు నుంచి పాల్గొని మొదటి బహుమతి కైవసం చేసుకున్నాడు.
- 2015–16లో ఎస్‌జీఎఫ్ అండర్–17 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు ద్వితీయ బహుమతి గెలుచుకోవడంలో కీలకపాత్ర వహించాడు.
- 2016 డిసెంబర్‌లో వరంగల్‌లో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్–17 కబడ్డీ పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచాడు.
- 2015–16లో ఖమ్మంలో జరిగిన 55 కేజీల వెయిటింగ్ లిఫ్టింగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో మెడల్ సాధించాడు.

ఫుట్‌బాల్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన సాయిచంద్రసిద్దార్థ



నల్లగొండ టూటౌన్ : నల్లగొండకు చెందిన బొమ్మపాల సాయిచంద్రసిద్దార్థ ఫుట్‌బాల్ పోటీల్లో అత్యంత ప్రతిభ చాటుతున్నాడు. 2016లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా జట్టుకు ఎంపికయ్యాడు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఫుట్‌బాల్ అకాడమీకి ఎంపికైన తొలి క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు. పలు జాతీయ క్రీడాపోటీల్లో పాల్గొని గోల్డ్‌మెడల్ సాధించాడు.

సిద్దార్థ పాల్గొన్న పోటీలు..

- 2015లో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో తెలంగాణ జట్టు తరపున పాల్గొన్నాడు.
- 2016 జమ్ముకాశ్మీర్‌లో నిర్వహించిన అండర్–19 జాతీయస్థాయి ఫుట్‌బాట్ పోటీల్లో రాష్ట్ర జట్టు నుంచి పాల్గొన్నాడు.
- ఇటీవల కేరళలో జరిగిన సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఫుట్‌బాల్ పోటీల్లో పలు రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో తన ప్రతిభ కనబర్చి గోల్డ్‌మెడల్, సిల్వర్‌మెడల్ గెలుపొందాడు.

జాతీయ స్థాయికి ఎదగడం గర్వకారణం



ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటూ పేదింటి పిల్లలు జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎదగడం ఎంతో గర్వకారణం. రోజూ వీరి కోసం ఛత్రపతి శివాజీ కబడ్డీ అండ్ స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేసి క్రీడల్లో ప్రోత్సహిస్తున్నాను. వేసవి కాలంలో కూడా 30 మంది విద్యార్థులకు ఉచిత భోజన వసతి కల్పిస్తూ క్రీడా శిబిరాలు నిర్వహిస్తున్నాం. తమ పాఠశాల నుంచే జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు నలుగురు విద్యార్థులు ఎంపికవడం చాలా సంతోషంగా ఉంది. విద్యార్థులు పట్టుదలతో సాధన చేస్తున్నారు.

- బొమ్మపాల గిరిబాబు, కబడ్డీ కోచ్, పీఈటీ, బొట్టుగూడ

అతిగా వాడితే అనర్థమే...!

- చెవి సమస్యలకు కారణమవుతున్న ఇయర్ ఫోన్లు
- తల నొప్పి, మతిమరుపు, నిద్ర లేమికి గురికాక తప్పదు
- ఆస్పత్రులకు పెరుగుతున్న బాధితులు



మిర్యాలగూడ రూరల్ : నేటి కాలంలో ఎవరి చెవిలో చూసినా ఇయర్ ఫోన్లే దర్శన మిస్తున్నాయి. స్మార్టు ఫోన్ల వినియోగం విపరీతంగా పెరగడంతో జిల్లాలో పదిమందిలో నలుగురు ఇయర్ ఫోన్లు వినియోగిస్తున్నారు. ఇందులో ముఖ్యంగా యువతే అధికంగా ఉన్నారు. ఇంట్లో ఉన్నా..బయటికి వెళ్లినా...ప్రయాణాలు చేసినా చివరికి పడుకునే సమయంలో కూడా చెవిలో ఇయర్‌ఫోన్లు ఉంటున్నాయి. ఫోన్ మాట్లాడేందుకు సులువుగా ఉంటుందనో లేదా స్టైల్ కోసమో కానీ ఇయర్ ఫోన్లు వాడుతున్నారు. దాంతో అవి చివరకు కిల్లర్ ఫోన్లుగా మారుతున్నాయి. అనేక సమస్యలకు కారణమవుతున్నాయి. తల నొప్పి, మైగ్రేషన్, నిద్రలేమి, మతిమరపు, చెవి సమస్యలతో సతమతమవుతూ ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు.

మానసిక స్థితిపై ప్రభావం

ఇయర్ ఫోన్లు తరుచుగా వాడడం వల్ల దైనందిక జీవితంపై చాలా ప్రభావం చూపుతుంది. మానసిక పరిస్థితిలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. రేడియేషన్, వేడి ప్రభావం వల్ల అలిసి పోవడం, కోపం రావడం, మతిమరుపు, నిద్రలో ఉలిక్కి పడడం, చెవిలో ఇయర్ ఫోన్లు లేకున్నా ఉన్నట్లుగా అనిపించడం, ఎవరో పిలిచినట్లు, పాటలు విన్నట్లు ఊహించుకోవడం చేస్తున్నారు. ఇయర్ ఫోన్లు వాడడంతో చిన్న పిల్లల్లో మానసిక పరిస్థితిపై, గర్భిణుల కడుపులో ఉన్న బిడ్డపై ప్రభావం చూపుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

మితంగా వాడుకుంటే మేలు

అవసరమున్నప్పుడే ఇయర్‌ఫోన్లు ఉపయోగిస్తే కొద్దిమేర పై సమస్యల నుంచి తప్పించుకోవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. నిర్విరామంగా ఇయర్ ఫోన్లు వాడొద్దని, అది కూడా ఒకే చెవిలో వాడకూడదని అంటున్నారు. పాటలు వినాలనుకునే వారురెండు మూడు పాట ల కంటే ఎక్కువగా వినకూడదని సూచిస్తున్నారు.

అతిగా వాడితే ఇబ్బందే

ప్రస్తుతం ఇయర్ ఫోన్ల వాడకం భారీ స్థాయిలో ఉంది. యువత అధికంగా ఇయర్ ఫోన్లు నిర్మిరామంగా వినియోగించడం వల్ల అనేక సమస్యలకు దారి తీస్తాయి. తలనొప్పి, నిద్రలేమి, మతిమరుపు, అలసిపోవడం, కోపం ఇలా మానసిక ప్రభావాన్ని చూపుతున్నాయి. అవసరం ఉంటే మితంగా వాడి పక్కకు పెట్టాలి. అలాగే గర్భిణులు, చిన్న పిల్లలు ఇయర్ ఫోన్లు వాడ కుంటేనే మంచిది.

- ప్రసాద్, చెవి, ముక్కు వైద్య నిపుణులు, మిర్యాలగూడ

మెట్ల వద్ద పూజలు చేస్తున్న భక్తులు



కిక్కిరిసిన దర్గా

నల్లగొండలోని హజ్రత్ లతీఫుల్లా షాఖాద్రి ఉర్సు ఉత్సవాల సందర్భంగా రెండో రోజు శుక్రవారం దర్గా పరిసరాలు భక్తులతో కిక్కిరిశాయి. గుట్టపైకి భక్తులు మెట్ల ద్వారా ఎక్కి పూజలు నిర్వహించి ముడుపులు కట్టి మొక్కులు తీర్చుకున్నారు. కుటుంబ సమేతంగా గుట్టపైకి ఎక్కి దర్గా వద్ద ప్రత్యేక నమాజ్‌లు చేశారు. సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు.

- సాక్షి ఫొటోగ్రాఫర్, నల్లగొండ



ముడుపులు కడుతున్న భక్తులు



ఇలా దాహం తీర్చుకుంటూ..



సమాధి వద్ద నమాజ్ చేస్తున్న ముస్లింలు



గుట్టపైన నమాజ్ చేస్తున్న ముస్లింలు



గుట్టపై సెల్ఫీ దిగుతున్న భక్తులు



అల్పాహారం తీసుకంటున్న ఓ కుటుంబం

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

ఎమ్మెల్యే వేముల వీరేశం



పంక ఊరేగింపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్ :

తెలంగాణ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నల్లగొండలో జరిగే సయ్యద్ లతీఫ్ ఉల్లాషా ఖాద్రి ఉర్సె వి షరీఫ్ ఉర్సు ఉత్సవాలకు స్థానిక రహీమత్‌నగర్ నుంచి తీసుకెళ్లనున్న పంక ఊరేంపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. మైనారిటీలకు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పల్‌రెడ్డి నర్సింహ్మారెడ్డి, కొండ వెంకన్న, వీర్లపాటి రమేష్, ఎంపీటీసీ రాచకొండ వెంకన్న, మంగినపల్లి రాజు, ఎండీ.మోయిద్, మన్సూర్, అలీఖాన్, నజీర్, ఖదీర్, నాయిద్, ఫయిమ్, వాజిద్, హలీమ్, ఫెరోజ్ తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికం

క్రీస్తు సాక్షాత్కార ఉత్సవాలు ప్రారంభం

కేతేపల్లి (నకిరేకల్) :

జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన కేతేపల్లి జపమాలమాత చర్చిలో శుక్రవారం రాత్రి క్రీస్తు సాక్షాత్కార (ముగ్గురు రాజుల పండగ) వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. చర్చి ఫాదర్ ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన క్రైస్తవ మత గురువులు తమ ప్రత్యేక దివ్యబలి పూజతో ఉత్సవాలను ప్రారంభించారు. గ్రామంలోని క్రైస్తవ భక్తులందరూ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి స్థానిక చర్చిలో ప్రదర్శించిన ఏసుక్రీస్తు జనన వృత్తాంతాన్ని తెలిపే ముగ్గురు రాజుల నాటిక, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వేడుకల ప్రారంభం సందర్భంగా పేల్చిన పటాకుల మోతతో ఆప్రాంతం దద్దరిల్లింది. ఆకాశం రంగురంగుల కాంతులతో మిరుమిట్లు గొలిపింది. వేడుకల్లో ఎంపీపీ గుత్తా మంజుల, జెడ్పీటీసీ జటంగి లక్ష్మమ్మ, ఎంపీటీసీ మట్టి సునీత, నాయకులు అవ్వారి కిరణ్, జె.వెంకటనర్సయ్యయాదవ్, చిమట వెంకన్న, జి.మాధవరెడ్డి, ఎం.సాల్మన్, ఎ.వెంకట్‌గౌడ్, కాల్వ శౌరయ్య, చర్చి కమిటీ ప్రతినిధులు, బందా లూబెత్, కాల్వ శౌరయ్య, జి.విజయకుమార్, పసల రవి, ఎ.రాయప్ప, శౌరీలు, మాదాను ఆరోగ్యయ్య, బందా ఆల్‌బెత్ తదితరులు పాల్గొన్నారు.



నాటకంలోని ఓ సన్నివేశం




హాజరైన ప్రజలు

హలో సాక్షి..

హుజూర్‌నగర్ 9603158840,
నేరేడుచర్ల 9705346239,
చింతలపాలెం 9949173418,
మఠంపల్లి 9490419412,
గరిడేపల్లి 9705346250,
మేళ్లచెరువు 9030921094

సాక్షి సూర్యాపేట
మన హుజూర్‌నగర్
శనివారం | జనవరి | 6 | 2018





హుజూర్‌నగర్ : గతంలో పట్టణంలో చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు బిల్లులు మంజూరు కాక పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. అధికారులు స్పందించి బిల్లులు మంజూరు చేయాలి. ఫొటోపంపినవారు : వెంకటేశ్వర్లు, హుజూర్‌నగర్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9603158840

నత్తకే నడకలు

డబుల్ బెడ్‌రూం. ఈ పేరు వింటేనే పేదజీవిలో ఏదో తెలియని ఆనందం. పూరి గుడిసెను వదిలి కలల సౌధానికి వెళ్తామనే కనిపించని ఆశ. బడుగుజీవి ఊహలకు రెక్కలు తొడిగిన సీఎం కేసీఆర్ మండలం మొత్తం మీద 25 ఇళ్లను మంజూరు చేసి చేతులు దులుపుకున్నారు. వాటి నిర్మాణాలు కూడా నవ మాసాలుగా నానుతోంది. వీటి నిర్మాణాలు చూస్తున్న మండల ప్రజలు ఈ నిర్మాణాలు ఎప్పటికి పూర్తవుతాయి.. మాకెప్పుడు గృహసిరి వస్తుందని నిష్టూరుస్తున్నారు.



సా..గుతున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం
తొమ్మిది నెలలుగా పనులు చేస్తున్నా స్లాబ్‌లెవలే..

గరిడేపల్లి :

మండల వ్యాప్తంగా 18 గ్రామ పంచాయతీలుండగా కేవలం కుత్‌బ్ షాపురంలో మాత్రమే ఈ పథకం కింద డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరయ్యాయి. గ్రామంలో మొత్తం 200 మందికి పైగా దరఖాస్తు చేసుకోగా.. వారిలో కేవలం 25 మందికి మాత్రమే ఇళ్లు మంజూరయ్యాయి. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5.04 లక్షలు ప్రభుత్వం నిధులు మంజూరి చేసింది. ఇలా రూ.కోటి 26 లక్షలతో రోడ్లు భవనాల శాఖ వీటిని నిర్మిస్తున్నారు.

సా..గుతున్న నిర్మాణం..

తొమ్మిది నెలల క్రితం ప్రారంభించిన ఈ డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాన్ని మార్చి నాటికి పూర్తి చేయాల్సి ఉంది. ఆ ఇళ్ల నిర్మాణంతోపాటు మౌలిక సదుపాయాలు, విద్యుత్, రోడ్లు, డ్రెయినేజీ ఇలా అన్ని సౌకర్యాలు కల్పించి లబ్ధిదారులకు అందజేయాల్సి ఉంది. కాని ఇప్పటివరకు అవి స్లాబ్‌లెవల్ వరకు మాత్రమే పనులు జరిగాయి. సమయం దగ్గరకు రావటం.. పనులు సగం దశలోనే ఉండటంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

మార్చిలో పూర్తి చేస్తాం..

కుతుబ్‌షాపురం డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులను మార్చి నెల లోగా పూర్తి చేస్తాం. ప్రస్తుతం ఇళ్లకు ఇండ్లకు స్లాబ్ లెవల్ వరకు పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తాం. లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా చూస్తాం.

-పవన్, ఆర్అండ్‌బీ ఏఈ, గరిడేపల్లి

న్యూస్ బాక్స్

వీఆర్‌ఏను హత్య చేసిన వారిని శిక్షించాలి

హుజూర్‌నగర్ : కామారెడ్డి జిల్లాలో వీఆర్‌ఏను హత్య చేసిన ఇసుక మాఫియా నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం మండల వీఆర్‌ఏల సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు నూకపంగు సతీష్ మాట్లాడుతూ వీఆర్‌ఏ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసు, వీరబాబు, ఇబ్రహీం, నవత, ఖాసిం, అన్నపూర్ణ, సునీల్ పాల్గొన్నారు.

హమాలీలందరికీ పనులు కల్పించాలి



సమావేశంలో పాల్గొన్న ఉపేందర్

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రభుత్వ గోదాంల్లో హమాలీలందరికీ పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని టీఆర్ఎస్‌కేవీ నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ అన్నారు. శుక్రవారం స్థానిక గోదాం వద్ద జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్మికులకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను తెలియజేసి వాటి ద్వారా లబ్ధిపొందేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. కార్మికులంతా ఐక్యంగా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. సమావేశంలో గోపయ్య, శ్రీను, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, గురవయ్య, వెంకటేష్, దస్తగిరి, పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగ అరెస్ట్ అప్రజాస్వామికం

హుజూర్‌నగర్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ అరెస్ట్ అప్రజాస్వామికమని తెలంగాణ ఇంటి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మంగళగిరి కవిత అన్నారు. శుక్రవారం స్థానిక టౌన్‌హాల్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం చేస్తున్న ఆయన పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఆమె ఖండించారు. ఈ సమావేశంలో శేఖర్, ఏసుపాదం, రమేష్, నాగప్రవీణ్, సాయిచంద్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

నిరంతరాయంగా నీటిని విడుదల చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి

హుజూర్‌నగర్ : ఆయకట్టులో వరినాట్లు పూర్తయ్యేంత వరకు సాగర్ నీటిని నిరంతరాయంగా విడుదల చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పులిచింతల వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక అమరవీరుల భవనంలో జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఆన్, ఆఫ్ పద్ధతిలో నీరు విడుదల చేయడం వల్ల చివరి భూములకు నీరు చేరక ముందే నిలిపి వేస్తున్నందున రైతులు సాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నీటి విడుదలను కొనసాగించాలన్నారు. సమావేశంలో మండల కార్యదర్శి ములకలపల్లి సీతయ్య, నాయకులు నాగారపు పాండు, పల్లె వెంకటరెడ్డి, శీతల రోషపతి, వెంకటచంద్ర, వీరయ్య, నబీ, లక్ష్మీనర్సయ్య, నర్సింహాచారి, వెంకటేశ్వర్లు, హుస్సేన్, బాలసైదా పాల్గొన్నారు.

చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

హుజూర్‌నగర్ : చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సుందరి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానికంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాలకులు బీసీలను ఓటు బ్యాంకుగానే చూడకుండా వారి అభివృద్ధి, సంక్షేమానికి చేయూతనందించాలన్నారు. సమావేశంలో ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు పండ్ల హుస్సేన్‌గౌడ్, నాయకులుసత్యనారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి




మాట్లాడుతున్న ఎంపీడీఓ శంకరయ్య

హుజూర్‌నగర్ : విద్యార్థులకు మెనూ ప్రకా రం భోజనం అందించాలని ఎంపీడీఓ శంకరయ్య అన్నారు. శుక్రవారం శ్రీనివాసపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడంతోపాటు పాఠశాల మౌలిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మండలంలోని లక్కవరంలో హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను పరిశీలించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఈవోపీఆర్‌డీ విజయశ్రీ, హెచ్ఎం దేవరం రాంరెడ్డి, సర్పంచ్ చామకూరి గురుపాదం, కార్యదర్శి శ్రీవిద్య, అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

బస్సు సౌకర్యం కల్పించాలి



గరిడేపల్లి : సూర్యాపేట నుంచి కుతుబ్‌షాపురానికి అధికారులు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి. రోడ్డు ఉన్నప్పటికీ బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు అధికారులు స్పందించి బస్సులను ఏర్పాటు చేయాలి.

- చిత్తలూరి సోమయ్య గౌడ్

కోతుల బెడదను నివారించాలి



గరిడేపల్లి : గ్రామాల్లో నిత్యం ప్రజలు కోతుల బెడదతో ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా ప్రధాన రహదారుల వెంట కోతులు పెద్ద ఎత్తున తిరుగుతుండడటంతో రోడ్డుపై ప్రయాణికులు భయపడుతున్నారు. పలు ప్రమాదాలకు గురవుతున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు, సర్పంచ్‌లు స్పందించి కోతుల బెడదనునివారించాలి.

- కారింగుల వీరస్వామి

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



తెల్లబెల్లాన్ని అందుబాటులో ఉంచాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నేరేడుచర్ల : తెల్లబెల్లాన్ని బహిరంగ మార్కెట్‌లో ప్రజలకు అందుబాటు లో ఉంచాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు డి.ధనుంజయనాయు డు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన తహసీల్దార్ కృష్ణా నాయక్‌కు సీపీఐ ఆధ్వర్యంలో వినతిప త్రం అందజేసిన అనంతరం మాట్లా డారు. హిందు సంప్రదాయ వంటల్లో బె ల్లాన్ని వాడుతుంటారని, ఎక్సైజ్ అధికా రులు దుకాణాల్లో తెల్లబెల్లం అమ్మ కుండా దాడులు నిర్వహిస్తున్నారన్నారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్నందున ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తెల్లబెల్లాన్ని ఉంచాలన్నారు. కార్యక్ర మంలో సీపీఐ నాయకులు కత్తి శ్రీనివా స్‌రెడ్డి, సింహాద్రి, ఊదర వెంకన్న, వెంకట్, లచ్చయ్య, జనార్దన్‌గౌడ్, సాయి రాజ్, నరేందర్, బంగారయ్య, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా మహాసభల ఆహ్వానసంఘం కమిటీ ఎన్నిక



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

చింతలపాలెం : మండల కేంద్రం లో సీపీఐ మండల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ సూర్యాపే ట జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం కమిటీ ఎన్నుకున్నట్లు జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి తెలిపారు. సీపీఐ జిల్లా మహాసభలను ఫిబ్రవరి 18, 19, 20వ తేదీల్లో మేళ్లచెరువులో నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఆహ్వాన సంఘం అధ్యక్షుడిగా నారాయణరెడ్డి, ఉపాధ్యక్షు డిగా భద్రారెడ్డి, కార్యదర్శిగా మల్లయ్య, సహాయ కార్యదర్శులుగా సీహెచ్.భూ కర్ణ, రామచంద్రయ్యతోపాటు 21 మం ది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలి

మేళ్లచెరువు : ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని టీ మాస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం టీ మాస్ ఆధ్వ ర్యంలో మండలంలోని రామాపురం,యతిరాజ పురం గ్రామాల్లో సర్వే నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆ సంఘం జిల్లా నాయకులు పట్టేపు సైదులు మాట్లాడారు. కార్యక్రమంలో అశోక్, ప్రవీణ్, తిరుపతమ్మ, కోటిలింగం, బాబు, సై దా, లచ్చిరాం, గోపి, మాధవి, ఉన్నా రు.

మరుగుదొడ్ల బిల్లులు చెల్లించాలి

నేరేడుచర్ల : గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛభారత్ పథకం కింద నిర్మించుకున్న మరుగుదొడ్లకు, ఇంకుడు గుంతలకు బిల్లులు చెల్లించాలని టీమాస్ జిల్లా నాయకులు కె.అనంత ప్రకాశ్ అన్నారు. శుక్రవారం ఆయన పాలకీడు మండ లం బొత్తలపాలెంలో టీమాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో టీమాస్ నాయకులు వడ్డే సైదయ్య, వీరభద్రం, వెంకటేశ్వర్లు, అమ రయ్య, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

నేరేడుచర్ల : పాలకీడు మండలం అలంగాపురం లో శుక్రవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేపట్టా రు. ఈ సందర్భంగా 492 పశువులకు వైద్యాధి కారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో టీకాలు వేశారు. ఈ కార్య క్రమంలో ఎల్ఎస్ఏ వెంకన్న, గోపాలమి త్రలు బాలకృష్ణ, బాలస్వామిలు పాల్గొన్నారు.

10 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

మేళ్లచెరువు : మండలంలోని యతిరాజపురం తండాలో కొందరు అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుండగా శుక్రవారం తెల్లవారు జామున పట్టుకున్నట్లు ఎస్ఐ.సత్యనారాయణ తెలిపారు. గ్రామానికి చెందిన భూక్యా సైదాతోపాటు మరో ఇద్దరు కలిసి రేషన్ బియాన్ని అక్రమంగా ఆటోలో తరలిస్తుండగా దాడి చేసి 10 క్వింటాళ్ల రేషన్ బియ్యంతోపాటు ఆటో స్వాధీనం చేసుకు న్నారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



హుజూర్‌నగర్ : మండలంలోని బూరుగడ్డలో 14వ ఆర్థిక సంఘం నిధులతో 4వ వార్డులో నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్డు పనులను సర్పంచ్ రాధికాదేశ్‌ముఖ్ ప్రారం భించారు. ఈసం దర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వీధులను సీసీరోడ్లుగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్ ముఖ్, వార్డు సభ్యులు రాములు, శివాజీ, ప్రమీల, రాగం లిం గయ్య, అంకాలు, భిక్షం, నర్సింహారావు, కార్యదర్శి సుధీర్, సైదులు, రామ స్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యం



హుజూర్‌నగర్ : పట్టణంలో ప్రతి ఒక్కరూ పచ్చదనం, పరిశు భ్రతకు ప్రాధాన్యతనివ్వాలని నగర పంచాయతీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక 13, 14 వార్డుల్లో జేసీబీ ద్వారా కంపచెట్ల తొలగింపుతోపాటు పరిశుభ్రత పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అన్ని వార్డులలో ప్రజలు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే చెత్తా చెదారం వేసి పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాల న్నారు. కార్యక్రమంలో కమిషనర్ కె.నర్సింహ, కౌన్సిలర్ వల పుదాసు యల్లమ్మ, నాయకులు రాము, కృష్ణ, వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

Zone Guide

సీపీఐ మండల కార్యదర్శిగా అబ్దుల్‌బాషా



చింతలపాలెం : సీపీఐ మండల కమి టీని ఎన్నుకున్నట్లు ఆ పార్టీ నాయకు లు శుక్రవారం తెలిపారు. మండల కార్యదర్శిగా ఎస్‌కె.అబ్దుల్ బాషా, సహాయ కార్యదర్శులుగా గంధం చంద్రయ్య, చింతిరాల భూక్షణలను ఎన్నుకున్నారు. వారితో పాటు మ రో 17 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ నాయకులు విలేకరులకు తెలిపారు.

ఎల్‌హెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడిగా శంకర్‌నాయక్



శంకర్ నాయక్ నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

నేరేడుచర్ల : ఎల్‌హెచ్‌పీఎస్ నేరేడుచర్ల మండల అధ్యక్షుడిగా బూర్గులతండాకు చెందిన మాలోతు శంకర్‌నాయక్‌ను నియ మిస్తూ ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు బాణోతు సైదానాయక్ శుక్రవారం ఉత్తర్వులు అందజేశారు. ఈ మాలోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ లంబాడీల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తూ సంఘాన్ని బలోపేతం చేస్తానన్నారు.

సీపీఐ మండల కార్యదర్శిగా మల్లయ్య

మేళ్లచెరువు : సీపీఐ మండల కార్యదర్శిగా మేళ్లచెరువుకు చెందిన సోమగాని మల్లయ్యను నియమించినట్లు ఆ పార్టీ నాయకులు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లాకార్యదర్శి గన్నా చంద్రశేఖర్, ఉస్తేల నారాయణరెడ్డి , పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

7న ఆక్యుపంక్చర్ వైద్యంపై అవగాహన

హుజూర్‌నగర్ : పట్టణంలోని సాయిబాబా కల్యాణ మండ పంలో ఈనెల 7న ఆక్యుపంక్చర్ వైద్యంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు షిర్డీ సాయి సమాజం అధ్యక్షుడు త్రిపురమళ్ల అంజయ్య, ప్రధాన కార్యదర్శి ఒరుగంటి నాగేశ్వ రరావులు తెలిపారు. శుక్రవారం స్థానికంగా వారు విలేకరుల తో మాట్లాడుతూ విజయవాడకు చెందిన ప్రముఖ ఆక్యుపం క్చర్ వైద్య నిపుణులు ఎన్.సుధీర్‌చే అవగాహనతో పాటు ఉచిత వైద్య సేవలు కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు. వారివెంట ఆ సంఘం కోశాధికారి శేఖర్ తదితరులున్నారు.



యల్లాపురంలో మాట్లాడుతున్న ఈవోపీఆర్‌డీ జ్యోతిలక్ష్మి

పారిశుద్ధ్యం మెరుగునకు కృషి

నేరేడుచర్ల : గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈవోపీఆర్‌డీ జ్యోతిలక్ష్మి అన్నారు. శుక్రవారం ఆమె పాలకీడు మండలం యల్లాపు రంలో నిర్వహించిన గ్రామాభివృద్ధి కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామస్తులు చెత్తను వీధుల్లో వేయకుండా పంచాయతీ సిబ్బందికి వేయాలని కోరారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం టీవోటీలు శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డిలు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు పలు అంశాలపై శిక్షణను ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ మేడం మంగమ్మ, కార్యదర్శి నాగపద్మజ, ఉపసర్పంచ్ సైదులు, అంగన్‌వాడీ టీచర్లు ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలను పరిరక్షించాలి



నేరేడుచర్ల : ప్రతి ఒక్కరూ చెట్లను పరిర క్షించుకోవాలని దిర్శించర్ల సర్పంచ్ నన్నె పంగ వెంకటలక్ష్మి, ఈవోఆర్‌డీ జ్యోతిలక్ష్మి లు అన్నారు. శుక్రవారం గ్రీన్‌డే సంద ర్భంగా దిర్శించర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలకు నీటిని పోసి మాట్లాడారు. చెట్లను పెంచితే వాతావరణ కాలుష్యంతో పాటు ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమం లో హెచ్ఎం మధు, కార్యదర్శి వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

నేరేడుచర్ల : పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు చిన్నం వీరమల్లు శుక్రవారం నేరేడుచర్లలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు ముషం నర్సింహ, గుర్రం మార్కండేయ, సావిత్రి, ధనమూర్తి, వెంకటేశ్వర్లు, పుల్లారావు, శ్రీనివాస్, వెంకటకృష్ణ, రమేష్, శ్రీహరి, శివ, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.





కోదాడ : పట్టణంలోని రామ్మూర్తినగర్ వద్ద జాతీయ రహదారిపై శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం ఉంది. దానిని వెంటనే మార్చి కొత్తది ఏర్పాటు చేయాలి.

ఫొటో పంపినవారు : నకిరికంటి జగన్‌మోహన్‌రావు, కోదాడ

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346214

పక్కదారి

కోదాడ : కోదాడ పట్టణంలో సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు పక్కదారి పడుతున్నాయి. పట్టణంలోని 99 శాతం హోటళ్లు, రెస్టారెంట్లు, రోడ్డు వెంట హోటళ్లు నిర్భయంగా ఇంటి అవసరాలకు వాడే సబ్సిడీ (డొమెస్టిక్) సిలిండర్లను వాడుతున్నారు. గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులే తమ వాహనాల్లో సిలిండర్లను తెచ్చి హోటళ్ల వద్ద ఎన్ని కావాలంటే అన్ని వేసి వెళుతున్నారు. ఎక్కడ లేని విధంగా కోదాడలో గ్యాస్ సిలిండర్ల దందా ఇలా సాగుతోందన్న ఆరోపణలు వస్తున్నాయి. ప్రధాన వీధిలోనే పరిస్థితి ఇలా ఉన్నా పట్టించుకొనేవారు కరువయ్యారని ప్రజాసంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





పట్టణంలోని ఓ హోటళ్లలో వినియోగిస్తున్న డొమెస్టిక్ సిలిండర్లు



కోదాడ ఆంధ్రాబ్యాంక్ పక్కన.., కోదాడ మున్సిపాలిటీ వద్ద.., కోదాడ ప్రభుత్వ వైద్యశాల ఎదురుగా.. , కోదాడ ఎంపీడీఓ కార్యాలయం వద్ద..

న్యూస్ బాక్స్

దళితులపై దాడులను అరికట్టాలి

కోదాడ : మహారాష్ట్రలోని భీమా కోరేగావ్‌లో దళితుల విజయయాత్రపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎస్సీ,ఎస్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండారు నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సంఘటనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి చేత విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లక్ష్మణ్, నరేందర్, శ్రీనివాస్, నర్సింగరావు, సురేష్, నర్సయ్య తదితరులు కోరారు.

నీటి విడుదల రెండురోజులు పొడిగింపు

కోదాడఅర్బన్ : నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని వారబందీ పద్ధతిలో రబీ సాగుకు నీటి విడుదల చేస్తున్న తేదీలను రైతుల విజ్ఞప్తి మేరకు ఈనెల 7వ తేదీ వరకు పొడిగించినట్లు ఎన్ఎస్పీ డీఈ చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆరోగ్య విషయాలపై అవగాహన

కోదాడఅర్బన్ : కాపుగల్లు పీహెచ్‌సీలో శుక్రవారం ఆరోగ్య విషయాలపై గర్భిణులు, బాలెంతలకు డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి అవగాహన కల్పించారు. గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పులు చేయించుకుని కేసీఆర్ కిట్, ఇతర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ శోభారాణి, భారతమ్మ, పద్మ, రూప, హరిప్రియ, శాంతకుమారి, ఉమామహేశ్వరి, నీరజ పాల్గొన్నారు.

'చలో గజ్వేల్'ను విజయవంతం చేయాలి



కోదాడ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ ఈనెల 7న గజ్వేల్‌లో తలపెట్టిన ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని సీపీఎస్ ఉద్యమ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం కోదాడలో ధర్మదీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. లక్షా 27 వేల మంది ఉద్యోగుల సమస్యపై ప్రభుత్వ స్పందించకపోవడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ డివిజన్ నాయకుడు బడుగుల సైదులు, విజయ, కేశవులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'స్వచ్ఛ'గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి



ర్యాలీని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్, కమిషనర్, కౌన్సిలర్లు

కోదాడఅర్బన్ : కోదాడను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు పట్టణ ప్రజలు, మున్సిపల్ అధికారులు, సిబ్బందికి సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వంటిపులి అనిత కోరారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం సందర్భంగా కేంద్రం బృందాలు పర్యటించే సమయంలో వివరించాల్సిన అంశాలు, ఇతర కార్యక్రమాలపై శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో సిబ్బంది, సమభావన సంఘాల మహిళలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో పట్టణ ప్రజల భాగస్వామ్యం కీలకమని, కేంద్ర బృందాలు పర్యటించే సమయంలో వారికి పారిశుద్ధ్య అంశాలను ప్రజలు వివరించాలన్నారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అమరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ తెప్పని శ్రీనివాస్, కౌన్సిలర్లు నయీం, ఖాజాగౌడ్, కోఆప్షన్ సభ్యుడు బాగ్దాద్, నాయకులు వేలాద్రి, షమి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దండు శ్రీనివాస్ పాల్గొన్నారు.

బొడ్రాయి పునఃప్రతిష్ఠకు సహకరించాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్, కమిటీ సభ్యులు

కోదాడఅర్బన్ : పట్టణంలో మార్చి 8వ తేదీన నిర్వహించే బొడ్రాయి పునఃప్రతిష్ఠ కార్యక్రమానికి పట్టణ ప్రజలు తమ శక్తి మేర విరాళాలు అందించి విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వంటిపులి అనిత కోరారు. పట్టణంలోని తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఆమె విరాళాల సేకరణ కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠ, ముత్యాలమ్మ గుడి, రైతు సంఘం కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

కోదాడ పట్టణ సీఐ బదిలీ



రజితారెడ్డిని సన్మానిస్తున్న సులోచన తదితరులు

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణ సీఐగా పనిచేస్తున్న జి.రజితారెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ బదిలీ అయ్యారు. ఈ మేరకు గురువారం రాత్రి ఆదేశాలు వెలువడ్డాయి. పట్టణ నూతన సీఐగా ఇటీవల సీఐగా ఉద్యోగోన్నతిపొందిన శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. బదిలీపై వెళ్తున్న రజితారెడ్డిని శుక్రవారం నాయకులు నూనె సులోచన, అంబడికర్ర శ్రీనివాస్, ఉప్పతల చిన్నాలు సన్మానించారు.

లోకల్ వాయిస్

రోడ్లను నాణ్యతగా నిర్మించాలి



మోతె : మండల పరిధిలోని పలు గ్రామాల్లో నిర్మిస్తున్న బీటీ, సీసీ, మెటల్ రహదారులు నాణ్యతతో నిర్మించాలి. రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం లక్షల రూపాయలను వెచ్చిస్తున్నా నాసిరకంగా పనులు చేయడంతో దెబ్బతింటున్నాయి. అధికారుల క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పనులను నాణ్యతతో చేయాలి.

-మట్టిపెల్లి సైదులు, మోతె

చెరువులను నింపాలి



మోతె : పాలేరు జలాలతో మండలంలోని చెరువులు, కుంటలను నింపాలి. రబీ సీజన్‌లో వరిసాగు చేస్తున్నందున బోర్లు, బావులు వట్టిపోతున్నాయి. చెరువుల్లోనే నీరు ఇంకిపోతోంది. అధికారులు వెంటనే చెరువులను నింపి రైతులను ఆదుకోవాలి.

గుల్ల శ్రీను, మోతె

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



శ్రీనివాస : హలో..
రంగా : ఒక్క క్షణం
శకుంతల : ప్రాజెక్ట్ జడ్
వెంకటేశ్వర : ఎంసీఏ
సాయికృష్ణ : 2 కంట్రీస్
కృష్ణప్రియ : అమెజాన్ అడ్వంచర్

గ్రామాభివృద్ధికి సహకరించాలి



సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ

మునగాల : గ్రామాల్లో చేపట్టే పలు అభివృద్ధి పనులకు వివిధ వర్గాల ప్రజలు రాజకీయాల కతీతంగా సహకరించాలని జెడ్పీటీసీ సభ్యుడు కోల ఉపేందర్‌రావు కోరారు. మండలంలోని కొక్కిరేణి గ్రామపంచాయతీ పరిధిలోని 8వ వార్డులో కోదాడ ఎమ్మెల్యే నిధుల నుంచి మంజూరైన రూ.3లక్షలతో చేపట్టే సీసీరోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వక్కంతుల ప్రభాకర్, ఎంపీటీసీ సభ్యుడు అమరబోయిన మట్టయ్యయాదవ్, సొసైటీ చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వర రావు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు సారెడ్డి లింగారెడ్డి, పోటు దుర్గారావు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలను సంరక్షించాలి



మొక్కలకు నీళ్లుపోస్తున్న ఉపాధిహామీ సిబ్బంది

చిలుకూరు : ప్రతిఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎంపీడీఓ వివి.అప్పారావు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రీన్‌డే సందర్భంగా మొక్కలను నీళ్ల పోశారు. అనంతరం మాట్లాడుతూ హరితహారం పథకంలో నాటిని ప్రతి మొక్కను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ ఇసాక్ హుస్సేన్, సూపరింటెండెంట్ రామానాథం, టీఏ శైలజ, ఈసీ శైలజ, కంప్యూటర్ ఆపరేటర్ సునీత పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ కార్యకర్తల దీక్ష



దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ కార్యకర్తలు

మోతె : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అక్రమ అరెస్టును ఖండించాలని ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ కార్యకర్తలు శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాతాకుల యల్లయ్య మాదిగ, వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ వెంకన్న మాట్లాడారు. కార్యక్రమంలో సంగయ్య, డి.కార్తీక్, పరశురాములు, లక్ష్మయ్య, అరుణ, భద్రమ్మ, బుల్లి, సురేష్, నర్సయ్య పాల్గొన్నారు.

కృష్ణ మాదిగను విడుదల చేయాలి

నడిగూడెం : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను జైలు నుంచి విడుదల చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు దున్నా రాజు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన వెంట మిట్టగణుపుల మోషె, పాతకొట్ల రేణుబాబు, నాగేంద్రబాబు ఉన్నారు.

సమస్యలపై టీ మాస్ ఫోరం సర్వే



కరివిరాలలో సర్వే చేస్తున్న మండల కార్యదర్శి కిషోర్

నడిగూడెం : మండల పరిధిలోని కరివిరాల, చెన్నకేశ్వాపురం, వల్లాపురం, రత్నవరం, గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై టీమాస్ ఆధ్వర్యంలో శుక్రవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కాసాని కిషోర్, మాజీ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, టీమాస్ జిల్లా నాయకుడు జిల్లపల్లి నర్సింహరావు, కొరట్ల శ్రీనివాస్, పాతకొట్ల నాగేశ్వరరావు, మొక్క జీడయ్య, సయ్యద్ హుస్సేన్, భద్రయ్య, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ..



అనంతగిరి : అమీనాబాద్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయుల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులై చూపరులను అబ్బుర పరిచారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్, గురవయ్య, సురేష్, సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

బోరు ప్రారంభం



కోదాడఅర్బన్ : జకాత్ ఫౌండేషన్, అప్ఫాస్ ఉమెన్ వెల్‌ఫేర్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో 11వ వార్డులో నూతనంగా వేసిన బోరును శుక్రవారం కౌన్సిలర్ ఎస్‌కె.నయీం, నాయకులు కంభంపాటి శ్రీనివాస్‌లు ప్రారంభించారు. ఈ ప్రాంతంలో ప్రజల సౌకర్యం కోసం బోరును వేయించిన దాత మహ్మద్ అబ్దుల్ హఫీజ్ ఖలీల్‌ను వారు అభినంధించారు. ఈ కార్యక్రమంలో జకాత్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఎండి.అఫ్జల్, నాయబ్ రసూల్, సర్దార్, బాది, వలీ, ఇర్షాద్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

428జీఓను అమలు చేయాలి



మునగాల : వ్యవసాయ శాఖలో 428 జీఓను అమలుచేయాలని క్రాప్ ప్రొటెక్షన్ మేనేజ్‌మెంట్ పూర్తిచేసిన పలువురు విద్యార్థులు కోరారు. శుక్రవారం పలువురు క్రాప్ ప్రొటెక్షన్ మేనేజ్‌మెంట్ పూర్తిచేసిన విద్యార్థులు కాసాని గోపినాథ్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ ఎల్.భద్రయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోపినాథ్ మాట్లాడుతూ గతంలో ఇంటర్‌లో క్రాప్ ప్రొటెక్షన్ మేనేజ్‌మెంట్ వృత్తి విద్యా కోర్సు పూర్తిచేసిన విద్యార్థులు ఏఈఓ పోస్టులకు అర్హులని ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ అశోక్‌కమార్ ప్రకటించారని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ అనర్హులని ప్రకటించడం అన్యాయమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శివకృష్ణ, వినోద్, కాసాని కిషోర్, వీరబాబు, రాంబాబు పాల్గొన్నారు.

Zone Guide

17న మధ్యాహ్న భోజన వర్కర్ల సమ్మె

కోదాడఅర్బన్ : మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 17న నిర్వహించే సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెలో మధ్యాహ్నభోజన వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.రాధాకృష్ణ కోరారు. శుక్రవారం కోదాడలోని ఎంఆర్‌సీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ గోపతి గోపయ్యకు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గీత, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పలకు అన్నదానం

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్‌లోని అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు శుక్రవారం పట్టణానికి చెందిన యర్రబోయిన లింగయ్యయాదవ్, భాస్కర్‌లు అన్నదానం చేశారు.నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, సీతారాంసింగ్, సురేష్‌లు పాల్గొన్నారు. పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలోచల్లా రవికుమార్ –సత్యావతి, కొంకిమళ్ల హనుమంతరావు–భారతిలు అన్నదానం చేశారు.

మృతుడి కుటుంబానికి చెక్కు పంపిణీ

మునగాల : మండలంలోని నేలమర్రిలో టీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్త రాంపంగు బాలకృష్ణ ఇటీవల పిడుగుపాటుకు గురై మృతిచెందాడు. ఆయన కుటుంబానికి బీమా సంస్థ నుంచి మంజూరైన రూ.రెండు లక్షల చెక్కును టీఆర్‌ఎస్ కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి కె.శశిధర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అమిరెడ్డి పద్మ, నాయకులు వి.లింగారెడ్డి, కె.సత్యనారాయణ, ఎస్.అజయ్‌కుమార్, రాయి రవి, గోవిందాచారి, శ్రీనివాసరెడ్డి, నందిపాటి శ్రీను, ఎన్.కోటిరెడ్డి పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

మోతె : మండల కేంద్రంలో శుక్రవారం పీఆర్టీ యూటీఎస్ ఆధ్వర్యంలో 2018 డైరీ, క్యాలెండర్‌ను ఎంపీపీ ఝాన్సీ, ఎంపీడీఓ వెంకటాచారి, ఎంఈఓ గోపాల్‌రావు ఆవిష్కరించారు. కార్యక్రమంలోఆ సంఘం మండల అధ్యక్షుడు బి.చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి బి.బాలాజీ, శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, జనార్దన్, మంగ్యానాయక్, మాధవి, ధనలక్ష్మి, సంధ్యాదేవి పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



పేరు : ఉపేందర్
అంశం : ఉపాధిహామీ పథకాలు
హోదా: ఉపాధిహామీ ఈసీ

మోతె :

ప్రశ్న : స్వచ్ఛభారత్‌లో ఎన్ని మరుగుదొడ్లు మంజూరయ్యాయి?

జవాబు : మండలంలో మొత్తం 1600 మరుగుదొడ్లు మంజూరయ్యాయి. వాటిల్లో 1061 మరుగుదొడ్ల పనులు ప్రారంభమయ్యాయి. 570 బెస్‌మెంట్‌లెవల్లో ఉన్నాయి.

ప్రశ్న : లబ్ధిదారులకు చెల్లింపులు ఎలా చేస్తున్నారు.?

జవాబు : లబ్ధిదారులకు నగదు రూపేనా బిల్లులు చెల్లింపులు జరుగుతున్నాయి. కాంట్రాక్టర్ వద్ద మెటీరియల్ కొనుగోల్ చేసినా ప్రభుత్వం నగదే ఇస్తోంది.

ప్రశ్న : మండలంలో ఎన్ని ఇంకుడుగుంతలు నిర్మిస్తున్నారు?

జవాబు : ఇప్పటి వరకు 1747 ఇంకుడు గుంతలు మంజూరయ్యాయి. వీటిల్లో 850 పూర్తయ్యాయి. అసంపూర్తిగా నిర్మించిన వాటికి బిల్లుల చెల్లింపులు నిలిపివేశాం.

ప్రశ్న : నాడెపు కంపోస్టు పిట్స్ ఎన్ని నిర్మించారు?

జవాబు : ప్రతి గ్రామానికి సుమారుగా 50 నాడెపు కంపోస్టు పిట్లు నిర్మించాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రస్తుతానికి గ్రామానికి 30 చొప్పున గుర్తించాం. నిర్మాణాలు ప్రగతిలో ఉన్నాయి.

ప్రశ్న : పారంఫండ్స్ నిర్మిస్తున్నారా..?

జవాబు : మండలంలో 20 పారంఫండ్స్‌నిర్మాణంలో ఉన్నవి. వాటి నిర్మాణ పనులు కూడా ప్రగతిలో ఉన్నవి.

హలో సాక్షి..

తిరుమలగిరి 9010009974, నూతనకల్ 9705346256, అర్వపల్లి 9705346251, తుంగతుర్తి 9705346259, నాగారం 9948303832, మద్దిరాల 9550434781

సాక్షి సూర్యాపేట

మన తుంగతుర్తి



శనివారం | జనవరి | 6 | 2018



నాగారం : పసునూర్-పస్తాల మధ్య వెళ్లే దారి పూర్తిగా కంపచెట్లతో నిండి ఉంది. ఈ దారి గుండా నిత్యం మోడల్ స్కూల్ విద్యార్థులు రాకపోకలు కొనసాగిస్తారు. కంపచెట్లు విపరీతంగా పెరగడంతో విద్యార్థులు గాయాలపాలవుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010009974

ఉత్సవ విగ్రహాలుగా హైమాస్ట్‌లు

- విద్యుత్‌దీపాలు వెలగక చీకట్లో మగ్గుతున్న ప్రజలు
- లక్షల్లో ప్రజాధనం దుర్వినియోగం
- పట్టించుకోని అధికారులు

నాగారం : చూడడానికి అంతెత్తున్న స్తంభాలు, చుట్టూ పెద్ద, పెద్ద డూమ్‌లైట్లు... కానీ ఏం లాభం రూ.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు వెలుగునివ్వడం మూణ్నాళ్ల ముచ్చటగానే మారింది. మండలంలోని ఆయా గ్రామాల్లో వెలుగులు నింపి, ప్రజలకు రాత్రివేళల్లో ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం లక్షల రూపాయాలు వెచ్చించి హైమాస్ట్‌లైట్లను ఏర్పాటు చేసింది. కానీ నిర్వహణలోపంతో మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఈ లైట్లు కేవలం అలంకార ప్రాయంగా దర్శనమిస్తూ ఉత్సవ విగ్రహాల్లా మారాయి. ఈ లైట్లను సుమారు రెండు, మూడేళ్ల క్రితం నాగారం మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేశారు. ఆరు నెలల పాటు ఈ లైట్లు బాగానే పనిచేసినా అనంతరం చిన్ని మరమ్మతులకు గురై నిరుపయోగంగా మారాయి. చిన్న, చిన్న మరమ్మతులు చేసి ఈ లైట్లను ఉపయోగంలోకి తీసుకరావచ్చు. కానీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారాయి. దీంతో రాత్రి వేళ్లల్లో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడడమే కాకుండా, తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నిరుపయోగంగా ఉన్న హైమాస్ట్ లైట్లను తొలగించి వాటి స్థానాల్లో కొత్త లైట్లను వేయాలని ఇవ్వాలని మండల ప్రజలు కోరుతున్నారు.





నాగారంలో నిరుపయోగంగా ఉన్న విద్యుత్ స్తంభం, ఎక్స్‌రోడ్డులో నేలకొరిగిన స్తంభం

వినియోగంలోకి తేవాలి



మండల కేంద్రంలో ఉన్న హైమాస్ట్ లైట్లు వెలగకపోవడంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ లైట్లు మరమ్మలు నోచుకోకపోవడంతో రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి హమాస్ట్‌లైట్లను వినియోగంలోకి తేవాలి.

- వేముల గణేష్, వర్ధమానుకోట

న్యూస్ బాక్స్

క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

తుంగతుర్తి : క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని మోదాల భిక్షం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో తన కుమారుడు మోదాల శేఖర్ జ్ఞాపకార్థం జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అనంతరం తన కుమారుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో క్రీడా నిర్వాహకులు అర్జున్, పరమేష్, నాగరాజు, బొల్లం సైదులు, సాయి, బాలరాజు, సుమన్, వెంకన్న, రాజేష్, చరణ్, మణి, మధూకర్, మహేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

బాలికల ఆత్మరక్షణకు మార్షల్‌ఆర్ట్స్ దోహదం



కరాటే శిక్షణ పొందుతున్న విద్యార్థులు

నాగారం : బాలికల ఆత్మరక్షణకు మార్షల్‌ఆర్ట్స్ ఎంతో దోహద పడుతుందని ప్రధానోపాధ్యాయురాలు ఎస్.పద్మజ అన్నారు. శుక్రవారం డి.కొత్తపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో మార్షల్‌ఆర్ట్స్ శిక్షణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు మార్షల్ ఆర్ట్సను సద్వినియోగం చేసుకొని మనోధైర్యంతో ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో మార్షల్ శిక్షకులు పోతరాజు మల్లేష్, ఉపాధ్యాయులు డి.నాగరాజు, కె.వెంకన్న, బి.నాగయ్య, బి.రామచంద్రయ్య పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

తిరుమలగిరి : వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని తిరుమలగిరి ఎంపీపీ కొమ్మినేని సతీష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం రికార్డులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి విలియంకేరి, సూపర్‌వైజర్ గురుస్వామి పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి



తిరుమలగిరి : మొక్కలకు నీరు పోస్తున్న ఎంపీపీ సతీష్



మద్దిరాల : మొక్క నాటుతున్న మందుల సామేల్

తిరుమలగిరి : హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించాలని ఎంపీపీ కొమ్మినేని సతీష్ కోరారు. గ్రీన్ డే సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని నెల్లిబండ తండా రోడ్డులో మొక్కలకు నీళ్ల పోసే కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హరిశ్చంద్రనాయక్, ఎంపీడీఓ ఉమేష్‌చారి, సూపరింటెండెంట్ హరిప్రసాద్, ఈఓపీఆర్డీ వీరన్న, పంచాయతీ కార్యదర్శి మారయ్య, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీను, ఫీల్డ్ అసిస్టెంట్ నగేష్ పాల్గొన్నారు.

మొక్కలే మూలాధారం

మద్దిరాల : పచ్చని చెట్లే అన్నింటికి మూలాధారమని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో హరితహారంలో భాగంగా ఆ గ్రామ సర్పంచ్ పచ్చిపాల సుమతితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మండల పరిధిలోని పోలుమల్లలో ఇటీవల టీఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాతూరి లింగారెడ్డి తల్లి పాతూరి సీతమ్మ మృతి చెందడంతో శుక్రవారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పోలుమల్ల సర్పంచ్ గంట సోమక్క, నాగార్జున, సురారపు మల్లేష్, కొరిమి లింగయ్య, అచ్చయ్య, రమేష్, శాగంటి యాదగిరి, సత్యం, మందుల క్రిష్ణ, రేసు వెంకన్న, మల్లయ్య, వీరారెడ్డి, ఉపేందర్, నగేష్, రాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

మెనూ పాటించాలి



మాట్లాడుతున్న విద్యాధికారి

తిరుమలగిరి : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మండల విద్యాధికారి ఐ.శాంతయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎస్ఓ మమత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏలకు రక్షణ కల్పించాలి

మద్దిరాల : ప్రభుత్వ పరంగా విధులు నిర్వర్తిస్తున్న వీఆర్‌ఏను దుండగులు ట్రాక్టర్‌తో ఢీకొట్టి చంపడం అధికారుల, రాజకీయనాయకుల, ప్రభుత్వ హత్యేనని వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పాల్వాయి వెంకన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వీఆర్‌ఏ కుటుంబానికి 50లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో రమేష్, అశోక్, ఉపేందర్, భాగ్యలక్ష్మి, మల్లయ్య, శైలజ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం



సర్వే నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

నాగారం : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో టీఆర్‌ఎస్‌పార్టీ పూర్తిగా విఫలమైందని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కడియం కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో టీ-మాస్ కార్యక్రమంలో భాగంగా సీపీఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వేను నిర్వహించి మాట్లాడారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాముకుంట్ల రాములు, పడిశాల వీరయ్య, నిర్మల మారయ్య, క్రిష్ణ, అంజయ్య, బుర్ర ఎల్లాగౌడ్ పాల్గొన్నారు.

నెలలో విద్యార్థులకు రెండుసార్లు వైద్య పరీక్షలు

అర్వపల్లి : గురుకుల పాఠశాల విద్యార్థులకు నెలలో రెండు సార్లు వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు అర్వపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మోహన్‌నాయక్ చెప్పారు. శుక్రవారం స్థానిక మహాత్మాజ్యోతిభాపూలే బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఏ. మల్లయ్య, సిబ్బంది టి. వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, స్వప్న పాల్గొన్నారు.

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

12
మన తుంగతుర్తి
సాక్షి సూర్యాపేట
శనివారం | జనవరి | 6 | 2018



పరీక్షలకు సన్నద్ధం చేయాలి

తుంగతుర్తి : 10వ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని టెన్త్ ఫలితాల జిల్లా కోఆర్డినేటర్ ప్రకాశ్‌బాబు అన్నారు. శుక్రవారం వెంపటి జెడ్పీహెచ్‌ఎస్‌ను ఆయన తనిఖీచేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయులతో వేరు, వేరుగా సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు టెన్త్ పరీక్షలు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రసాద్ పాల్గొన్నారు.

ఇంటింటికీ సర్వే

తిరుమలగిరి : తాటిపాముల గ్రామంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా గొర్రెలు, మేకల పెంపకందారుల జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య మాట్లాడుతూ పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు. అభయ హస్తం పింఛన్‌దారులకు నెల నెలా పింఛన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కార్యదర్శి ఎర్ర గణేష్, పి.నగేష్, ఎం.లక్ష్మి, నాగరాజు, పి.శ్రీను, అబ్రహాం, అంజయ్య పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన క్రిస్టియన్లు

మద్దిరాల : క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ప్రార్థనలకు బయలుదేరుతున్న క్రిస్టియన్ల వాహనాన్ని సింగిల్ విండో చైర్మన్ ఎస్‌.ఎ.రజాక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ల సంఘం మండల అధ్యక్షుడు స్వామిదాస్ యాదవ్, జయ, కిరణ్‌కుమార్, అహరోన్, రాజమణి, వాసు పాల్గొన్నారు.

రుణాలను విడుదల చేయాలి

మద్దిరాల : నాయీబ్రాహ్మణులకు సబ్సిడీ రుణాలను వెంటనే విడుదల చేయాలని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన ఆ సంఘం జిల్లా కోశాధికారి పోలెపల్లి యాకయ్య శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాచమల బాలక్రిష్ణ, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు జంపాల లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మద్దిరాల మండల టీఆర్‌ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు కోడూరిసాయినాయి, వెంకన్ననాయి తదితరులు పాల్గొన్నారు.

24గంటల కరెంటుతో నష్టం

మద్దిరాల : 24 గంటల విద్యుత్ వల్ల భూగర్భజలాల నీటిశాతం తగ్గుతుందని తిరుమలగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. శుక్రవారం కుక్కడం గ్రామంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 24గంటల కరెంట్ వల్ల ఆగకుండా పోసే బోర్లు ఆగిపోస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ముక్కాల అవిలమల్లు, వట్టె క్రిష్ణ, తోట సంతోష్, తీగల అంజయ్య, గంగదరి అశోక్, నలగంటి నరేష్, పులుగుజ్జ యాకయ్య, నాగేష్, వినయ్, వెంకటేష్, కొమరయ్య పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు రూ. 22కోట్లు

అర్వపల్లి : తుంగతుర్తి నియోజకవర్గంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 22కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ చెప్పారు. శుక్రవారం రామన్నగూడెంలో రూ. 5లక్షలతో నిర్మించే సీసీరోడ్ల పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన టీఆర్‌ఎస్ నాయకుడు రామ్మూర్తిని ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావుల మనీషా, దావుల వీరప్రసాద్, మొరిశెట్టి ఉపేందర్, మండల అధ్యక్షుడు కుంట్ల సురేందర్‌రెడ్డి, బొద్దు రామలింగయ్య, పంది ఎర్రనర్సయ్య, పొట్టిపాక సైదులు, రేఖల సైదులు, కేవీ, ఎంపీడీఓ శిరీష, డాక్టర్ సత్యనారాయణ, సర్పంచ్‌లు వల్లపు గంగయ్య, వీరస్వామి, ఎం. లక్ష్మీనర్సయ్య, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలి

బంగారు తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ కోరారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద ఇంటింటికి మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, అలాగే అన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధిహామీ ద్వారా శ్మశాన వాటికలు వెంటనే నిర్మించాలని సూచించారు. స్థానిక అవసరాలకు ఇసుక రవాణాకు అధికారులు అనుమతివ్వాలన్నారు. ఎ



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

స్సీ కమ్యూనిటీహాల్‌కు నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు.

24గంటల కరెంటు వద్దు

వ్యవసాయానికి 24గంటల కరెంటు వద్దే వద్దని, నాణ్యమైన కరెంటు 10 నుంచి 12గంటలు ఇస్తే చాలని ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు మొరపెట్టుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విషయంపై సీఎం కేసీఆర్ త్వరలో ఓ నిర్ణయం తీసుకోనున్నట్లు సభ్యులకు తెలియజేశారు. ఎంపీపీ దావుల మనీషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీడీఓ శిరీష, తహసీల్దార్‌లు పులి సైదులు, పి. చంద్రశేఖర్, సర్పంచ్‌లు కుంట్ల సురేందర్‌రెడ్డి, వల్లపు గంగయ్య, మన్నె లక్ష్మీనర్సయ్య, జెడి వీరస్వామి, పద్మ, సావిత్రి, స్వరూప, ఎంపీటీసీలు ఎం.రేణుక, బి. భద్రమ్మ, టి. కృష్ణకళ, వి. రజిత, బి. మంగమ్మ పాల్గొన్నారు.

అధిక సాంద్రత సాగుతో లాభాలు

నూతనకల్ : అధిక సాంద్రత పద్ధతిలో రైతులు పంటలను సాగు చేసి అధిక లాభాలు పొందవచ్చునని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమల అధికారులు పి. శ్రీధర్ అన్నారు. శుక్రవారం అల్లునూరు గ్రామానికి చెందిన అండెం వెంకన్న తన వ్యవసాయ క్షేత్రంలో శ్రీ సేద్య రైతు సేవా సంస్థ ఆధ్వర్యంలో అధిక సాంద్రత పద్ధతి ద్వారా ఎకరం భూమిలో సాగు చేసిన పంటలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో తుంగతుర్తి క్లస్టర్ అధికారి స్రవంతి, మండల ఉద్యానవన విస్తరణ అధికారి గోపిరెడ్డి పాల్గొన్నారు.



పంటలను పరిశీలిస్తున్న అధికారులు, రైతులు

పీఆర్‌టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

తుంగతుర్తి : పీఆర్‌టీయూ–టీఎస్ 2018 సంవత్సర డైరీ, క్యాలెండర్లను పీఆర్‌టీయూ–టీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ నరేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కనీస సామర్థ్యాలు పెంపొందించాలని సూచించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, ప్రధాన కార్యదర్శి జితేందర్‌రెడ్డి, ఎంఈఓ బోయిని లింగయ్య, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు రాజన్న, పి.సంతోష్, జి.భాస్కర్, హరిక్రిష్ణ, రాజయ్య, బిక్కుసాహెబ్, వెంకన్న, రవీందర్, క్రిష్ణయ్య, సుమతీ, రోహిణి, చంద్రశేఖర్, బాబు పాల్గొన్నారు.

స్థలాన్ని కేటాయించాలని వినతి

తుంగతుర్తి : నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు దాతృత్వంతో స్థలాన్ని కేటాయించాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి తనయుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డిని శుక్రవారం ఎంఎస్‌ఎఫ్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు స్థలాన్ని బహూకరించారని, అలాగే దానగుణంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ నాయకులు రవికుమార్, శ్రీకాంత్, రాంబాబు, నరేష్, వెంకటేష్, సురేష్, పరుశరాములు, శ్రీను పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

నూతనకల్ : పశువులు, గేదెలకు గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలను వేయించాలని పశువైద్యాధికారి అనిల్‌కుమార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మిర్యాల, అల్లునూరు గ్రామాల్లో నిర్వహించిన గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో వైద్యాధికారి సత్యనారాయణ, సిబ్బంది లక్ష్మమ్మ, లింగానాయక్, సైదులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహసంబంధాలు మెరుగు

మద్దిరాల : క్రీడాపోటీలతో గ్రామీణ యువకుల మధ్య స్నేహసంబంధాలు మెరుగుపడతాయని మద్దిరాల ఎస్‌ఐ బలరాం నాయక్, సింగిల్‌విండో చైర్మన్ ఎస్‌.ఎ.రజాక్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రెడ్డిగూడెం గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను శుక్రవారం వారు ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ దుగ్యాల రవీందర్‌రావు, బెజ్జంకి శ్రీరాంరెడ్డి, దగ్గుల వెంకన్న, మారెల్లి యాకయ్య, ఆగయ్య, బెడద వెంకన్న పాల్గొన్నారు.

Zone Guide

ఈనెల 7న ఉచిత కంటి వైద్య శిబిరం

నాగారం : ఈనెల 7వ తేదీన నాగారం బంగ్లాలో ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు స్థానిక డాక్టర్ వినయ్‌ఆనంద్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆదివారం నాగారం బంగ్లాలో జిల్లా కలెక్టర్ సురేంద్రమోహన్, డీఎంహెచ్‌ఓ తండు మురళీమోహన్‌ల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రైవేట్ టీచర్స్ ఫోరం కమిటీ ఎన్నిక

మద్దిరాల : మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన ప్రైవేట్ టీచర్స్ మండల కమిటీ ఎన్నికలో మండల కన్వీనర్‌గా యశ్వంత్‌ను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరబోయిన వెంకట్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాంబాబు, మహ్మద్‌అలీ, కార్యదర్శి శ్రవణ్, కోశాధికారి రామ్మూర్తి, టీపీటీఎఫ్ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు గోపగాని లింగమూర్తి పాల్గొన్నారు.

నేడు, రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అర్వపల్లి : అర్వపల్లిలో రెండు జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా విద్యుత్ స్తంభాల మార్పిడి దృష్ట్యా శని, ఆదివారాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఏఈ ఉమామహేశ్వర్‌రావు తెలిపారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నూతనకల్ : మండల పరిధిలోని వెంకెపల్లి మాజీ సర్పంచ్ చెరుకు పెంటయ్య(70) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి కుమారుడు పాపయ్య టీఆర్‌ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నాడు. మృతదేహాన్ని ఎమ్మెల్యే గాదరి కిశోర్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన గంగధరి లక్ష్మమ్మ దశదిన కర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు కందాల దామోదర్‌రెడ్డి, ఎలిమినేటి కృష్ణప్రశాంత్, బత్తుల సాయిలుగౌడ్, రేసు వెంకటేశ్వర్లు, ఇరుగు కిరణ్ పాల్గొన్నారు.

బంగారు తెలంగాణ దిశగా ప్రయాణం



హైదరాబాద్‌లో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి పద్మారావు

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం బంగారు తెలంగాణ దిశగా ప్రయాణిస్తుందని టీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు తీగల సత్తయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఎక్సైజ్‌శాఖ మంత్రి పద్మారావు చేతుల మీదుగా మెట్రోటీవీ క్యాలెండర్ ఆవిష్కరించారు.

స్వచ్ఛ భారత్ కోసం కృషి చేయాలి

నూతనకల్ : ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛభారత్ నిర్మాణం కోసం కృషి చేయాలని జెడ్పీటీసీ గుగులోతు నర్సింగ్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సోమ్లాతండాలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన ద్వారా అంటురోగాలు ప్రబలడంతో పాటు ఆత్మగౌరవం దెబ్బతింటుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకొని మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పానాయక్, పంచాయతీ కార్యదర్శి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న ఏజెన్సీ మహిళలు

అర్వపల్లి : మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం నియోజకవర్గ నాయకురాళ్లు చిత్తలూరి అన్నపూర్ణ, కొండం రమాదేవి, కోట్లపల్లి రాధ కోరారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఎమ్మార్వో భవనం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంఈఓ బాలుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మూల లక్ష్మి, పొన్నాల మంగమ్మ, పాముకుంట్ల యల్లమ్మ, ఖమ్మంపాటి రేణుక పాల్గొన్నారు.